జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || బుధవారం 26, ఫిబ్రవరి 2025 || ఎడిటర్ : మార్తి సుబ్రహ్మణ్యం

పాఠకులకు,
ప్రకటనకర్తలకు,
కుటుంబ సభ్యులకు,
శ్రేయోభిలాషులకు
మహా 'శివరాత్రి'
పర్వదిన శుభాకాంక్షలు
- ఎడిటర్



'చెప్పు'కోలేక

# జగన్ మాయ్య..!

- కాళ్లకు చెప్పుల్లేకుండా వచ్చిన ఓ విద్యార్థి
- హెలిప్యాడ్ వద్దకు ఫొటో కోసం వచ్చిన షరీఫ్
- ఏడుస్తూ జగన్ వద్దకు వెళ్లిన విద్యార్థి
- జగన్‌తో ఫొటో కోసమంటూ మారాం
- దగ్గరకు తీసుకుని ఫొటోకు ఫోజిచ్చిన జగన్ మాయ్య
- బాగా చదువుకోవాలని బుగ్గలు పిసికిన జగన్
- పైసా ఇవ్వకుండానే పంపేసిన మేనమామ
- చెప్పుల కోసం డబ్బులిస్తారనుకున్న నేతలు
- హెలిప్యాడ్ దగ్గరకు బాలనటుడిని ఎలా అనుమతించారో?
- ఇది బెజవాడ-2 అంటూ సోషల్‌మీడియాలో ఎకసెక్కాలు
- బాలనటుల కాన్సెప్ట్ బూమెరాంగవు తోందంటూ తలపట్టుకుంటున్న వైకాపేయులు



మహానాడు ఫోకస్

(మార్తి సుబ్రహ్మణ్యం)

జగన్ మాయ్య మామూలోడు కాదు. వేలాదిమంది జనం అటు ఇటు నిలుచున్నా.. తన కోసం ఏడ్చేవాళ్లు చిట్టచివరలో ఉన్నా, జనం మధ్యలో ఉన్నా ఠక్కున గుర్తించి, కాన్వాయ్ ఆపేస్తారు. రెండు చేతులూ బారచాపి రమ్మంటూ పిలుస్తారు. అంతే.. గుక్క పెట్టి ఏడ్చే ఆ చిన్నారుల ఏడుపు మంత్రం వేసినట్లు ఆగిపోతుంది. వెంటనే జగన్ మాయ్య వాళ్ల బుగ్గలు పిసుకుతారు. నెత్తిన చేయి పెడతారు. నుదుటన ముద్దులు పెడతారు.

ఫైనల్‌గా వాళ్లతో సెల్ఫీ తీసుకుంటారు. వెయ్యేనుగుల బలంతో ఆ బాలనటులు 'జై జగన్ మాయ్య.. మాకు అమ్మఒడి రావడం లేదు. చాలా కష్టంగా ఉంది. నాన్న తడికి రేట్లు పెరిగాయి. నాకు జగన్ మాయ్యంటే యమా ఇష్టం' అంటూ ఆస్థాన మీడియా ముందు జాతినుద్దేశించి బోల్తుంటారు. దానిని ఆస్థాన మీడియా పొద్దున నుంచి రాత్రి వరకూ, చూసిందే చూడండి అంటూ వెనుక బీజీలతో హడావిడి చేస్తుంటుంది. జగన్ మాయ్యతో టై అప్ ఉన్న మిగిలిన మిత్ర మీడియా కూడా, యధాశక్తిన 'శ్రమదానం' చేస్తుంటాయి. ఇవన్నీ కొన్నేళ్ల నుంచి చూసి చూసీ విసిగిపోయిన పాత దృశ్యాలే.

ఇన్నేళ్లయినా కాన్సెప్ట్ మారదు. లేటెస్ట్ ఎపిసోడ్‌లో కూడా షేమ్ టు సేమ్ సీన్లే!

కొద్దిరోజుల క్రితం జగన్ మాయ్య బెజవాడ జైల్లో.. మంచం గట్రా సౌకర్యాలు ఏర్పాటుచేసుకున్న, గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీని పరామర్శించేందుకు వెళ్లారు. బయటకు వచ్చి మళ్లీ తాడేపల్లికి వెళుతున్న జగన్ మాయ్యకు, ఓ చిన్నారి రెడ్డమ్మ ఏడుస్తూ కనిపించింది. అన్ని వందలమందిలోనూ గుక్కతిప్పుకోకుండా ఏడుస్తున్న చిన్నారి రెడ్డమ్మను, జగన్ మాయ్య తన దివ్యదృష్టితో కనిపెట్టేశారు.


దానితో కారు ఆపి, చిన్నారి రెడ్డమ్మను పిలిచి ముద్దు పెట్టి సెల్ఫీ తీసుకోవడంతో, చిన్నారి రెడ్డమ్మ మురిసి ముక్కలయింది. తర్వాత ఆ సీను కోసమే కాచుకున్నట్లు.. అక్కడున్న వైసీపీ మీడియా ఆ చిన్నారి రెడ్డమ్మ ముందు గొట్టం పెట్టింది. ఎందుకు ఏడుస్తున్నావ న్న సదరు గొట్టం రిపోర్టరుకు.. 'నాకు జగన్ మాయ్యంటే ఇష్టం. నాకు అమ్మఒడి రాలేదు. చదువుకోవడానికి ఇబ్బందిగా ఉంది' అని భోరున ఏడ్చేసింది.

అంతటితో ఆగని ఆ గొట్టం రిపోర్టరు రెడ్డమ్మ ఇంటికీ వెళ్లి, ఏడుస్తున్న చిన్న రెడ్డమ్మను ఎందుకేడుస్తున్నావని అడిగాడు. 'అక్క నాకు తెలియకుండా జగన్‌మాయ్యను కలిసింది. నాకు జగన్ మాయ్య అంటే ఇష్టం' అని కళ్లు నలుముకుంటూ ముద్దుముద్దుమాటలతో చెప్పింది.

సరే.. ఈ రిహార్సల్ జగన్ మాయ్య సమక్షంలో జనం ముందు రక్తికట్టినా, దాని వెనుక కథ మాత్రం గంటల్లో జనాలకు తెలిసిపోయింది. ఆ చిన్నారి రెడ్డమ్మ నాయనకు బెడవాడలో పేద్ద బంగారు షాపు ఉందని.. ఆ రెడ్డమ్మ లక్షలు పోసి ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌లో చదువుతుందని...కేవలం 'ఏడాదికి 15 వేలు ఇచ్చే అమ్మఒడితో చిన్నారి రెడ్డమ్మ అంత రిచ్ స్కూల్లో ఎలా చదువుతుందన్న చిన్న లాజిక్ ఎలా మిస్సయార'ంటూ .. సోషల్‌మీడియాలో సంధించిన ప్రశ్నాస్త్రాలకు, జగన్ మాయ్య ఇమేజ్ థామ్మని బర్త్‌డే బూర మాదిరిగా పగిలిపోయింది.

ఇప్పుడు సీన్ కట్ చేస్తే.. సేమ్ సీన్. బట్ క్యారెక్టర్ ఛేంజ్. మిగిలినదంతా షేమ్ టు సేమ్.

జగన్ మాయ్య అసెంబ్లీ మిగతా.. 2లో



# ప్రతి హామీ అమలు చేస్తాం

- మే నెలలో తల్లికి వందనం
- ఇంట్లో ఎంత మంది పిల్లలు ఉన్నా అమలు
- అన్నదాత సుఖీభవ పథకంలో 20వేలు
- వచ్చే విద్యాసంవత్సరానికి డీఎస్సీ సెలక్షన్ పూర్తి
- ఇంకా రోడ్ల విషయంలోనే కొంచెం అసంతృప్తి ఉంది
- అసెంబ్లీలో సీఎం చంద్రబాబు నాయుడు

**అమరావతి:** ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న ప్రతి హామీని తప్పకుండా అమలు చేసి తీరుతామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. తల్లికి వందనం పథకం అమలుపై మాట్లాడిన చంద్రబాబు ఈ పథకాన్ని మే నెలలో అమలు చేస్తామని చెప్పారు. ఇంట్లో ఎంత మంది పిల్లలు ఉన్నా.. పథకాన్ని అమలు చేస్తామన్నారు. మే నెలలో ఈ పథకం డబ్బులు ఇచ్చే కార్యక్రమాన్ని ప్రారంభిస్తామని చెప్పారు.

రైతుకు భరోసా కల్పించే విషయంలో తాము చెప్పినట్లుగానే రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేస్తామన్నారు. అన్నదాత సుఖీభవ పథకంలో భాగంగా కేంద్రం ఇచ్చే కిసాన్ సమ్మాన్ నిధి యోజన రూ. 6000, రాష్ట్ర ప్రభుత్వం తరపున రూ. 14 వేలు కలిపి, మొత్తం రూ. 20వేలు ఇస్తామన్నారు.

ఎన్నికల మ్యానిఫెస్టోలో చెప్పిన ప్రతిదీ అమలు చేస్తామని అసెంబ్లీ వేదికగా ముఖ్యమంత్రి మరోసారి ఉద్ఘాటించారు. ఇక దివ్యాంగులకు రూ. 3 వేల నుంచి రూ. 6 వేలు పింఛను పెంచామన్నారు. సాధారణ పింఛన్‌ను రూ. 3 వేల నుంచి 4 వేలకు పెంచామన్నారు. రూ.33వేల కోట్ల రూపాయలు ప్రతి సంవత్సరం పింఛన్లు ఇచ్చే దేశంలోనే ఏకైక కార్యక్రమం ఇది అని సీఎం చంద్రబాబు చెప్పారు . ఎన్ని కష్టాలు ఉన్నా గవర్నమెంట్, రిటైర్డ్ ఎంప్లాయిస్ అందరికీ సమయానికి జీతాలు ఇస్తున్నామని, ఈ విషయాన్ని గర్వంగా చెబుతున్నామని సీఎం చెప్పారు.

వైసీపీ ప్రభుత్వం మిగతా.. 2లో



03
మాది ఇండియా టీం.... కాంగ్రెస్ ది పాకిస్తాన్ టీం



07
అటవీ ప్రాంతాల్లోని ఆలయాలకు వెళ్ళేవారికి రక్షణ కల్పించండి



10
కాకులు వాలని కోటప్పకొండ

గజ..గజ

# ఏనుగుల బీభత్సం..ఐదుగురు మృతి

- అటు పులులు.. ఇటు ఏనుగులు
- జంతువుల దాడితో చనిపోతున్న జనం
- ఫారెస్ట్-రెవిన్యూ-పోలీసుల మధ్య సమన్వయ లోపం

**చిత్తూరు:** రాష్ట్ర సరిహద్దు ప్రాంతాల్లో నివసించే జనాలకు జంతువుల దాడి శాపంగా మారుతోంది. హటాత్తుగా వచ్చి.. ఊళ్ల మీద పడి చిక్కిన వారిని చిక్కినట్లు చంపేస్తున్న జంతువుల దాడికి, డజన్ల మంది చనిపోతున్న విషాదం ఇంకా కొనసాగుతోంది. చిత్తూరు, కడప జిల్లా సరిహద్దులు మృత్యువేదికగా మారాయి. తాజాగా అన్నమయ్య జిల్లాలో శివరాత్రి పర్వదినంలో మునిగి ఉన్న జనాలపై, ఏనుగులు స్వైరవిహారం చేశాయి. ఫలితంగా ఐదుగురు మృత్యువాత పడిన విషాదం. అటవీ-రెవిన్యూ-పోలీసు శాఖ సమన్వయ లోపం, సరిహద్దు ప్రజలకు శాపంగా మారిందన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

రాష్ట్రంలో శివరాత్రి వేళ తీవ్ర విషాదకర ఘటన చోటుచేసుకుంది. అన్నమయ్య జిల్లా ఓబులవారిపల్లె మండల పరిధిలోని గుండాలకోనలో ఏనుగులు బీభత్సం సృష్టించాయి. శివరాత్రి సందర్భంగా ఆలయానికి వెళ్తున్న భక్తులపై ఏనుగులు ఒక్కసారిగా దాడికి పాల్పడ్డాయి.

ఈ ఘటనలో వై.కోటకు చెందిన ఐదుగురు భక్తులు మృతిచెందగా, మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉన్నట్లు



తెలుస్తోంది. సమాచారం అందుకున్న అటవీ శాఖ అధికారులు ఘటనా స్థలికి చేరుకున్నారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

అటవీ ప్రాంతంలో ఆహారం దొరకపోవడంతో ..గత కొంత కాలంగా అడవి జంతువులు తరచూ జనావాసాల్లోకి ప్రవేశించి, ప్రజలపై దాడికి పాల్పడుతున్నాయి. చిరుత, ఏనుగుల దాడులలో పదుల సంఖ్యలో జనాలు ప్రాణాలు కోల్పోయారు. ఎంతో మంది గాయాలపాలయ్యారు. అటవీ జంతువులు కనిపిస్తే వాటి ముందుకు వెళ్లకూడదని, వెంటనే తమకు సమాచారం ఇవ్వాలని అధికారులు సూచిస్తున్నారు.



# ఒంగోలులో వైసీపీకి బాలినేని భారీ షాక్

- 20 మంది కార్పొరేటర్లు జనసేనలో చేరిక
- 43 నుంచి నాలుగుకు పడిపోయిన వైసీపీ బలం
- అంతకుముందే మేయర్, డిప్యూటీ మేయర్ సహా 19 మంది జనసేనలో చేరిక
- తాజాగా బాలినేని తనయుడు ప్రణీత్ చేరిక
- తిరుపతిలోనూ జనసేనలో చేరిన వైసీపీ కార్పొరేటర్లు
- ఒంగోలులో చక్రం తిప్పిన బాలినేని
- జనసేన ఖాతాలో తొలి కార్పొరేషన్
- తిరుపతిలోనూ కార్పొరేటర్ల చేరికలు

**ఒంగోలు:** మున్సిపల్ కార్పొరేషన్‌లో వైసీపీ పూర్తి స్థాయిలో చతికిలపడింది. మాజీ మంత్రి, జనసేన కీలక నేత బాలినేని శ్రీనివాసరెడ్డి చక్రం తిప్పడంతో, ఒంగోలు కార్పొరేషన్‌లో వైసీపీ బలం 43 నుంచి నాలుగుకి పడిపోయింది. నిజానికి అంతకుముందే.. బాలినేనితోపాటు మేయర్, డిప్యూటీ మేయర్ సహా పలువురు కార్పొరేటర్లు జనసేన తీర్థం పుచ్చుకున్నారు.

ఇప్పుడు బాలినేని తనయుడు ప్రణీత్ సహా మిగిలిన కార్పొరేటర్లు కూడా డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సమక్షంలో జనసేనలో చేరిపోవడంతో, ఒంగోలు కార్పొరేషన్‌పై తొలిసారి జనసేన జెండా ఎగిరేందుకు సిద్ధమవుతోంది.

దీనితో ఒంగోలుపై బాలినేని పట్టు ఏమిటన్నది మరోసారి స్పష్టమయింది. నిజానికి వారిని టీడీపీలో చేర్పించే ప్రయత్నాలు సఫలం కాలేదు. వారంతా తాము బాలినేనితోనే నడుస్తామని చెప్పడంతో, టీడీపీ ప్రయత్నాలు మిగతా.. 2లో

# హైదరాబాద్‌లో మెగా డ్రై పోర్టు

- ఇక్కడి నుంచి ఏపీలోని సీ పోర్ట్‌కు అనుసంధానం ఉండేలా ప్రత్యేక రైలు, రోడ్డు రవాణా సదుపాయాలు
- ఎలక్ట్రిక్ వాహనాల రాజధానిగా హైదరాబాద్
- అత్యుత్తమ పర్యావరణ వ్యవస్థకు చిరునామాగా హైదరాబాద్
- హైదరాబాద్ హెచ్ఐసిసిలో బయో ఏసియా -2025 ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి




**హైదరాబాద్:** బయో ఏషియా.. హైదరాబాద్ ను ప్రపంచ లైఫ్ సైన్సెస్ రాజధానిగా నిలబెట్టింది. హెల్త్ కేర్ రంగం భవిష్యత్తును నిర్దేశించటంతో పాటు. ప్రపంచానికి మార్గదర్శనం చేసే కార్యక్రమంగా బయో ఏషియా దేశ విదేశాలను ఆకర్షిస్తోంది. ప్రపంచంలో పేరొందిన ఫార్మా కంపెనీలు, హెల్త్‌కేర్, లైఫ్ సైన్స్ మరియు బయోటెక్ కంపెనీలెన్నో హైదరాబాద్ నుంచి పని చేస్తున్నాయి. మిగతా.. 2లో



03
చందాలేసుకుని ఇస్తాం.. అసెంబ్లీకి రా జగన్!



03
సీఎంఓ లేఖకే విలువ లేకపోవడం సీఎంకే అవమానం



03
రేవంత్ చేతకానితనం వల్లే ఏడుగురు రైతులు బలి

# ఫోన్ ట్యాపింగ్ మీరు విచారిస్తారా? సీబీఐకి అప్పచెబుతారా?

- తెలంగాణలో ఎరువుల కొరత లేదు
- కృత్రిమ కొరత సృష్టిస్తున్నారు
- ఎన్ని ఇబ్బందులున్నా ఠంఛన్ గా పీఎం కిసాన్ నిధులు
- కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి

**హైదరాబాద్, మహానాడు:** దేశంలో రైతాంగానికి అండగా నిలబడ్డ ప్రభుత్వం ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వం, బీజేపీ అని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి అన్నారు. సోమవారమే పీఎం కిసాన్ డబ్బులు రైతుల ఖాతాల్లో వేశారన్నారు. సంవత్సరానికి మూడుసార్లు ఒక్కరోజు ఆలస్యం గాకుండా ప్రతీ రైతు ఖాతాల్లో డబ్బులు జమ చేస్తున్నామని తెలిపారు. వందకు వందశాతం రైతుల పంట ఉత్పత్తులు పెంపుదలకు, ఎరువులు, విత్తనాలు, సాగు ఖర్చుకు బ్యాంకుల చుట్టూ వెళ్లకుండా ఈ నిధులు ఉపయోగపడుతున్నాయన్నారు.

**తెలంగాణలో 31 లక్షల మంది రైతులకు లబ్ధి..**

అనేక అడ్డంకులు, ఇబ్బందులు, ఆర్థిక సమస్యలు ఉన్నా




కేంద్రప్రభుత్వం రెగ్యులర్‌గా పీఎం కిసాన్ నిధులు అందజేస్తుందన్నారు. 19వ విడత డబ్బులు 9.08 కోట్ల మంది అకౌంట్లలో రూ. 22 కోట్లు జమ చేశామన్నారు. తెలంగాణలో 31 లక్షల మంది రైతులు లబ్ధి పొందారన్నారు. డైరెక్టర్ బెనిఫిట్ ట్రాన్స్ ఫర్ కింద పీఎం కిసాన్ సన్మాన్ నిధి డబ్బులు అందజేస్తున్నామన్నారు.

కొరత వార్తలు చూడగానే కేంద్రంతో మాట్లాడా.. వ్యవసాయ రంగానికి సంబంధించి ఎంఎస్ పీని మిగతా.. 2లో

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || బుధవారం 26, ఫిబ్రవరి 2025 ||



## జోగి, దేవినేనికి సుప్రీం ముందస్తు బెయిల్

- టీడీపీ ఆఫీసుపై దాడి కేసులో మరో 20 మందికీ ముందస్తు బెయిల్
- దేశం విడిచి వెళ్లవద్దని సుప్రీంకోర్టు ఆదేశం



**ఢిల్లీ:** సీఎం చంద్రబాబు నివాసం, టీడీపీ కేంద్ర కార్యాలయంలపై దాడి కేసులపై సుప్రీంకోర్టు వైసీపీ నేతలు జోగి రమేశ్, దేవినేని అవినాశ్ సహా 20 మందికి ముందస్తు బెయిల్ మంజూరు చేసింది. వీరందరికీ సుప్రీం ధర్మాసనం ముందస్తు బెయిల్ మంజూరు చేస్తూ.. పోలీసుల దర్యాప్తుకు సహకరించాలని, దేశం విడిచి వెళ్లవద్దని రమేశ్, అవినాశ్ ను ఆదేశించింది. మూడేళ్లుగా దర్యాప్తు చేయకుండా తాత్సారం చేశారని, తద్వారా క్రిమినల్ ప్రొసీజర్ కోడ్‌ను ఉల్లంఘించారని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది. హైకోర్టు ఉత్త ర్వులను సవాల్ చేస్తూ నిందితులు పిటిషన్లు దాఖలు చేశారని, ఇందులో కల్పించు కోవడానికి తమకు ఎలాంటి కారణాలు కనిపించడం లేదని చెప్పింది. నిందితులకు ముందస్తు బెయిల్ మంజూరు చేస్తూ, దర్యాప్తుకు సహకరించాలని రమేశ్, అవినాశ్ ను ఆదేశించింది.



హైదరాబాద్‌కు చెందిన ప్రఖ్యాత ఇంద్రజాలికుడు సామల వేణుకు ('గోల్డెన్ మెజీషియన్)' లైఫ్‌టైం అచీవ్‌మెంట్ అవార్డు అవార్డు లభించింది. సెన్సార్ బోర్డు సభ్యుడిగా కూడా పని చేసిన వేణుకు అంతర్జాతీయ ఇంద్రజాలికుల దినోత్సవం సందర్భంతో పాటు విశాఖకు చెందిన బీఎస్ రెడ్డి స్థాపించిన ఇండియన్ మ్యూజిక్ అకాడమీ పదో వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన ఓ కార్యక్రమంలో భాగంగా సామల వేణు ఈ అవార్డు అందుకున్నారు. దేశ, విదేశాల్లో వేలాది ఇంద్రజాల ప్రదర్శనలు చూపించిన వేణు సేవల్ని గుర్తించి ఈ అవార్డు ప్రకటించినట్లు కళాభారతిలో బీఎస్ రెడ్డి పేర్కొనగా, కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన విశాఖ ఎంపీ శ్రీభరత్, సెంచూరియన్ యూనివర్శిటీ ఛాన్సలర్ ఆచార్య జీఎస్ఎన్ రాజు చేతుల మీదుగా వేణు ఈ పురస్కారాన్ని స్వీకరించారు.

## పాఠశాలల్లో 'తెలుగు' తప్పనిసరి!

- తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు

**హైదరాబాద్, మహానాడు:** సీబీఎస్ఈ, ఐసీఎస్ఈ, ఐబీ సహా అన్ని పాఠశాలల్లో తెలుగు తప్పనిసరి చేసింది ప్రభుత్వం. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది. తొమ్మిదో తరగతికి 2025-26 విద్యా సంవత్సరం నుంచి, పదో తరగతికి 2026-27 విద్యా సంవత్సరం నుంచి అమలు చేస్తున్నట్లు తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. పాఠశాలల్లో తెలుగు మాధ్యమాన్ని తప్పనిసరిగా బోధించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు విద్యాశాఖకు మార్గదర్శకాలు జారీ చేసింది.

## సార్వత్రిక ఎన్నికల ప్రభంజనాన్ని పునరావృతం చేస్తాం

- గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

**గుడివాడ, మహానాడు:** గడిచిన సార్వత్రిక ఎన్నికల్లో చూపెట్టిన ప్రభంజనాన్ని మరోసారి పునరావృత్తం చేసేలా కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ ను అత్యధిక మెజార్టీతో గెలిపిస్తామని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అబ్జర్వర్ నూకానమ్మ యాదవ్ పేర్కొన్నారు.

ఈనెల 27న ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ నేపథ్యంలో ... పట్టణం ఏలూరు రోడ్డులోని టీడీపీ కార్యాలయం(ప్రజా వేదిక)లో విశ్రాంత ప్రభుత్వ




ఉద్యోగులు, కూటమి శ్రేణులతో వేరువేరుగా సమావేశాలు నిర్వహించారు. వివిధ అంశాలపై పార్టీ శ్రేణులకు , ఎమ్మెల్యే రాము కూటమి నేతలు దిశా నిర్దేశం చేశారు. నియోజకవర్గం నుండి అత్యధిక పోలింగ్ శాతం జరిగేలా ప్రణాళికబద్ధంగా కృషి చేస్తామని విశ్రాంత ఉద్యోగులు కూటమి నాయకులతో అన్నారు.

ఈ సమావేశంలో సీనియర్ టిడిపి నాయకులు పిన్నమనేని బాబ్జి, గుడివాడ పట్టణ టిడిపి అధ్యక్షుడు దింట్యాల రాంబాబు, రూరల్ మండల అధ్యక్షుడు వాసే మురళి, నందివాడ మండల అధ్యక్షుడు దానేటి సన్యాసిరావు, గుడ్లవల్లేరు మండల అధ్యక్షుడు కొసరాజు బాపయ్య చౌదరి, ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ గోకవరపు సునీల్, ఎమ్మెల్సీ ఎన్నికల బూత్ ఇంచార్జులు,పోలింగ్ ఏజెంట్లు, గుడివాడ నియోజకవర్గ పరిధిలోని టిడిపి, జనసేన, బిజెపి పార్టీల నాయకులు ప్రభుత్వ పెన్షనర్స్ అసోసియేషన్ నాయకులు, పలువురు విశ్రాంత ప్రభుత్వ ఉద్యోగులు పాల్గొన్నారు.

## ప్రజలు ఇవ్వని 'హెూదా' అసెంబ్లీ, స్పీకర్ ఇవ్వలేరు

- చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు

**అమరావతి, మహానాడు:** వైసీపీని ప్రజలే తిరస్కరించిన ప్రతిపక్ష హెూదాను అసెంబ్లీగానీ, స్పీకర్‌గానీ ఇవ్వలేరని జగన్ ఇక నైనా గుర్తించాలని ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు హితవు పలికారు. అది మరిచిన ఆ పార్టీ ఎమ్మెల్యేలు గవర్నర్ ప్రసంగం సమయంలో సభ్యత, సంస్కారం వదిలి పెట్టి ప్రవర్తించిన తీరు సిగ్గుచేటని ఆగ్రహం వ్యక్తం



చేశారు. ఎనిమిది నెలలుగా జరిగిన అభివృద్ధి, సంక్షేమంపై గవర్నర్ ప్రసంగంలో చాలా స్పష్టంగా చెప్పారని అది కనీసం వినకుండా వ్యవహరించారని మండిపడ్డారు. జగన్, వైసీపీ ఎమ్మెల్యేలు ఒక్కరోజైనా సభకు రాకపోతే పదవిపోతుందనే వచ్చారు తప్ప ప్రజలపట్ల గౌరవం ఉండి కాదని చురకలు వేశారు.

ప్రజాస్వామ్యం, రాజ్యాంగం విలువలు తెలియనివారు ప్రతిపక్ష హెూదా అడగడం దురదృష్టకరం... ప్రజలు 11మందిని గెలిపిస్తే సభలో 11 నిమిషాలు మాట్లాడలేక పోయిన వాళ్లను చూసి ఆ 11మందినైనా ఎందుకు గెలిపించామని ప్రజలు బాధ పడుతున్నారన్నారు. మంగళవా రం గవర్నర్ ప్రసంగానికి ధన్యావాద తీర్మానంపై చర్చ సందర్భంగా ఈ వ్యాఖ్యలు చేశారు చీఫ్ విప్ జీవీ. అయిదేళ్లుగా మిగిల్చిన గుంతలను ఎనిమిది నెలల్లోనే పూడ్చి గుంతల్లేని రాష్ట్రంగా చంద్ర బాబు తీర్చిదిద్దారన్నారు. ఒక్కసంతకంతో పింఛన్లు పెంచారని, సూపర్ సిక్స్ పథకాల్లో భాగంగా ఉచిత గ్యాస్‌ను అమలు చేస్తున్నారన్నారు.

# ప్రతి హామీ అమలు చేస్తాం

**మొదటి పేజీ తరువాయి..**

వచ్చాక అన్న క్యాంటిన్లు మూసేశారని, ఇప్పుడు తాము తిరిగి ప్రారంభించామన్నారు. పేదలకు దీపం కార్యక్రమం ద్వారా 3 ఉచిత గ్యాస్ సిలిండర్లు ఇస్తామని హామీ ఇచ్చామని, ఆ హామీని అమలు చేస్తున్నట్లు సీఎం ప్రకటించారు. ఈ పథకం ద్వారా 93 లక్షల మందికి దీపం 2 అందుతోందన్నారు.

వచ్చే విద్యాసంవత్సరానికి డీఎస్సీ సెలక్షన్ పూర్తి చేసి బడులు తెరుస్తామని సీఎం చంద్రబాబు ప్రకటించారు. ఇక మత్స్యకారులకు సైతం అండగా ఉంటామని సీఎం చంద్రబాబు భరోసా ఇచ్చారు. మత్స్యకారులకు రూ. 20 వేలు ఇస్తామన్నారు. ప్రతి సంవత్సరం వారికి హాలిడే ఇస్తామని.. ఆ హాలిడే కంటే ముందుగానే ఆర్థిక సాయం చేసి ఆదుకుంటామన్నారు.

### పవన్ కల్యాణ్‌ను అభినందిస్తున్నా

స్వచ్ఛాంధ్ర ప్రదేశ్ కార్యక్రమాన్ని ప్రతిష్ఠాత్మకంగా తీసుకుని నిర్వహిస్తున్నామని చెప్పారు. ప్రతి మూడో శనివారం స్వచ్ఛాంధ్ర ప్రదేశ్‌కు కేటాయించామని, పరిశుభ్రంగా ఉండే ప్రతి నియోజక వర్గానికి అవార్డులు ఇస్తామని అన్నారు.

పంచాయతీరాజ్ శాఖ మంత్రి పవన్ కల్యాణ్‌ను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నా. ఎందుకంటే, పల్లె పండుగ కింద ఒకే రోజున రాష్ట్రంలోని అన్ని పంచాయతీల్లో జనరల్ బాడీ మీటింగ్‌లు పెట్టి, అన్ని వర్క్‌లకు నిధులు ఒక్కరోజులో మంజూరు చేసిన ఘనత భారత దేశంలో ఒక్క ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికే దక్కింది. గతంలో ఇలాంటి కార్యక్రమాలు ఉన్నా, అవి అప్పుడప్పుడు చేసేవాళ్లు. కానీ పవన్ బ్రహ్మాండంగా నాయకత్వం వహించి ముందుకు తీసుకెళుతున్నారు. అది అందరికీ స్ఫూర్తిదాయకం.

గతంలో ఫైనాన్స్ కమిషన్ డబ్బులన్నీ డైవర్ట్ చేశారు. ఆ డబ్బులు తిరిగి చెల్లించి, సెకండ్ ఇన్ స్టాల్ మెంట్ తీసుకువచ్చిన ఘనత పవన్ కే చెల్లింది. ఇప్పుడు పంచాయతీ శాఖను బలోపేతం చేసే బాధ్యతను తీసుకున్నారు. అన్నీ బాగానే చేస్తున్నారు. కానీ ఇంకా రోడ్ల విషయంలోనే కొంచెం అసంతృప్తి ఉంది. ఏ విధంగా చేయాలో ఆలోచిస్తున్నట్టుంది. ఫర్వాలేదు. సంకల్పం ఉంటే మార్గాలుంటాయి. మనం కలిసికట్టుగా కృషి చేద్దాం అన్నారు.

# ఫోన్ ట్యాపింగ్ మీరు విచారిస్తారా? సీబీఐకి అప్పచెబుతారా?

**మొదటి పేజీ తరువాయి..**

కూడా పెంచామన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కూడా ఎరువుల కొరత ఉందని పత్రికల్లో చూశామన్నారు. కొన్ని ప్రాంతాల్లో రైతులు క్యూలైన్లలో చెప్పులు పెట్టుకొని ఎదురు చూస్తున్నట్లు వార్తలు వచ్చాయన్నారు. దీనిపై వెంటనే కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి జేపీ నడ్డాతో మాట్లాడానన్నారు. అనేక ప్రాంతాల్లో రైతులుఎరువుల కోసం ఆందోళన చేస్తున్న నేపథ్యంలో వెంటనే కేంద్రం దృష్టికి తీసుకువెళ్లానని చెప్పారు

కేంద్రం స్పష్టంగా రాష్ట్ర ప్రభుత్వం అడిగిన దాని కంటేఎక్కువ కోటా విడుదల చేశామన్నారు. ఎవ్వరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వ అసమర్థత కారణంగానే కొంత మంది వ్యాపారస్థులు కృత్రిమ కొరత సృష్టించే చర్యలకు పాల్పడుతున్నారని అన్నారు. ఎరువుల కొరతనే లేదని అధికారులు చెబుతున్నారని అన్నారు. దేశవ్యాప్తంగా యూపీఏ హయాంలో యూరియాను బ్లాక్ మార్కెట్ కు తరలించేవారన్నారు. కానీ మోదీ ప్రభుత్వంలో ఇలాంటి వ్యవస్థలపై ఉక్కుపాదం మోపామన్నారు.

### 9.5 లక్షల మెట్రిక్ టన్నులు అవసరం అయితే.. 10 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా పంపాం..

దేశీయంగా 90 శాతం యూరియాను ఉత్పత్తి చేసేలా చర్యలు తీసుకున్నామన్నారు. రామగుండంలో కూడా ఉత్పత్తిని ప్రారంభించిన విషయాన్ని గుర్తు చేశారు. పదేళ్లుగా దేశంలో ఎక్కడా ఎరువుల కొరత లేకుండా కేంద్రం చర్యలు తీసుకుందన్నారు. పాత అలవాటు ప్రకారం కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఎరువుల కృత్రిమ కొరత సృష్టించి రైతులను ఇబ్బందులకు గురి చేస్తుందన్నారు. తెలంగాణ ప్రభుత్వ అంచనాల ప్రకారం 2024-25 రబీ సీజన్ 9.5 లక్షల మెట్రిక్ టన్నులు ఎరువులు అవసరం ఉంటాయని, రాష్ట్రం, కేంద్రం జాయింట్ సమావేశంలో నిర్ణయించాయన్నారు.

కేంద్రం పది లక్షల ఎరువులు పంపించిందన్నారు. అదనంగానే ఇచ్చామన్నారు. 1 అక్టోబర్ నుంచి 22 ఫిబ్రవరి వరకూ కూడా తెలంగాణలో యూరియా అందుబాటులో ఉందన్నారు. గతేడాదితో పోలిస్తే 27.37 శాతం అత్యధికంగా కేంద్రం సరఫరా చేసిందన్నారు. అదనంగా 22 ఫిబ్రవరి 40వేల టన్నుల యూరియాను కేంద్రం అదనంగా పంపిందన్నారు. 23, 24 తేదీల్లో అదనంగా మరో 48వేల టన్నుల యూరియా ముందుజాగ్రత్త చర్యగా కేంద్రం రైతాంగాన్ని ఆదుకోవడం కోసం పంపిస్తున్నట్లు వెల్లడించిందన్నారు. మూడు రోజుల్లో 16వేల టన్నుల యూరియాను పంపిందన్నారు.

### లెక్కల్లో 1.22 లక్షల టన్నుల యూరియా..

ప్రస్తుతం రాష్ట్రంలో ఇంకా 1.22 లక్షల టన్నుల యూరియా లెక్కల్లో ఉందన్నారు. ఇదిగాక 6వేల టన్నులు కృష్ణపట్నం పోర్టు ఆదిలాబాద్ కు, కాకినాడ నుంచి తెలంగాణకు తీసుకువచ్చేందుకు ప్రణాళిక చేశామన్నారు. దక్షిణాది రాష్ట్రాలతో పోలిస్తే అత్యధికంగా తెలంగాణకు ఎరువుల సరఫరా చేస్తుందన్నారు. యూరియాను రాష్ట్ర ప్రభుత్వ పరిధిలో అందుబాటులో ఉంచామన్నారు. వీటిని సరఫరా చేయాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదే అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందుబాటులో ఉన్న ఎరువులను సమర్ధవంతంగా రైతులకు ఇబ్బంది లేకుండా పంపిణీ చేయాలన్నారు. రైతుల ఇబ్బందులను తొలగించాలని, ఇది ముఖ్యమైన అంశమన్నారు. రైతులు క్యూలో ఉండడం దురదృష్టకరమన్నారు.

### మేధావులు, విద్యావంతుల గొంతుక బీజేపీదే..

పట్టభద్రుల ఎన్నికలకు సంబంధించిన ప్రచారం కొద్దిసేపట్లో ముగియనుందన్నారు. ఎన్నికల్లో బీజేపీ ఓటర్లను వ్యతిగతంగా కలిసేందుకు ఎక్కువగా ప్రాధాన్యతనిచ్చానన్నారు. ఆ విధంగా ఎంపీలు, ఎమ్మెల్యేలు, కింది స్థాయిలోని ఓటర్లను కలిసే కార్యక్రమాలను చేపట్టామన్నారు. చట్టసభల్లో ఉపాధ్యాయులు, పట్టభద్రుల సమస్యలు వినిపించే వారికే ఓటు వేసి గెలిపించాలని కిషన్ రెడ్డి అన్నారు. శాసనమండలిలో వారి గుండెచప్పుడుగా మారి వారి గొంతుకను బీజేపీ వినిపిస్తుందన్నారు. మూడు సీట్లలో ఒక్కసీటులోనే కాంగ్రెస్ పోటీ చేస్తుందన్నారు.

### ఎవరినో ఎన్నుకుంటే లాభం లేదు.. ఆశీర్వదించండి అండగా నిలుస్తాం..

మేధావులు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు, ఉద్యోగస్తులు ఎవరినో ఒకరిని ఎన్నుకుంటే లాభం లేదన్నారు. శాసనమండలిలో ప్రశ్నించే గొంతుకలు, ప్రభుత్వాలను నిలదీసే సత్తా ఉన్న ఏకైక పార్టీ బీజేపీ పార్టీ అని అన్నారు. మూడు స్థానాల్లోనూ బీజేపీ పోటీ చేస్తుందన్నారు. ఈ వర్గాలకు అండగా నిలబడాలని వారిసమస్యల పరిష్కారాల కోసం చొరవ చూపాలని,పోరాటం చేయాలని బీజేపీ పోటీ చేస్తుందన్నారు. ఈ మూడు స్థానాల్లో బీజేపీని ఆశీర్వదించి అండగా నిలవాలని కేంద్రమంత్రి జి.కిషన్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

### సీఎం మాటలు నీటిమూటలే..

ఒక్కసీటులోనే పోటీ చేస్తున్న కాంగ్రెస్ సీఎం 14 నెలలుగా మాట్లాడిన మాటలే ఈ ప్రచారంలోనూ మాట్లాడారని అన్నారు. ఆయన మాటలకు విద్యావంతులు పట్టించుకోరని అన్నారు. తెలంగాణకు సీఎం అయిన రేవంత్ రెడ్డి ఆయన అసమర్థతను తమపై రుద్దుతున్నారన్నారు. మూసీ ప్రక్షాళనకు వ్యతిరేకం కాదన్నారు. తాను అడ్డుకుంటున్నానన్నది పూర్తిగా అవాస్తవమన్నారు. మెట్రోకు నిధులు, ప్రణాళికలు ఎవరన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మెట్రో నిర్మాణం చేయదలిస్తే కేంద్రం, తాను ఎందుకు అడ్డుకుంటామని నిలదీశారు. రాష్ట్ర ప్రభుత్వం ఏదైరనా ప్రాజెక్టు నిర్మాణం చేస్తే తమకు అడ్డుకోవాల్సిన అవసరం లేదన్నారు. సీఎం స్థాయి వ్యక్తి బీజేపీని, తనను విమర్శిస్తూ కాంగ్రెస్ అధిష్టానం మెప్పుకోసం ప్రయత్నిస్తున్నాడని అన్నారు. ఈ ఆరోపణలు, విమర్శలు అందులో భాగమేనన్నారు.

### ఫోన్ ట్యాపింగ్ మీరు విచారిస్తారా?.. సీబీఐకి అప్పచెబుతారా?

కేంద్రం ఆధ్వర్యంలో రీజినల్ రింగ్ రోడ్డును తీసుకువచ్చామన్నారు. నీటి వివాదాలపై సమిష్టిగా నిర్ణయం తీసుకోవాలని పోరాడాలని, సమస్యను పరిష్కరించుకోవాలన్నారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో సీబీఐకి ఇవ్వాలని బీజేపీ కోరిందన్నారు. తాము ఎందుకు అడ్డుకుంటున్నామని నిలదీశారు. నిందితులు ఎవరి హయాంలో విదేశాలకు వెళ్లారని నిలదీశారు. ఇతరదేశాల నుంచి నిందితులను తీసుకురావాలంటే ఎన్నో నియమ నిబంధనలు ఉంటాయన్నారు.

1996 నుంచి పోరాటం చేస్తుంటే అనేక సంవత్సరాల తరువాత బాంబు పేలుళ్ల నిందితులను అమెరికా కోర్టు ఇప్పటికి అనుమతించిందన్నారు. ఒక సీఎం స్థాయి పరిపాలనపై అవగాహన లేకుండా ఈ రకమైన మాటలతో నవ్వుల పాలు కావొద్దన్నారు. ఫోన్ ట్యాపింగ్ కేసు సీబీఐకి అప్పగిస్తే తేల్చే బాధ్యత తమదన్నారు. కాళేశ్వరం, ఔటర్ రింగ్ రోడ్డు, ఫోన్ ట్యాపింగ్, విద్యుత్ కొనుగోలు, భూముల కొనుగోలు, మేడిగడ్డల మీద అధికారంలో రాకముందు విచారణ చేపట్టాలని డిమాండ్ చేస్తూ, వచ్చాక మాట మార్చి తప్పుకున్నారని సీఎం రేవంత్ రెడ్డి విధానాలను కేంద్రమంత్రి జి.కిషన్ రెడ్డి విమర్శించారు. చేతనైతే దర్యాప్తు చేసి శిక్షించాలని, లేదంటే సీబీఐకి అప్పజెప్పాలని అన్నారు.


# హైదరాబాద్‌లో మెగా డ్రై పోర్టు

**మొదటి పేజీ తరువాయి..**

ముందునుంచీ పరిశోధనలు, కొత్త ఆవిష్కరణ లను అందించే సంస్థలను ప్రోత్సహించాలనే దార్శనికతతో మా ప్రభుత్వం పని చేస్తోంది. మేం ఇంతకాలం ఉన్నత విద్యపై పెట్టుబడులు పెట్టాం. ఎందరో శాస్త్రవేత్తలు, సాంకేతిక నిపుణులు, ఆయా రంగాల్లో శాస్త్ర నిపుణులు, ఇంజనీర్ల సమూహాన్నీ తయారు చేశాం. జీనోమ్ వ్యాలీని ఏర్పాటు చేసు కున్నాం. రాబోయే 10 సంవత్సరాలలో తెలంగాణను ఒక ట్రిలియన్ డాలర్ల రాష్ట్ర ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. హైదరాబాద్ కోర్ అర్బన్ సిటీ ఏరియా సేవల రంగానికి ప్రాధా న్యమిస్తాం. హైదరాబాద్‌లో ఫ్యూచర్ సిటీ, AI సిటీ తో పాటు ఎన్నో భారీ ప్రాజెక్టులు చేపడుతున్నాం. ఇప్పుడు దేశంలో హైదరాబాద్ ఎలక్ట్రిక్ వాహనాల రాజధానిగా అవతరించింది. దేశంలోనే అత్యధిక ఎలక్ట్రిక్ వాహనాల అమ్మకాలు ఇక్కడ జరుగుతున్నాయి. 3,000 ఎలక్ట్రిక్ బస్సులను ఆర్టీసీలో ప్రవేశపెడుతున్నాం.కోర్ సిటీ వెలుపల అవుటర్ రింగ్ రోడ్డు నుంచి రీజనల్ రింగ్ రోడ్డు వరకు మాన్యుఫాక్షరింగ్ హబ్ ను అభివృద్ధి చేస్తాం. ప్రపంచంలోని అతిపెద్ద తయారీ కేంద్రాలలో ఒకటిగా దీన్ని నెలకొల్పుతాం. చైనా ప్లస్ వన్ అవసరాలు తీర్చే కేంద్రంగా దీన్ని అభివృద్ధి చేస్తాం. ప్రపంచం నలుమూలాల నుంచి పెట్టుబడులను ఆహ్వానిస్తాం. ఓఆర్ఆర్.. ఆర్ఆర్ఆర్... ఈ రెండు రింగ్‌లను రేడియల్ రోడ్లతో అనుసంధానిస్తాం. ఈ రహదారులకు ఇరువైపులా క్లస్టర్లను అభివృద్ధి చేస్తాం.

తెలంగాణ భూ పరివేష్టిత రాష్ట్రం. ఒక మెగా డ్రై పోర్టును అభివృద్ధి చేసి.. ఇక్కడి నుంచి ఏపీలోని సీ పోర్ట్ కు అనుసంధానం ఉండేలా ప్రత్యేక రైలు, రోడ్డు రవాణా సదుపాయాలు మెరుగుపరుస్తాం. బయోసైన్సెస్, బయోటెక్, లైఫ్ సైన్సెస్ రంగాల్లో ప్రపంచంలోనే అత్యుత్తమ పర్యావరణ వ్యవస్థకు చిరునామాగా హైదరాబాద్ ను అభివృద్ధి చేయాలని లక్ష్యంగా ఎంచుకున్నాం. ఆవిష్కరణలు, పరిశోధన మరియు అభివృద్ధి, తయారీ, నైపుణ్యాల కేంద్రంగా అభివృద్ధి చేయాలనే ప్రణాళికతో పని చేస్తున్నాం. నిన్ననే హైదరాబాద్ లో అమ్జెన్ సంస్థ తమ కార్యకలాపాలను విస్తరించింది. ఇది మా సహకారానికి నిదర్శనం. తెలంగాణలో ఉన్న అనుకూలతలు, మా ప్రభుత్వ సహకారాన్ని అందుకోవాలని, మాతో భాగస్వామ్యం పంచుకోవాలని ప్రపంచస్థాయి దిగ్గజ కంపెనీలన్నింటినీ ఆహ్వానిస్తున్నాం. సులభమైన పారిశ్రామిక విధానం, మౌలిక సదుపాయాలు, ఆశించినంత మద్దతు అందించేందుకు మా ప్రభుత్వం కట్టుబడి ఉంది. దేశ విదేశాల నుంచి పెట్టుబడులను ఆకర్షించడంలో భారతదేశంలో తెలంగాణ నంబర్ వన్ స్థానంలో ఉంది. ఇక్కడ అత్యల్ప ద్రవ్యోల్బణం, అత్యధిక ఉద్యోగాల కల్పన ఉంది. ఇటీవల దావోస్‌లో జరిగిన ప్రపంచ ఆర్థిక వేదికలో, తెలంగాణ రూ.1.8 లక్షల కోట్ల పెట్టుబడులు సాధించింది. విభిన్న రంగాలలో దాదాపు 50,000 ఉద్యోగాలు రానున్నాయి. గత ఏడాది లైఫ్ సైన్సెస్ రంగంలో రూ.40,000 కోట్లకు పైగా పెట్టుబడులను విజయవంతంగా ఆకర్షించాము.దాదాపు 150పైగా ప్రాజెక్టుల్లో ఈ పెట్టుబడులు విస్తరించాయి.

ఓఆర్ఆర్, ఆర్ఆర్ఆర్ మధ్య ఫార్మా గ్రామాలు అభివృద్ధి



చేస్తున్నాం. ఐదు లక్షలకు పైగా కొత్త ఉద్యోగాలను సృష్టించాలని మేము ఆశిస్తున్నాము. ఫ్యూచర్ సిటీ ప్రాజెక్ట్ కింద కీలకమైన చొరవ అయిన గ్రీన్ ఫార్మా సిటీ వేగంగా అభివృద్ధి చెందుతోంది. అతిపెద్ద ఫార్మాస్యూటికల్ కంపెనీలు అవగాహన ఒప్పందాలపై సంతకం చేశాయి.

జర్మన్ కంపెనీ మిల్టెని బయోటెక్ జీనోమ్ వ్యాలీలో తన సెల్ మరియు జన్యు చికిత్సను ప్రారంభించింది. ఈ వేదికపై మరో నాలుగు బహుళజాతి కంపెనీలను మా పర్యావరణ వ్యవస్థలోకి స్వాగతిస్తున్నాము. గత 25 సంవత్సరాలలో, హైదరాబాద్ ఫార్మా తయారీ, ఐటీ, డిజిటల్ హెల్త్ పవర్ హౌస్‌గా పేరు నిలుపుకుంది.

గత ఏడాది AI హెల్త్‌కేర్ సమ్మిట్‌ను విజయవంతంగా నిర్వహించాము. దేశవిదేశాల నుంచి బయో ఏషియా సదస్సుకు హాజరైన ప్రముఖులు. గొప్ప మనసున్న వారందరికీ అభినందనలు. మీరందరూ తెలంగాణను అనువైన వేదికగా ఉపయోగించుకుంటారని ఆశిస్తున్నాను. జీనోమ్ వ్యాలీ ఎక్సలెన్స్ అవార్డును పొందిన ప్రొఫెసర్ పాట్రిక్ టాన్‌ను ప్రత్యేకంగా అభినందిస్తున్నాను.

# జగన్ మాయ్య..!

**మొదటి పేజీ తరువాయి..**

ఎగ్గొట్టి పులివెందుల పర్యటనకు వెళ్లారు. పులివెందుల హెలీప్యాడ్ వద్ద ఏడో తరగతి చదువుకునే మహబూబ్ షరీఫ్ అనే విద్యార్థి.. సేమ్ మన బెజవాడ రెడ్డమ్మ అన్నయ్య మాదిరిగానే, కళ్లు నులుముకుంటూ గుక్కలు పెట్టి ఏడుస్తున్న విషాద దృశ్యం జగన్‌మాయ్య కంట్లో పడింది. సేమ్ బెజవాడ జైలు దగ్గర చిన్నారి రెడ్డమ్మను దగ్గరకు పిలిచినట్లే.. పులివెందుల షరీఫ్ అనే బాలనటుడిని దగ్గరకు పిలిచారు. 'ఏం నాయన. ఏమైంది? యామి. ఎందుకు యాడస్తన్నవు? విషయమేమున్నదమ్మా'? అని సీమ యాసలో అడిగారు. దానికి ఆ బాలనటుడు షరీఫ్ "నిన్ను సూడనీకి ఎండలో చెప్పులు కూడా లేకుండా 5 కిలోమీటరు నడిచి వచ్చినా జగన్ మాయ్య" అని బదులిస్తే, మాయ్య సంబరపడ్డారు. పక్కనున్న నాయకులు కూడా ఉదయం నుంచి నిన్ను సూడనీకి వచ్చిండన్నా అంటే.. 'నన్ను సూడనీకి చెప్పులేకుండా వచ్చినావ్' అని తలనిమురుతూ ఫొటోగ్రాఫర్‌ను పిలిచి, షరీఫ్‌ను పిలిచి బుగ్గలు నిమిరి ఫొటో దిగారు.

అసలు ఆ షాట్ కోసమే వచ్చిన ఫొటోగ్రాఫర్ కూడా, ఫోటోను క్లిక్కుమనిపించేశాడు. తర్వాత ఏం జరుగుతుందో తెలుసుగా? వైసీపీ మీడియా చానెల్‌లో బీజీలతో జగన్ మాయ్య ముద్దు పెట్టుకున్న దృశ్యాలు పంచరంగుల్లో టెలికాస్టయ్యాయి. సీన్ బెజవాడయినా, పులివెందులయినా పార్టీ చానెల్ భక్తి భక్తే!

అసలు ఈ బాలనటుల కాన్సెప్ట్‌ను ఎవరు కనిపెట్టారో గానీ, కొంచెం కూడా స్క్రిప్టు మార్చుకోకపోవడమే.. తర్వాత జగన్ మాయ్య మేనల్లుళ్ల ముందు, బద్నామ్ కావడానికి కారణమవుతోంది. లేటెస్ట్ ఎపిసోడ్‌లో ఏడో తరగతి చదువుతున్న బాలనటుడు షరీఫ్.. కాళ్లకు చెప్పుల్లేకుండా, ఉదయం నుంచి హెలిప్యాడ్ వద్ద నిల్చొని ఉంటే పోలీసులు అక్కడి నుంచి ఎందుకు పంపించలేదు? వీపీఐ, జడ్ కేటగిరి ప్లస్ జిల్లా పోలీసుల సెక్యూరిటీలో ఉండే జగన్ మాయ్యను చూసేందుకు ఆ బాలనటుడిని హెలిప్యాడ్ వద్దకు ఎలా అనుమతించారు? సహజంగా జగన్‌మాయ్య దగ్గరకు కొద్దిమందినే అనుమతిస్తారు. మరి 'పులివెందుల బాలనటుడి'ని, ఎవరు సిఫార్సు చేస్తే హెలిప్యాడ్ దగ్గరకు అనుమతించారన్నదే ప్రశ్న. బహుశా జనం ఈ కోణంలో 'ఆలోచించరేమో'నన్న 'ఆలోచన'తో.. కొత్తగా 'ఆలోచించి'నట్లున్నారు!

సరే అంతా బాగానే ఉంది. తన కోసం ఎండలో కాళ్లకు చెప్పులు కూడా లేకుండా పాపం 5 కిలోమీటర్లు నడిచి వచ్చిన చిన్నారి షరీఫ్‌ను పిలిచి.. 'ఇదిగో అల్లుడూ.. ఈ డబ్బులు తీసుకుని, చెప్పులు, పుస్తకాలు కొనుక్కో'మని ఏమైనా ఓ వెయ్యి రూపాయలు జేబులో పెట్టారా అంటే అదీ లేదు. ఫొటో తీసుకుని పండగ చేసుకోమని పంపిన జగన్ మాయ్య దాతృత్వం గురించి ఎంత చెప్పినా తక్కువేనన్నది, ఆ ఫోటోలు చూసి తరించిన వారి ఉవాచ. కాబట్టి జగన్ మాయ్య ప్రెస్టేజీ దెబ్బతినకుండా కొత్త కాన్సెప్టులు వెతకండ్రా బాబూ అని.. మేన ల్లుళ్లు, ఐడియాలజిస్టులకు సూచిస్తున్నారు. సో.. ఈ సారి ఎపిసోడ్‌లో ఏ పాత్రకు ప్రాణం పోసి,ప్రవేశపెడతారో వైసీపీ వెండితెరపై చూడాల్సిందే!



# ఒంగోలులో వైసీపీకి బాలినేని భారీ షాక్

మొదటి పేజీ తరువాయి..

ఫలించలేదు. ప్రస్తుత సంఖ్యాబలం ప్రకారం ఒంగోలు కార్పొరేషన్ జనసేన ఖాతాలో పడటం ఖాయం. ఆ విధంగా రాష్ట్రంలో జనసేన తొలి కార్పొరేషన్ ఒంగోలు కానుంది. అటు తిరుపతిలో కూడా జనసేన ఎమ్మెల్యే శ్రీనివాస్ ఆధ్వర్యంలో వైసీపీ కార్పొరేటర్లు జనసేన దళపతి పవన్ సమక్షంలో జనసేనలో చేరారు.

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

03

డిజిటల్ న్యూస్ పేపర్ || బుధవారం 26, ఫిబ్రవరి 2025

# శివరాత్రి నుంచి అంబర్‌పేట ఫ్లైఓవర్ ఓపెన్

- ఏండ్ల తరబడి ట్రాఫిక్ కష్టాలకు చెక్
- రాష్ట్ర ప్రభుత్వం భూసేకరణ జాప్యం వల్లే ఫ్లైఓవర్ పనుల్లో ఆలస్యం
- ఫ్లైఓవర్ కింద మంచి రోడ్డు నిర్మాణం, గ్రీనరీ పనులు చేపడుతాం
- కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి కామెంట్స్
- అధికారులను వెంటబెట్టుకొని అంబర్ పేట్ ఫ్లైఓవర్‌ను పరిశీలించిన కేంద్రమంత్రి



**హైదరాబాద్:** కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి గోల్నాక చర్చ్ నుంచి అంబర్ పేట్ వాణి ఫోటో స్టూడియో వరకు ఫ్లైఓవర్ పై నడుస్తూ అధికారులతో వివరాలను అడిగి తెలుసుకుంటూ ముందుకు సాగారు. ఆయనతోపాటు R& B, నేషనల్ హైవే అధికారులు (RO) GHMC అన్ని విభాగాల అధికారులు, వాటర్ వర్క్స్, ఎలక్ట్రిసిటీ, రెవిన్యూ అధికారులు ఉన్నారు.

ఈ సందర్భంగా కేంద్ర మంత్రి మీడియాతో మాట్లాడారు."చాదర్ ఘట్ నుంచి వరంగల్‌కు వెళ్లే జాతీయ రహదారికి గతంలో ఎన్టీఆర్ సీఎంగా ఉన్న సమయంలో రోడ్డు వైండింగ్ చేయడం జరిగింది. అంబర్ పేట చే నెంబర్ వద్ద రెండు వైపులా శ్మశాన వాటిక ఉండటంతో రోడ్డు వైండింగ్ కుదరలేదు. నేను అంబర్ పేట శాసనసభ్యుడిగా, ఎంపీగా చొరవ తీసుకొని కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి.. శ్మశాన వాటిక ఉన్నందున ఫ్లైఓవర్ నిర్మాణం చేయాలని కోరాను. ఈ మార్గంలో విపరీతమైన రద్దీ ఉంటుంది. స్థానిక ప్రజలు కూడా నిత్యం ట్రాఫిక్ సమస్యతో ఇబ్బంది పడుతుంటారు.

ఈ జాతీయ రహదారి గుండా వెళ్లే వరంగల్, ఖమ్మం ప్రజలు కూడా అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలో ఫ్లైఓవర్ మంజూరు చేయాలని ప్రధాని మంత్రిని అడిగినప్పుడు ఆయన వెంటనే ఒప్పుకొని మంజూరు చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం కానీ, నేటి కాంగ్రెస్ ప్రభుత్వం కానీ ఈ ఫ్లైఓవర్ నిర్మాణానికి పూర్తిగా సహకరించి పూర్తి చేయాల్సిన అవసరం ఉంది. ఎందుకంటే.. భూసేకరణ రాష్ట్ర ప్రభుత్వ పరిధిలోనిది.

కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం ముందుకొచ్చి.. మిగతా ఐదు చోట్ల భూసేకరణ చేసి సహకరించాల్సిన అవసరం ఉంది. ఒకచోట భూసేకరణకు సంబంధించి రూ.2 కోట్ల 51 లక్షలు చెక్కు తీసుకున్న తర్వాత కూడా భూసేకరణకు స్థలం నేషనల్ హైవే అథారిటికి అప్పగించలేదు. దాన్ని త్వరగా అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సహకరించాలి.

జీహెచ్ఎంసీ, నేషనల్ హైవే అధికారులతో ఇటీవల నేను ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించడం జరిగింది.

ఫ్లైఓవర్ కింద మంచి రోడ్డు వేయడంతోపాటు, గ్రీనరీ, బ్యూటిఫికేషన్ చేయాలని నేను అధికారులను సూచించాను. అప్పుడు వాళ్లు స్పందిస్తూ ట్రాఫిక్ రద్దీ దృష్ట్యా సాధ్యం కాదని చెప్పారు. అప్పుడు నేను స్పందిస్తూ.. ఫ్లైఓవర్ పనులు పూర్తి చేసి ట్రాఫిక్ ను పైనుంచి పంపి.. కింద రోడ్డు, బ్యూటిఫికేషన్ పనులు చేయాలని సూచించాను. కాబట్టి మిగిలిపోయిన ఆరు చోట్ల కూడా రాష్ట్ర ప్రభుత్వం భూసేకరణ చేసి నేషనల్ హైవే అథారిటికి అప్పగిస్తే ఫ్లైఓవర్ పనులు త్వరగా పూర్తి చేస్తాం.

ఈ శివరాత్రి నుంచి ఫ్లైఓవర్ మీనుంచి ట్రాఫిక్ వదిలి.. కింద రోడ్డు నిర్మాణం, బ్యూటిఫికేషన్ పనులు చేపట్టాలని నేను అధికారులను ఆదేశించాను. ఈ ఫ్లైఓవర్కు సంబంధించి నేను గతంలో కేసీఆర్ కు, ఇప్పుడు రేవంత్ రెడ్డికి అనేక ఉత్తరాలు రాశాను. భూసేకరణ ను వేగవంతం చేయాలని ఎన్నోసార్లు విజ్ఞప్తి చేశాను.

ప్రభుత్వం వెంటనే స్పందించి.. మిగిలిపోయిన ఆరు చోట్ల భూసేకరణను చేపట్టాలని నేను కోరుతున్నాను. ఈ ఫ్లైఓవర్ కోసం ఇప్పటి వరకు రూ.338 కోట్లు ఖర్చు చేయడం జరిగింది. ఏండ్ల తరబడి ట్రాఫిక్ కష్టాలకు రేపటి శివరాత్రితో కొంత ఉపశమనం కలుగుతుంది"అని కిషన్ రెడ్డి అన్నారు.

## పవన్‌తో వీహెచ్ భేటీ

**మంగళగిరి:** ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌తో మాజీ ఎంపీ వి.హను మంతరావు సమావేశమయ్యారు.మంగళగిరిలోని క్యాంపు కార్యాలయంలో కలిశారు. ఈ సందర్భంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా, కేంద్ర మంత్రిగా బాధ్యతలు నిర్వర్తించి విలువైన సేవలు చేసిన దామోదరం సంజీవయ్య పేరును కర్నూలు జిల్లాకు పెట్టాలని విజ్ఞప్తి చేశారు. సామాజిక ఫించన్లు రావడంలో, కార్మికులకు పలు ప్రయోజనాలు కల్పించడంలో దామోదరం సంజీవయ్య పాత్ర ఎంతో ఉందని తెలుపుతూ ఆయన పేరుతో స్మారక భవనాన్ని నిర్మించాలని ప్రతిపాదించారు. ఈ అంశాలను రాష్ట్ర ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకువెళ్తానని పవన్ కల్యాణ్‌గా తెలిపారు. ఈ సందర్భంగా హనుమంత రావుని సత్కరించి జ్ఞాపికను అందించారు.



# చందాలేసుకుని ఇస్తాం.. అసెంబ్లీకి రా జగన్!

- అసెంబ్లీకి వస్తే హోదా నాయకుడికి వచ్చే బెనిఫిట్స్ అన్ని చందాల రూపంలో ఇస్తాం
- విమానం టికెట్లు, రైల్వే టికెట్లు, పిఎ జీతాలు ,వాహనాల డీజిల్ అన్ని అందిస్తాం
- అసెంబ్లీలో జగన్‌పై సర్వేపల్లి ఎమ్మెల్యే, మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి

**అమరావతి:** గవర్నర్ ప్రసంగం వల్ల రాష్ట్ర ప్రజలకు, రైతులకు, ఉద్యోగులకు ఒక కాన్ఫిడెన్స్ వచ్చింది. ఉద్యోగం, ఉపాధి, వ్యవసాయం, నీటి పారుదల శాఖలన్నీ ఒక ట్రాక్లో పడతాయని నమ్మకం వచ్చింది. జగన్ దమ్ముంటే అసెంబ్లీ కి రావాలి..పులివెందులకు ఎక్కడ బై ఎలక్షన్ వస్తుందో, వస్తే ఆ సీటు కూడా పోతుందని 60 రోజులకు ఒకసారి అసెంబ్లీకి వచ్చి కనిపించడం సరికాదు.

జగన్ అసెంబ్లీ కి వస్తే ప్రతిపక్ష హోదా లేకపోయినా ప్రతిపక్ష హోదా నాయకుడికి వచ్చే బెనిఫిట్స్ అన్ని తాము చందాల రూపంలో ఇస్తాం. విమానం టికెట్లు, రైల్వే టికెట్లు, పిఎ జీతాలు ,వాహనాల డీజిల్ అన్ని తాము అందిస్తాం. ఎన్నికల్లో గెలిచిన వైసీపీ 11 మంది ఎమ్మెల్యేలు వారి వారి నియోజకవర్గానికి ప్రతినిధులుగా ఉండి సమస్యలపై అసెంబ్లీలో పోరాడకుండా నిబంధనలకు విరుద్ధంగా తమ నాయకుడికి ప్రతిపక్ష హోదా కావాలనడం విడ్డూరంగా ఉంది.

పదేపదే జగన్ మోహన్ రెడ్డి ప్రతిపక్ష హోదా కావాలంటున్నాడు .2010లో తమిళనాడులో ఏడీఎంకే డిఎండికే కలిసి పోటీ చేశాయని ఏడీఎంకే సున్నా, డిఎండి కేకు 29 సీట్లు వచ్చాయని, విజయకాంత్ కి ప్రతిపక్ష హోదా ఇచ్చారని, అయితే ఎనిమిది శాసనసభ్యులు పార్టీ ఫిరాయించడంతో విజయకాంత్ ప్రతిపక్ష హోదా కోల్పోయాడన్నారు

అలాగే 2014లో కాంగ్రెస్ 543 స్థానాల్లో 44 స్థానాలు సాధించిన ప్రతిపక్ష హోదా రాలేదని, అలాగే 2019 లో 52 స్థానాలతో ప్రతిపక్ష హోదా ఇవ్వలేదని ,2024 లో 99 సీట్లు రావడంతో ప్రతిపక్ష హోదా ఇచ్చారని 2024 లో రాహుల్ గాంధీ సుప్రీంకోర్టుకు వెళ్లిన ప్రతిపక్ష హోదా కోసం సుప్రీంకోర్టు రిజెక్ట్ చేసిందని ఇలాంటి సందర్భాలను గుర్తుచేశారు.

ఇదే వైయస్ జగన్ 23 స్థానాలు సాధించిన చంద్రబాబును గతంలో హెచ్చరించారని ఆరు స్థానాలు లాక్కుంటే మీకు ప్రతిపక్ష హోదా కూడా పోతుందని వ్యంగ్యంగా అసెంబ్లీలో మాట్లాడిన సందర్భాన్ని గుర్తు చేశారు. బిజెపి నాయకులు, సీ.పీ.ఎం, ఎంఐఎం నాయకులు ఫ్లోర్ లీడర్లుగానే పనిచేస్తారని గుర్తు చేశారు

జగన్ కు ప్రతిపక్ష హోదాలో లభించే బెనిఫిట్స్ కావాలంటే విమానం టికెట్లు, రైలు టికెట్లు ,పీఏ జీతాలు, వాహనాల డీజిల్ అన్ని చందాలు వేసుకొని ఇస్తామన్నారు. అసెంబ్లీ కి రాకుంటే పులివెందులకు ఉప ఎన్నికలు వస్తాయని 60 రోజులకు ఒకసారి జగన్ అసెంబ్లీలో కనిపించి వెళ్తున్నారని,వైసీపీ అధికారంలోకి రాగానే అందరిని బొక్కలో వేస్తామని బెదిరిస్తున్నారు. దమ్ముంటే జగన్ శాసనసభకు రావాలన్నారు.



నీటిపారుదల, వ్యవసాయం, జలజీవన్ మిషన్,ను జగన్ ప్రభుత్వం మూసేసిందని, రోడ్లు ను వదిలేసారన్నారు.

అలాగే ప్రజలకు, రైతాంగానికి ఉపయోగాన్ని ఇచ్చే ప్రాజెక్టు వ్యయాలను 50% శాతం కంటే తగ్గించి, నిధులు లేవని చూపారు. మైక్రో ఇరిగేషన్, బిందు తుంపర్ల సేద్యం, యాంత్రీకరణను మూసేశారన్నారు .నాబార్డ్ నిధులు కూడా లేవన్నారు. డ్రిప్ ఇరిగేషన్, అమరావతి రాజధాని,రోడ్ల మరమ్మత్తులు, పోలవరం, కొత్త ప్రాజెక్టులన్నీ కూటమి ప్రభుత్వం లో ప్రారంభమవుతున్నాయన్నారు. 6 కోట్ల పెట్టుబడులతో పారిశ్రామికవేత్తలు రాష్ట్రానికి రావడం శుభ సూచికమన్నారు.

ఒక్క మంత్రి కూడా జగన్ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి గడప తొక్కలేకపోయారన్నారు.అలాగే వైసిపి ప్రభుత్వం లో భూ కుంభకోణాలు భారీగా జరిగాయి.భూములను ఫ్రీ హోల్డ్ చేసి అమాయకుల పొట్ట కొట్టి ,ఆ భూముల పట్టాలు సాధించి వైసీపీ నాయకులంతా ల్యాండ్ ఓనర్లు అయ్యారు. ల్యాండ్ టైటిలింగ్ చట్టం రద్దు చేయడం గొప్ప వరమని ,కూటమి ప్రభుత్వములో పీ.ఎం నరేంద్ర మోడీ అండ, పవన్ కళ్యాణ్ ఫోర్స్, బాబు దార్శనికతతో రాష్ట్రం ముందుకెళ్లుతుందన్నారు.

# సీఎంఓ లేఖకే విలువ లేకపోవడం సీఎంకే అవమానం

- గ్రూప్-2 అభ్యర్థుల అభ్యంతరాలను పట్టించుకోలేదు
- పవన్ ప్రతిపక్ష నేతగా ఉంటానంటే మాకేం అభ్యంతరం లేదు
- హాజరు కోసమే సభకు రాలేదు
- స్పీకర్ పిలిచి అడిగితే ఇదే చెబుతాను
- వీసీలను బెదిరించి రాజీనామాలు చేయించారు
- దీనిపై విచారణ జరిపించాలి
- దిశాదశ లేకుండా గవర్నర్ ప్రసంగం
- అసెంబ్లీ బయట మీడియాతో మాట్లాడిన శాసనమండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ

**అమరావతి:** గవర్నర్ ప్రసంగంలో దిశాదశ లేదని శాసనమండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎం కార్యాలయం నుంచి గ్రూప్ 2 పరీక్షను వాయిదా వేయాలని లేఖ రాశారు. తరువాత తమ లేఖను ఏపీపీఎస్సీ ఖాతరు చేయలేదని వారే చెప్పారు. దీనిని ఎలా అర్థం చేసుకోవాలి. అభ్యర్థుల ఆందోళనలను పరిశీలిస్తామని లోకేష్ చెప్పారు, తరువాత సీఎంఓ నుంచి పరీక్షలను వాయిదా వేయాలని లేఖ రాశారు. దీనికే స్పందన లేకపోవడం ముఖ్యమంత్రికి అవమానం కాదా?

అమరావతిలో మంగళవారం శాసనమండలి సమావేశాలను బాయి కాట్ చేసిన తరువాత అసెంబ్లీ బయట ఆయన వైయస్ఆర్సీపీ ఎమ్మెల్సీలతో కలిసి మీడియాతో మాట్లాడుతూ.. ఇటీవల గ్రూప్ 2 పరీక్షలు నిర్వహించారు. దీనిలో రోస్టర్ విధానం పట్ల అభ్యర్థులు ఆందోళనలు నిర్వహించారు. దీనిపై విద్యాశాఖ మంత్రి లోకేష్ ఎక్స్ వేదికగా స్పందించారు. అభ్యర్థుల ఆందోళనలను పరిశీలిస్తాము, న్యాయం చేస్తానని అన్నారు. ఇదే అంశంపై వైయస్ఆర్ సీపీగా ఇది సున్నితమైన అంశం, దీనిని పరిశీలించి, అందరికీ న్యాయం చేయాలని కోరాం.

రాష్ట్రంలో యూనివర్సిటీ వీసీలందరితో మూకుమ్మడిగా చేయించిన రాజీనామాలపై విచారణ జరగాలి. వీసీలను అధికారబలంతో బెదిరించి రాజీనామాలు చేయించారు. తరువాత వారికి నచ్చిన వారితో భర్తీ చేయడం ఎంత వరకు సమంజసం. దీనిపై సభలోనే మంత్రి లోకేష్ వ్యాఖ్యలకు సమాధానం చెప్పాం. ఎవరైనా తప్పు చేస్తే, వారిపైన చర్యలు తీసుకోవాలని సూచించాం.

గవర్నర్‌తో తన ప్రసంగంలో రాజకీయపరమైన విమర్శలు, గత ప్రభుత్వ విధ్వంసం వంటి వ్యాఖ్యలు చేయించడం దారుణమని అన్నారు.

ప్రతిపక్ష గుర్తింపుపై డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అవగాహన లేకుండా మాట్లాడారని ధ్వజమెత్తారు. ఈరోజు గవర్నర్ ప్రసంగంపై ధన్యవాదాలు తెలిపే సందర్భంగా సభను బాయ్ కాట్ చేశాం. ప్రధానంగా గవర్నర్ ప్రసంగంలో అసంబద్ధ వ్యాఖ్యలను చేయించడం సరికాదు. ఈ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను గురించి కాకుండా, 2047 నాటికి అమలు చేయబోయే సూపర్ టెన్ గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉంది.



అంటే ఇప్పుడు చెప్పిన సూపర్ సిక్స్ కు నీళ్ళు వేదిలేశారనే వారు చెబుతున్నారా? డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు రాజకీయ అవగాహన లేకనో, ఆవేశంతోనో, లేక ఏదో చెప్పాలనో ప్రతిపక్ష గుర్తింపుపై మాట్లాడారు. శాసనసభలోని రాజకీయ పార్టీల్లో మూడు పక్షాలు అధికారపక్షంగా ఉన్నాయి. మిగిలింది వైయస్ఆర్ సీపీ కాబట్టి ప్రతిపక్షంగా గుర్తించాలని కోరాం. పవన్ కళ్యాణ్ ప్రతిపక్షనేతగా ఉంటాను అంటే మాకేం అభ్యంతరం లేదు. మా కంటే ఆయనకు ఎక్కువ సీట్లు వచ్చాయి.

మాకు నలబై శాతం వచ్చినా, ఆయనకు ఆరుశాతం ఓటింగ్ ఉన్నా సీట్ల ప్రకారమే ప్రాతినిధ్యం ఉంటుందనే దానిని మేం కూడా అంగీకరిస్తున్నాం. మాకు ఎక్కువ సీట్లు ఉన్నాయి కాబట్టి మమ్మల్ని ప్రతిపక్షంగా గుర్తించమంటే మాకేం అభ్యంతరం లేదు. గవర్నర్ ప్రసంగం రోజున సభకు హాజరైనా కూడా అది లెక్కకు రాదు అంటున్న వాదనలను మేం పట్టించుకోవడం లేదు. హాజరుకోసం మేం సభకు రాలేదు. మా హక్కును గవర్నర్ ద్వారా ప్రజల దృష్టికి తీసుకురావాలనే మేం సభకు వచ్చాం. స్పీకర్ పిలిచి అడిగినా ఇదే విషయం చెబుతాం. మాది రాజకీయ పార్టీ, అన్ని అంశాలపైనా సందర్భం, సమయాన్ని బట్టి తయారుగా ఉంటాం.

# మాది ఇండియా టీం....కాంగ్రెస్ ది పాకిస్తాన్ టీం

- 27న జరిగే మ్యాచ్‌లోనూ కాంగ్రెస్ టీంను చిత్తుగా ఓడిస్తాం
- 14 నెలల పాలనపై ఎమ్మెల్సీ ఎన్నికలే రెఫరెండంగా తీసుకుందామా?
- సీఎం వస్తే...టీచర్లకు డీఏలు, జీపీఎఫ్ పైసలు, రిటైర్డ్ మెంట్ బెన్ ఫిట్స్ ప్రకటిస్తారని భావించినం
- గుజరాత్, మధ్యప్రదేశ్ లోనే కాదు...తెలంగాణలోనూ ఎప్పటి నుండో దూదేకులవంటి కులాలకు రిజర్వేషన్లు అమలవుతున్నయ్
- 12.5 శాతం ముస్లిం జనాభాలో 10.8 శాతం మందిని బీసీల్లో కలుపుతామంటే ఎందుకు ఒప్పుకుంటాం?
- నూటికి 88 మందికిపైగా ముస్లింలను బీసీల్లో కలిపితే బీసీల పొట్ట కొడితే ఊరుకునే ప్రసక్తే లేదు
- కాళేశ్వరం, డ్రగ్స్, ఫార్ములా ఈ రేస్ కేసుల్లో కేసీఆర్ కుటుంబాన్ని టచ్ చేసే దమ్ము మీకు లేదా?
- హైదరాబాద్ సొమ్మును ఆదిలాబాద్, ఆసిఫాబాద్ వంటి వెనుకబడి ప్రాంతాలకు నిధులు ఖర్చు చేస్తోంది నిజం కాదా?
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై నిప్పులు చెరిగిన కేంద్ర మంత్రి బండి సంజయ్

**కరీంనగర్:** "మొన్న జరిగిన ఇండియా పాకిస్తాన్ ఛాంపియన్ ట్రోఫీ మ్యాచ్‌లో ఇండియా గెలిచింది. బీజేపీది ఇండియా జట్టు. పాకిస్తాన్ గెలిస్తే సంబురాలు చేసుకునే ఎంఐఎంతో అంటకాగుతున్న కాంగ్రెస్‌ది పాకిస్తాన్ జట్టు. ఈనెల 27న జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల మ్యాచ్‌లోనూ గెలుపు బీజేపీదే. పాకిస్తాన్‌ను చిత్తు చేసి తీరుతాం" అని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ 14 నెలల పాలన బాగుందని విర్రవీగుతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలను రెఫరెండంగా తీసుకునేందుకు సిద్ధమా? అని సవాల్ విసిరారు.

తెలంగాణసహా ఏ గ్రామానికి, ఏ మున్సిపాలిటీ, కార్పొరేషన్ కు కేంద్రం ఎన్ని నిధులిచ్చింది? రాష్ట్రం ఎంత ఖర్చు చేసిందనే వివరాలపై లెక్కా పత్రంతో సహా బహిరంగంగా చర్చించేందుకు సిద్ధమని సవాల్ విసిరారు. తాము గతంలోనే సవాల్ చేస్తే సీఎం తోకముడిచిన విషయాన్ని గుర్తు చేశారు. రోజు ఉదయం కరీంనగర్ లోని ఎంపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యేలు పాయల శంకర్, కాటేపల్లి వెంకటరమణారెడ్డి, మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి, మాజీ మేయర్ సునీల్ రావు, బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి జె.సంగప్పలతో కలిసి బండి సంజయ్ మాట్లాడారు. ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను తప్పుపడుతూ



తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.

సంజయ్ ఏమన్నారంటే.....ఈనెల 27న ఎమ్మెల్సీ ఎన్నికల పేరుతో తెలంగాణలో ఇండియా టీం, పాకిస్తాన్ టీం మధ్య మ్యాచ్ జరగబోతోంది. ఇండియా గెలవాలనుకుంటే బీజేపీకి ఓటేయండి. పాకిస్తాన్ గెలవాలనుకుంటే కాంగ్రెస్‌కు ఓటేయండి. బీజేపీ గెలిస్తే పట్టభద్రుల, టీచర్ల ఆకాంక్షలను నెరవేరుస్తాం.

కుల గణనకు మేం వ్యతిరేకం కానేకాదు. బీసీ జాబితాలో ముస్లింలను చేర్చడాన్ని వ్యతిరేకిస్తున్నాం. తెలంగాణలోనూ ఎప్పటి నుండో దూదేకుల కులాలకు ఎప్పటి నుండో రిజర్వేషన్లు అమలు... మేం ఏనాడూ అభ్యంతర పెట్టలేదు. కానీ 12.5 శాతం జనాభా ఉన్న ముస్లిం జనాభాలో 8.8 శాతం మందిని బీసీల్లో కలుపుతామంటే ఎందుకు ఒప్పుకుంటాం?. నూటికి 88 మందికిపైగా ముస్లింలను బీసీల్లో కలిపి నిజమైన బీసీల పొట్టకొడతారా?. ముస్లింలందరినీ బీసీల్లో చేర్చి బిల్లు పంపితే ఎందుకు ఆమోదించాలి? 60 లక్షల మంది బీసీల జనాభా ఎట్లా తగ్గిందో సమాధానం చెప్పాలి. సమగ్ర కుటుంబ సర్వేలో బీసీ జనాభా 56 శాతం జనాభా ఉందని నాటి మంత్రులు కేటీఆర్, హరీష్ అసెంబ్లీలో చెబితే ఎందుకు అభ్యంతరం చెప్పలేదు?.

ఫోన్ ట్యాపింగ్ కేసుపై హైకోర్టులో పిటిషన్ వేసి సీబీఐ విచారణ జరిపించాలని కోరితే ప్రభుత్వం ఒప్పుకోని విషయం నిజం కాదా?. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరువాతే ప్రభాకర్ రావు, శ్రవణ్ విదేశాలకు పారిపోయారు.

మీరు వాళ్లను అరెస్ట్ చేయకుండా పారి పోయేలా చేసిందే కాంగ్రెస్. మీరు విదేశాలకు పంపిస్తే...మేం పట్టుకురావాలా? కేసీఆర్ చెబితేనే ఫోన్ ట్యాపింగ్ చేశామని పోలీసులు చెప్పిన తరువాత కూడా ఆయనకు కనీసం నోటీసు కూడా ఎందుకియ్యలే?.

కేసీఆర్ కుటుంబాన్ని టచ్ చేసే సాహసం కూడా చేయలేని అసమర్థులు మీరు. ఫాంహౌజ్ డ్రగ్స్ లో కేటీఆర్ ఉన్నాడని చెప్పింది రేవంత్ రెడ్డే కదా?. విద్యుత్ కొనుగోళ్ల అక్రమాలపై జస్టిస్ లోకూర్ కమిషన్ నివేదిక ఇచ్చి 3 నెలలైనా ఇంతవరకు ఎందుకు బయటపెట్టలేదు?. ఫార్ములా ఈ రేసు కేసులో కేటీఆర్ వల్లే ప్రభుత్వ సొమ్ము దుర్వినియోగమైందని సీఎం హోదాలో రేవంత్ రెడ్డే చెప్పారు.. ఎందుకు అరెస్ట్ చేయలేదు?

కాళేశ్వరం ప్రాజెక్టుపై ఏడాదిగా విచారణ కమిషన్ గడువును పొడిగిస్తున్నారే తప్ప కేసీఆర్ ను ఎందుకు విచారించలేదు?. మీరు విచారణ చేస్తూ కేంద్రం ఎందుకు పట్టుకురావడం లేదంటే ఏమనాలి?. మీకు దమ్ముంటే సీబీఐ విచారణ కోరండి... కేసును సీబీఐకి అప్పగించండి. దోషులందరినీ అరెస్ట్ చేసి బొక్కలో వేస్తాం.

యమునా, గంగా, సబర్మతి ప్రక్షాళనకు అతి తక్కువ ఖర్చుతో చేశారు. కాంగ్రెస్ అగ్రనేత అల్లుడి కోసం రూ.15 వేల కోట్ల ఖర్చయ్యే మూసీ ప్రక్షాళనను రూ.1.5 లక్షలకు పెంచి కమీషన్లు దొబ్బాలనుకుంటే కేంద్రం ఎందుకు సహకరించాలి?.

తెలంగాణ నుండి రూపాయి వెళితే 42 పైసలే కేంద్రం ఇస్తోంది... బీహార్, యూపీలకు ఎక్కువ ఇస్తున్నారని చెప్పడమేంది? వెనుకబాటు ఆధారంగా కేంద్రం ఆయా రాష్ట్రాలకు నిధులను పంపిణీ చేస్తున్న విషయం మీకు తెలియదా? తెలిసి ప్రాంతీయ విద్వేషాలు రెచ్చగొట్టాలను కుంటున్నారా? తెలంగాణ రెవిన్యూలో అత్యధిక షేర్ హైదరాబాద్ దే.... కానీ ఆదిలాబాద్, ములుగు వంటి వెనుకబడిన జిల్లాలకు అధిక నిధులను రాష్ట్ర ప్రభుత్వం ఖర్చు చేస్తోంది? అట్లని హైదరాబాద్ కు అన్యాయం చేసిందని అనుకోవాలా?.

యూపీఏ 10 ఏళ్ల పాలనలో 2.94 కోట్ల ఉద్యోగాలను మాత్రమే సృష్టించింది. మోదీ 10 పాలనలో 17 కోట్ల 19 లక్షల ఉద్యోగాలను సృష్టించింది నిజం కాదా?. రెండేళ్లలోనే రోజ్ గార్ మేళా పేరుతో 9 లక్షల 25 వేల కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేసింది నిజం కాదా?. ఏడాదిలో 2 లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తానన్నవ్...ఎటు పోయింది?. తెలంగాణ అభివృద్ధిలో కేంద్రం ఏం చేసింది? రాష్ట్రం ఏం చేసిందనే విషయంపై గ్రామాల వారీగా లెక్కలతో సహా చర్చకు సిద్ధం. మేం సవాల్ చేస్తే సీఎం తోకముడిచారు.

ఎమ్మెల్సీ ఎన్నికల క్రికెట్ మ్యాచ్ లో బీఆర్ఎస్ జట్టే లేదు... ఆ టీంకు సభ్యులే లేక మ్యాచ్ నుండి వైదొలగింది. వరి వేస్తే ఉరేనని కేసీఆర్ అంటే.... రైతు సంక్షేమ కమిషన్ ఛైర్మన్ కోదండరెడ్డి కూడా వరి వేయుద్దు... వేస్తే నష్టపోతారని రైతులను హెచ్చరిస్తున్నారు... మీకు, బీఆర్ఎస్ పాలనకు తేడా ఏముంది? ఈ ఏడాది పుష్కలంగా వర్షాలు పడ్డా నీటి కటకట ఎందుకొచ్చింది? మీ అసమర్థత, పొరుగు రాష్ట్రానికి నీటిని దోచిపెట్టడంవల్లే ఈ దుస్థితి వచ్చింది.

ప్రధాని మోదీని పెద్ద బీసీ, నన్ను చిన్న బీసీ అంటూ బీసీ సమాజాన్ని అవమానిస్తవా? మోదీ బీసీయే కాదని చెప్పిన ముఖ్యమంత్రే... ఇయాళ పెద్ద బీసీ అంటున్నారు. ఎమ్మెల్సీ ఎన్నికలకు వస్తుంటే...రూ.4 వేల నిరుద్యోగ భృతి, 2 లక్షల ఉద్యోగాల భర్తీ, ఉద్యోగులకు డీఏలు, జీపీఎఫ్ సొమ్ము, రిటైర్డ్ బెన్ ఫిట్స్, ఫీజు రీయంబర్స్ బకాయిలపై ప్రకటన చేస్తారని ఆశపడ్డ పట్టభద్రులు, ఉద్యోగులను నిరాశకు గురి చేసినవ్. ఉద్యోగులకు ప్రతినెలా జీతం ఇవ్వడం మీ బాధ్యత... వాళ్లు పనిచేస్తేనే జీతాలిస్తున్నవ్ కదా... ఏదో బిచ్చమేస్తున్నట్లు మాట్లాడతారా?. 6 గ్యారంటీలు సహా మేనిఫెస్టో హామీలన్నీ అమలు చేశారని భావిస్తే... ఆ పార్టీకే ఓటేయండి. మీ సమస్యలపై నిరంతరం పోరాడుతూ సర్కార్ మెడలు వంచేది బీజేపీయే అనుకుంటే మాకు మద్దతివ్వండి. మీకు ఏ కష్టమొచ్చినా బీజేపీ అండగా ఉంటుంది. ఫీజు రీయంబర్స్ మెంట్ బకాయిల ఇప్పించేలా మీతరపున కొట్లాడుతోంది బీజేపీయే.

కాంగ్రెస్‌కు ఎందుకు ఓటేయాలి? 14 నెలల్లో మీరు ఒరగబెట్టిందేమిటి? 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేయనందుకా? నిరుద్యోగ భృతి ఇవ్వనందుకా? మహిళలకు నెలనెలా రూ.2500లు ఇవ్వనందుకా? తులం బంగారం, స్కూటీ ఇవ్వనందుకా? రైతు భరోసా ఎగ్గొట్టినందుకా? 20 లక్షల మందికి రుణమాఫీ ఎగ్గొట్టినందుకా? విద్యార్థులకు 5 లక్షల భరోసా కార్డు ఇవ్వనందుకా? ఉద్యోగ, ఉపాధ్యాయులకు 5 డీఏలియ్యనందుకా? పెన్షన్ పైసలు ఇయ్యనందుకా? దాచుకున్న జీపీఎఫ్ పైసలను కూడా ఇయ్యనందుకా? ఆఖరికి రిటైర్డ్ మెంట్ బెన్ ఫిట్స్ ఇవ్వకుండా ఉద్యోగులను రోడ్డున పడేస్తున్నందుకు మీకు ఓటేయాలా? బీజేపీకి ఓటేస్తే ప్రతిరోజు మీ పక్షాన కొట్లాడతాం... ప్రభుత్వ మెడలు వంచి మీ సమస్యలను పరిష్కరించేలా చేస్తాం.

నన్ను రాష్ట్ర అధ్యక్ష పదవి నుండి తప్పించి బీసీలకు అన్యాయం చేశారనడం అబద్ధం.బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా, కేంద్ర మంత్రిగా ప్రమోషన్ ఇచ్చింది. కాంగ్రెస్ పాలన బాగుందని విర్రవీగుతున్న సీఎంకు సవాల్ చేస్తున్నా...మీ 14 నెలల పాలనపై ఎమ్మెల్సీ ఎన్నికలే రెఫరెండంగా తీసుకుందామా?

4

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ ‖ బుధవారం 26, ఫిబ్రవరి 2025 ‖

# శివుడిని ఆవుపాలతో అభిషేకిస్తే సర్వసుఖాలు



ఆవుపాలు.. శివుడిని ఈ రోజున ఆవుపాలతో అభిషేకిస్తే.. వారు సర్వ సుఖాలు అనుభవించువారవుతారని శాస్త్రం చెప్తోంది.

ఆవు పెరుగు.. స్వచ్ఛమైన ఆవుపెరుగునను శివుడి అభిషేకంలో వాడితే వారు పరిపూర్ణ ఆరోగ్యవంతులుగా మారతారు. బలం చేకూరుతుంది.

ఆవు నెయ్యి.. ఆవునెయ్యితో అభిషేకించిన వారు ఐశ్వర్యాభివృద్ధితో తులతూగుతారు.

చెరకు రసం.. జీవితం దుఃఖమయంగా మారి ఎటు చూసినా అవమానాలే ఎదురవుతున్నాయా.. మీరు శివుడిని చెరకు రసంతో అభిషేకించండి.

తేనె.. తేనెతో చేసే అభిషేకం మీలో తేజస్సును పెంచుతుంది.

భస్మజలం.. భస్మాన్ని ఒంటికి రాసుకుని తిరిగే పరమశివుడిని అదే భస్మ జలాలతో అభిషేకిస్తే ఎంతటి పాపాలైనా నశిస్తాయి.

సుగంధోదకం.. పుత్రుల కోసం ఎదరుచూస్తున్నావారు ఇలా అభిషేకిస్తే వారింట త్వరలోనే శుభవార్త వింటారని చెప్తారు.

పుష్పోదకం.. భూమి కొనుగోలు, స్థిరాస్తి కొనుగోలు వంటివి కోరుకునే వారు.. పుష్పాలతో శివుడిని అభిషేకించాలి.

బిల్వజలం.. భోగభాగ్యాలు కలిగించే ఏకైక అభిషేకం బిల్వ ఆకుల నీటితో చేసేది.

నువ్వుల నూనె.. అపమృత్యు దోషాలు లేకుండా చేసేది నువ్వుల నూనెతో చేసే శివాభిషేకం.

రుద్రాక్షోదకం.. ఐశ్వర్యం పెరగాలని కోరుకునే వారు రుద్రాక్షలతో శివుడిని పూజించాలి.

సువర్ణజలం.. దరిద్రాలన్నీ తరిమికొట్టే శక్తి సువర్ణ జలానికి ఉంది.

అన్నాభిషేకం.. అన్నంతో స్వామివారిని అభిషేకిస్తే సుఖ జీవనం ప్రాప్తిస్తుంది.

ద్రాక్షరసం.. సకల కార్యాల్లోనూ విజయం సాధించాలనుకునే వారు ద్రాక్షరసంతో అభిషేకం చేయాలి.

నారికేళ జలం.. సర్వ సంపదలు వృద్ధి చెందాలని కోరుకునేవారు నారికేళ జలంతో స్వామివారిని అభిషేకించాలి.

ఖర్జూర రసం.. శత్రుపీడతో బాధపడేవారు శివుడికి ఖర్జూర రసంతో అభిషేకం చేస్తే ఈ భయాల నుంచి విముక్తులవుతారు.

గరిక జలం.. గరిక జలంతో శివుడిని అభిషేకిస్తే ఆర్థిక అభివృద్ధి పొందుతారు.

ధవళోదకమ్.. శివ సాన్నిధ్యం పొందాలనుకునే వారు ఇలా అభిషేకించండి.

గందోదకమ్.. సర్వ సమఈద్, సంపదలను ప్రాప్తింపజేసుకునేందుకు గందోదకమ్ తో అభిషేకించండి.

కస్తూరి జలం.. చక్రవర్తిత్వం, రాజసం కలుగజేసేది కస్తూరి జలంతో శివుడికి చేసే అభిషేకం.

నేరేడు పండ్ల రసం.. వైరాగ్యం కలుగుతుంది.

నవరత్న జలం.. సొంతింటి కళ నెరవేరుతుంది.


మామిడిపండు రసం.. దీర్ఘకాలిక వ్యాధులు నయమవుతాయి.

పసుపు, కుంకుమ.. ఇంట్లో శుభకార్యాలు నెరవేరుతాయి.

విభూది.. కోటి రెట్ల ఫలితం ఉంటుంది.

# వీడు డాక్టరా?.. రేపిస్టా?

- 299 మంది రోగులపై వైద్యుడి అత్యాచారం
- వీరిలో ఎక్కువ మంది చిన్నారులే
- 74 ఏళ్ల జోయెల్ లి స్కార్నెక్ అఘాయిత్యాలకు ఉరే సరంటున్న ఫ్రాన్స్ జనం



పవిత్రమైన వైద్య వృత్తిలో ఉన్న ఓ వైద్యుడు విచక్షణ మరిచి క్రూరంగా ప్రవర్తించాడు. తన వద్దకు వచ్చే రోగులకు వైద్యం చేసి నయం చేయవలసింది పోయి వారిపై అకృత్యాలకు ఒడి కట్టాడు. అలా మూడు దశాబ్దాల పాటు తన సర్వీసులో ఏకంగా 299 మంది రోగులపై అత్యాచారానికి పాల్పడ్డాడు. వీరిలో ఎక్కువ మంది చిన్నారులే కావటం మరింత విచారకరం. ఫ్రాన్స్ దేశంలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఈ అత్యంత దారుణమైన ఘటనపై పూర్తి వివరాలు ఈ విధంగా ఉన్నాయి. ఫ్రాన్స్‌లోని బ్రిటానీ అనే ప్రాంతంలో 74 ఏళ్ల జోయెల్ లి స్కార్నెక్ అనే వైద్యుడు గతంలో ఓ ఆసుపత్రిలో సర్జన్ గా పని చేసేవాడు. 1989 నుంచి 2014 మధ్య అతడి వద్దకు వచ్చే రోగు లపై లైంగిక దాడి చేశాడు. వారు మత్తులో ఉండగా ఈ దారుణానికి పాల్పడేవాడు.

అయితే జోయెల్ నిజస్వరూపం మాత్రం 2017లో బయటపడింది. తన పొరుగింట్లో ఉంటే ఆరేళ్ల చిన్నారిపై నింది తుడు అసభ్యంగా ప్రవర్తించటంతో కేసు నమోదైంది. ఈ కేసు దర్యాప్తులో భాగం గా పోలీసులు నిందితుడు జోయెల్ ఇంటిని తనిఖీ చేయగా విస్తుపోయే నిజాలు బయటపడ్డాయి. తన ఇంట్లో ఏకంగా 3 లక్షలకు పైగా ఫొటోలు, 650లకు పైగా అశ్లీల వీడియోలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. మరో షాకింగ్ విషయమే మిటంటే.. చిన్నారులు, జంతువులకు ఎక్కువగా ఆకర్షితుడై శృంగార కార్యక లాపాలు నెరుపుతున్నట్లు నిందితుడి డైరీలో రాసుకున్నాడు. అంతేకాదు, ఎవరెవరిపై ఎలా లైంగిక దాడి జరిపాడో వంటి విషయాలను ఎప్పటి కప్పుడు నోట్ చేసుకోవడా న్ని గుర్తించి పోలీసు అధికారులు సైతం నిర్ఘాంతపోయారు. నాలుగు నెలలుగా ఈ కేసు విచారణ ముమ్మరం చేశారు. తాజాగా అతడు కోర్టులో నేరాన్ని అంగీకరించాడు 1989 నుంచి 2014 మధ్య 158 మంది అబ్బాయిలు 141 మంది అమ్మాయిలపై అతను అత్యాచారానికి పాల్పడినట్లు న్యాయస్థానంలో తెలిపారు.

వీరిలో అత్యధికులు చిన్నారులేనని పేర్కొన్నాడు నేను చాలా ఘోరమైన పనులు చేశా నా చర్యలకు పూర్తి బాధ్యత వహిస్తున్న అని జోయల్ కోర్టుకు తెలిపారు. దీనిపై రేపు విచారణ కొనసాగనుంది, ఒకవేళ అతడు దోషిగా తేలితే జోయల్ చనిపోయే వరకు కఠిన కారాగార శిక్ష పడే అవకాశం ఉంది.

# ఇద్దరు నిరుపేద ఇంజనీరింగ్ విద్యార్థినిలకు లాప్టాప్‌లు అందజేసిన సత్యం వాసంశెట్టి ఫౌండేషన్

- పేదరికం కారణంగా ఏ ఒక్క విద్యార్థి చదువు ఆగకూడదు
- ఇదే మా ఫౌండేషన్ ఆశయం..లక్ష్యం



**రామచంద్రపురం:** రామచంద్రపురంలోని "సత్యం వాసంశెట్టి ఫౌండే షన్" ద్వారా సామాజిక సేవా కార్యక్రమాలు విస్తృతం చేస్తున్నారు. ఈ సేవా కార్యక్రమాల్లో భాగంగా మంగళవారం రామచంద్రపురంకు చెందిన ఇద్దరునిరుపేద ఇంజనీరింగ్ విద్యార్థినిలు గోడి మౌనిక, ఆరంగి మల్లేశ్వరి, సౌమ్య(సిస్టర్స్)లకు రూ. 1.90 లక్షలు విలువచేసే రెండు లాప్టాప్ లను సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్ వాసంశెట్టి సత్యం ఉచితంగా అందజేశారు. ఇంజనీరింగ్ విద్యార్థులకు లాప్టాప్ చాలా అవసరమని, ఆర్థిక స్తోమత లేని నిరుపేద కుటుంబాలకు చెందిన ఇద్దరు విద్యార్థినులకు ఇంజనీరింగ్ ఉన్నత విద్య కోసం ఈ లాప్టాప్ లు అందజేయడం జరిగిందని చెప్పారు. చదువును మించిన ఆస్తి మరొకటి లేదని, ప్రతి ఒక్కరు చదువుకుని ఉన్నతంగా స్థిరపడాలనేది తమ లక్ష్యం అన్నారు. పేద కుటుంబంలో పుట్టి, ఆర్థిక స్తోమత లేక, ఉన్నత చదువులు చదవలేక మధ్యలో చదువు ఆపేసి ముందుకు వెళ్లలేని విద్యార్థులకు తమ ఫౌండేషన్ ద్వారా సేవా కార్యక్రమాలు అందిస్తున్నా మన్నారు. పేదరికం కారణంగా ఏ విద్యార్థి చదువు ఆగకూడదనే తన కుమారుని ఉన్నత ఆశయం మేరకు సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ స్థాపించి సేవా కార్యక్రమాలు చేపట్టినట్టు తెలిపారు. ఇటీవల తమ ఫౌండేషన్ ద్వారా చేపట్టిన మెగా సాఫ్ట్ వేర్ జాబ్ మేళా ద్వారా 28 మంది నిరుద్యోగులకు ప్రముఖ ఐటీ కంపెనీలో ఉద్యోగ అవకాశాలు కల్పించామని సంతృప్తి వ్యక్తం చేశారు. సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ ద్వారా నిరుపేదలైన కొంతమంది విద్యార్థులను దత్తత తీసుకుని చదివిస్తున్నట్టు ఈ సందర్భంగా వెల్లడించారు. పేదరికంలో ఉన్న తమకు లాప్టాప్ లు అందించిన సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్ వాసంశెట్టి సత్యం గారికి ఇరువురు విద్యార్థినిలు మౌనిక, మల్లేశ్వరిలు కృతజ్ఞతలు తెలియజేశారు.




జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || బుధవారం 26, ఫిబ్రవరి 2025

## వీసీలపై రాజీనామాల ఒత్తిడి నిజం.. ఇదిగో సాక్ష్యం!

◆ అధికారుల లేఖ విడుదల చేసిన వైసీపీ

వీసీలను రాజీనామా చేయాలంటూ విద్యాశాఖ ఒత్తిడి చేసిన మాట నిజమేనని వాదించిన వైసీపీ.. ఆ మేరకు ఉన్నత విద్యాశాఖ అధికారి రాసిన లేఖను మీడియాకు విడుదల చేసింది.

వైసీపీ ప్రకటన పూర్తి పాఠమిదీ.. నారా లోకేష్ ఆదేశాలతో ఛైర్మన్ స్వయంగా వీసీలను పిలిచి రాజీనామా చేయాలని ఆదేశించారు. ఈ మేరకు ఒక వీసీ తన రాజీనామా లేఖలో మంత్రి లోకేష్ బెదిరించినట్లు స్పష్టంగా రాశారు. దాంతో వీసీలపై రాజీనామా చేయాలంటూ ఎందుకు ఒత్తిడి తెస్తున్నారని శాసన మండలిలో వైయస్ఆర్‌సీపీ ప్రశ్నించగా.. అడ్డంగా దొరికిపోవడంతో


VIKRAMA SIMHAPURI UNIVERSITY
Prof. G.M. Sundaravalli
VICE-CHANCELLOR
CamScanner

వైస్ ఛాన్సలర్లు గవర్నర్ అధికారం కిందకు వస్తారని మంత్రి నారా లోకేష్ మొదట బుకాయించారు.

కానీ.. వీసీలను బెదిరించినట్లు ఆధారాలు చూపితే విచారణకు ఆదేశిస్తామన్నాడు. మీరే బెదిరించి.. మీరే విచారణ జరిపితే నిజాలు వాస్తవాలు బయటికి వస్తాయా? అని ప్రశ్నిస్తే మౌనమే నారా లోకేష్ సమాధానం అయ్యింది. ఇదిగో ఇప్పుడు నారా లోకేష్ ఒత్తిడితోనే రాజీనామా చేసినట్లు ఆధారాలను బయటపెడుతున్నాం. ఏమాత్రం నిజాయతీ ఉన్నా నారా లోకేష్ ఆ వీసీల రాజీనామాపై న్యాయబద్ధంగా విచారణ చేయించాలి లేదా నైతిక బాధ్యత వహిస్తూ నారా లోకేష్ రాజీనామా చేయాలి. అప్పుడే వాస్తవాలు బయటికి వస్తాయి.. న్యాయం గెలుస్తుంది.



## ఎస్ఎల్‌బీసీ సొరంగ ప్రమాదంపై జ్యుడిషియల్ కమిషన్ ఏర్పాటు చేయాలి

● భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్

హైదరాబాద్: ఒకవైపు సహాయక చర్యలను మరింత వేగవంతంగా కొనసాగిస్తూనే జరిగిన ప్రమాదం పైన అందుకు బాధ్యులైన వారి పైన విచారణ చేపట్టాలి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో ప్రాజెక్టుల్లో వరుసగా ప్రమాదాలు జరుగుతున్నాయి. తాజా ఎస్ఎల్‌బీసీ సొరంగ ప్రమాదం వల్ల ప్రభుత్వానికి వందల కోట్ల రూపాయల ఆర్థిక నష్టం జరిగింది.

ఇంతకుముందు సుంకిశాల, పెద్దవాగు ప్రమాదాలు జరిగినప్పుడు కూడా ప్రభుత్వం ఎలాంటి దర్యాప్తు చేయలేదు, బాధ్యులపై ఎలాంటి చర్యలు తీసుకోలేదు. ఈ ప్రమాదాలపై హైకోర్టు న్యాయమూర్తి ఆధ్వర్యంలో న్యాయ కమిషన్‌ను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఏర్పాటు చేయాలి. గతంలో ఇదే కాంగ్రెస్ పార్టీ నేతలు, ముఖ్యమంత్రి సహా, అనేక అంశాలపై న్యాయ కమిషన్‌ల ఏర్పాటు కోసం డిమాండ్ చేశారు.రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా అనేక న్యాయ కమిషన్‌లు ఏర్పాటు చేశారు. తాజా ప్రమాదాలపై న్యాయ కమిషన్‌ను వెంటనే ఏర్పాటు చేయాలని మేము మా పార్టీ తరఫున, ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాము. కేంద్ర ప్రభుత్వ సహాయంతో ఆర్మీ మరియు ఇతర సంస్థల సహాయంతో ఎస్ ఎల్ బి సి టన్నల్ ప్రమాదంలో చిక్కుకున్న వారిని వెంటనే వెనక్కి తీసుకువచ్చేలా ప్రభుత్వం మరింతగా కృషి చేయాలి.

## సిరిసిల్ల కలెక్టర్ అధికార దర్పంతో ప్రజలకు ఇబ్బందులు

● సిరిసిల్ల కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పై సీఎస్ శాంతి కుమారి కి ఫిర్యాదు చేసిన బీఆర్ఎస్ ఎమ్మెల్సీ మధుసూదనాచారి,ఎంఎల్‌ఏ వివేకానంద, ఎంఎల్‌ఏ సజయ్ కుమార్

హైదరాబాద్: సిరిసిల్లలో కేటీఆర్‌పై అభిమానంతో ఓ అభిమాని టీ షాప్ నిర్వహిస్తున్నారు. ట్రేడ్ లైసెన్స్ లేదని షాప్ క్లోజ్ చేయడమే కాకుండా, వ్యక్తిగతంగా ఆ వ్యక్తిని ఇబ్బందుల గురిచేస్తున్నారు. సిరిసిల్ల కలెక్టర్ అధికార దర్పంతో ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారు. అధికారం దుర్వినియోగం చేసి ప్రజల్ని భయపెడుతున్నారు.



సిరిసిల్ల కలెక్టర్ తీరుపై సి ఎస్ కు ఫిర్యాదు చేశాం. ఎటువంటి నోటీసు ఇవ్వకుండా మిల్క్ సెంటర్ ని క్లోజ్ చేశారు. బీఆర్ఎస్ కు అనుకూలంగా ఉన్న వారినీ అనవసరంగా ఇబ్బంది పెడుతున్నారు. రాష్ట్ర పాలన పాలన ఏ విధంగా ఉందో సీఎం మాటలను బట్టి అర్థమవుతుంది. ఒక పైరవీ చేయమని అంటే.. నాలుగు పైరవీలు చేస్తున్నారని సీఎం అన్నారు. పాలన పై పట్టు ఎలా ఉందో సీఎం మాటలో కనిపిస్తుంది. అధికారులు రాజ్యాంగాన్ని తుంగలో తొక్కుతూ పని చేస్తు న్నారు. టీ షాప్ యజమానిని ఇప్పుడు ఇబ్బంది పెట్టారు. ఇలా మొదటి సారి కాదు. కొంత మంది అధికారులు బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలను ఇబ్బంది పెట్టే పనిలో ఉన్నారు. కొందరు ఐపీఎస్‌లు కేటీఆర్,హరీష్ రావుల పేర్లు చెప్పాలని అని ఇబ్బంది పెడుతున్నారు. రాష్ట్రంలో అధికారుల పనితీరుపై సీఎస్‌కు లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశాం. కొంత మంది అధికారులు కాంగ్రెస్‌కు తొత్తు లాగా పనిచేస్తున్నారు. చర్యలు తీసుకొని నియంత్రించాలి లేకపోతే బీఆర్ఎస్ పార్టీ నుండి ఆందోళన చేస్తాం.

## తిరుమలలో బాలుని మృతికి టీటీడీనే కారణం

● వెంటనే టిటిడి ప్రక్షాళన చేయకపోతే ఉద్యమం తప్పదు
● తిరుమల అపవిత్రతతోనే వరుస దుస్సంఘటనలు
● తిరుమలలో బాలుడి మరణం పట్ల రామచంద్ర యాదవ్ ఆగ్రహం

విజయవాడ, మహానాడు:



రాష్ట్ర ప్రభుత్వానికి తిరుమల పరిరక్షణ పట్ల బాధ్యత లేదని, అత్యంత పవిత్రక్షేత్రమైన తిరుమలను ప్రభుత్వము టిటిడి పాలకులు నిర్లక్ష్యం చేయడం వల్లనే వరుస అపరాధాలు జరుగుతున్నాయని భారత చైతన్య యువజన పార్టీ అధ్యక్షుడు బోడె రామచంద్ర యాదవ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. తిరుమల తరిగొండ వెంగమాంబ అన్నదాన సత్రం లో శనివారం సాయంత్రం జరిగిన ప్రమాదంలో బాలుడి మృతి పట్ల ఆయన తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా ఆయన ప్రభుత్వానికి, టిటిడికు బీసీవై పార్టీ తరఫున హెచ్చరిక జారీ చేశారు. బెంగళూరుకు చెందిన 15 ఏళ్ల మంజునాథ్ అనే బాలుడు తోక్కిసలాటలో కిందపడి మరణించగా ఈ విషయాన్ని దాచిపెట్టి టిటిడి మరియు ప్రభుత్వం మరో తప్పిదం చేశారని, ఇది క్షమించరాన్ని నేరమని మండిపడ్డారు. తిరుమల తిరుపతి దేవస్థానం పరిరక్షణ పట్ల ప్రభుత్వ తీవ్ర నిర్లక్ష్యానికి ఇది పరాకాష్ట అన్నారు. తిరుమల అపవిత్రం చెందిన కారణంగానే దుస్సంఘటనలు చోటు చేసుకుంటున్నాయని తెలుసుకొని ఇప్పటికైనా కళ్లు తెరిచి ఈ అపశృతుల నేపథ్యంలో వెంటనే తిరుమల తిరుపతి పరిరక్షణకు పాటుపడక పోగా, దారుణ నిర్లక్ష్యాలతో వ్యవహరిస్తూ వెంకన్న భక్తుల మరణాలకు కారణమవుతున్న, తిరుమల తిరుపతి దేవస్థానం పాలకవర్గాన్ని తొలగిస్తూ తక్షణ ప్రక్షాళన చేపట్టాలని డిమాండ్ చేశారు. టీటీడీ పాలక వర్గాన్ని ప్రక్షాళన చేయలేని పక్షంలో ప్రభుత్వానికి బుద్ధి వచ్చేలా తక్షణం ఉద్యమం ప్రారంభిస్తామని ఆయన హెచ్చరించారు.

## UTS మొబైల్ అప్‌లో ఆర్-వాలెట్ ద్వారా రైల్వే టిక్కెట్లను కొనుగోలు చేయండి

◆ 3 % క్యాష్ బ్యాక్ పొందండి

UTS మొబైల్ యాప్ ద్వారా రిజర్వ్ చేయని టిక్కెట్ల కొనుగోలును ప్రోత్సహించడానికి క్యాష్‌బ్యాక్ సౌకర్యాన్ని పరిచయం చేస్తున్న దక్షిణ మధ్య రైల్వే వినియోగదారునికి అనుకూలమైన మరియు డిజిటల్ పద్ధతులను ప్రవేశపెట్టడంలో దక్షిణ మధ్య రైల్వే ఎల్లప్పుడూ ముందంజలో ఉంది.

2016 లో హైదరాబాద్ జంట నగరాల్లోని 26 సబర్బన్ స్టేషన్లలో జోన్ UTS మొబైల్ అప్లికేషన్‌ను ప్రవేశపెట్టింది. తరువాత, జూలై, 2018 నుండి ఈ రైల్వేలోని అన్ని UTS స్టేషన్లను కవర్ చేస్తూ ప్లాట్‌ఫామ్, ప్రయాణ మరియు సీజన్ టిక్కెట్ల బుకింగ్ కోసం అన్ని నాన్-సబర్బన్ స్టేషన్లకు ఈ సౌకర్యం విస్తరించబడింది. రిజర్వ్ చేయని ప్రయాణీకులకు మరింత సౌకర్యాన్ని కల్పించేందుకు వీలుగా, భారతీయ రైల్వేల అంతటా అన్ని గమ్యస్థానాలకు పేపర్‌లెస్ టికెటింగ్ బుకింగ్ ప్రారంభించబడింది.

ఆధునిక టికెటింగ్ వ్యవస్థలో UTS యాప్ ఒక పెద్ద ముందడుగు మరియు భారతీయ రైల్వేలలో రిజర్వ్ చేయని టిక్కెట్లపై ప్రయాణించేవారికి ఇదొక వరమని చెప్పవచ్చు. డిజిటల్ ఇండియా విధానానికి అనుగుణంగా, ఈ యాప్ నగదు రహిత లావాదేవీలను అనుమతిస్తుంది మరియు ప్రయాణీకులు %R-Wallet, Paytm, PhonePe, Googlepay, UPI యాప్‌లు లేదా ఇంటర్నెట్ బ్యాంకింగ్ వంటి వివిధ డిజిటల్ మోడ్‌ల ద్వారా చెల్లింపు చేయవచ్చు.

R-Wallet UTS యాప్‌లో అందుబాటులో ఉంటుంది, దీనిలో మొత్తాన్ని రూ. 20,000 పరిమితి వరకు డిపాజిట్ చేయవచ్చు. యాప్ ద్వారా టికెట్ కొనుగోలును ప్రోత్సహించడానికి R-Wallet ద్వారా కొనుగోలు చేసిన టిక్కెట్లపై 3% క్యాష్‌బ్యాక్ ఇవ్వబడు




తోంది.

UTS యాప్ ప్రవేశపెట్టిన తేదీ నుండి, ఈ యాప్ రైలు వినియోగదారుల నుండి సానుకూల స్పందనను పొందుతోంది మరియు ఈ యాప్‌ను ఉపయోగించే ప్రయాణీకుల సంఖ్య ఎల్లప్పుడూ ప్రోత్సాహకరంగా ఉంది. మొబైల్ యాప్ ద్వారా బుక్ చేసుకున్న అన్‌రిజర్వ్‌డ్ టిక్కెట్ల వాటా క్రమంగా పెరుగుతోంది. 2023 - 24లో ఏప్రిల్ నుండి జనవరి వరకు UTS మొబైల్ యాప్ ద్వారా టికెట్ సౌకర్యాన్నీ పొందిన సగటు ప్రయాణీకులు ఒక రోజులో 83,510 కాగా, ప్రస్తుత ఆర్థిక సంవత్సరం 2024-25లో రోజుకు సగటు ప్రయాణీకుల సంఖ్య 93,487. ఇది టిక్కెట్ల కొనుగోలు కోసం UTS యాప్ వినియోగంలో 12% పెరుగుదల సూచిస్తుంది

జనరల్ టిక్కెట్ల కొనుగోలుకు మొదట్లో విధించిన దూర పరిమితులను సడలించారు మరియు రైలు వినియోగదారులు ఏ ప్రదేశం నుండైనా టిక్కెట్లను కొనుగోలు చేయగలుగుతున్నారు. వాస్తవంగా చెప్పాలంటే, ప్రయాణీకులు తమ ఇంటి నుండే తమ టిక్కెట్లను (జర్నీ/ప్లాట్‌ఫామ్ టిక్కెట్లు రెండూ) బుక్ చేసుకోవచ్చు మరియు రిజర్వ్ చేయని టిక్కెట్లను కొనుగోలు చేయడానికి పొడవైన క్యూలలో నిలబడకుండా రైలు ఎక్కవచ్చు.

ఆండ్రాయిడ్, ఐఓఎస్ మరియు విండోస్ వెర్షన్ల ఆపరేటింగ్ సిస్టమ్ ఉన్న వ్యక్తులు యాప్‌ను ఉచితంగా డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. యుటిఎస్ యాప్ యూజర్ ఫ్రెండ్లీ మరియు మల్టీ లాంగ్వేజ్ సపోర్ట్, క్యాష్‌లెస్ లావాదేవీలు మరియు హెల్ప్ ట్యాబ్ వంటి వివిధ కీలక లక్షణాలను కలిగి ఉంటుంది, ఇది యాప్‌ను ఎలా ఉపయోగించాలో దశల వారీ మార్గదర్శిని, హెల్ప్‌లైన్ నంబర్లు మరియు తరచుగా అడిగే ప్రశ్నలతో సహా వివిధ రకాల కస్టమర్ల కు సహాయం అందిస్తుంది.

## అసెంబ్లీలో సీఎం చంద్రబాబు పచ్చి అబద్ధాలు

◆ 4 లక్షల ఉద్యోగాలు ఇచ్చేశామని ఎలా చెబుతారు?
◆ ఇంగ్లీష్‌లో ఒక రకంగా, తెలుగులో ఒక రకంగా ఉద్యోగాల గురించి రాస్తారా?
◆ కొత్త ప్రాజెక్టులకు మొబిలైజేషన్ అడ్వాన్స్‌ల పేరుతో జరుగుతున్న దందాపై విచారణ జరిపించాలి
◆ రూ.15 వేల కోట్లు విద్యుత్ ఛార్జీల భారం
◆ కాకినాడ క్యాంప్ ఆఫీస్‌లో మీడియాతో మాట్లాడిన వైయస్సార్‌సీపీ ఉత్తరాంధ్ర రీజినల్ కోఆర్డినేటర్, మాజీ మంత్రి కురసాల కన్నబాబు

కాకినాడ: శాసనసభలో గవర్నర్ ప్రసంగంపై ధన్యవాదాలు తెలిపే సందర్భంలోనూ సీఎం చంద్రబాబు పచ్చి అబద్దాలు చెప్పారని వైయస్సార్‌సీపీ ఉత్తరాంధ్ర రీజినల్ కోఆర్డినేటర్, మాజీ మంత్రి కురసాల కన్నబాబు ఆక్షేపించారు. అసెంబ్లీలో చంద్రబాబు తమ గొప్పలు తాము చెప్పుకోవడానికే పరిమితమయ్యారని ఆయన మండిపడ్డారు. అయిదేళ్ళ పాలనలో హామీల అమలు గురించి కాకుండా, విజన్-2047 లక్ష్యాల సాధన గురించి మాట్లాడుతూ ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేశారని గుర్తు చేశారు

తమ పార్టీ గవర్నర్‌ను గౌరవించలేదనడం సరికాదని స్పష్టం చేశారు. సభలో వైయస్సార్‌సీపీ హుందాగా ప్రవర్తించిందని తేల్చి చెప్పారు. ఇక సభా మర్యాదల గురించి చంద్రబాబు మాట్లాడడం, దెయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉందని అన్నారు. ఎన్టీఆర్‌ను దింపేసిన సందర్భంలో శాసనసభలో అప్పటికీ సభానాయకుడుగా ఉన్న ఎన్టీ రామారావుకు కనీసం మైక్ కూడా ఇవ్వలేదు. అటువంటి చంద్రబాబు నేడు సభామర్యాదల గురించి మాట్లాడుతున్నారు. 2009-14 మధ్య ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభలో ఆనాటి టీడీపీ ఎమ్మెల్యే రేవంత్‌రెడ్డి శాసనసభలో మైక్‌లు విరిచి, పేపర్లను చింపి అప్పటి గవర్నర్ నరసింహన్ మీదికి విసిరేశారు. గత ప్రభుత్వంలో గవర్నర్ హరిచందన్ ప్రసంగాన్ని టీడీపీ ఎమ్మెల్యేలు ఏ విధంగా అడ్డుకున్నారు, ఆయనను గేలిచేస్తూ, ఎలా కించపర్చారో ప్రజలు మరిచిపోలేదు. ప్లకార్డులు ప్రదర్శించడం, పేపర్లు చించి ముఖాన విసిరేయడం, సభలో విజిల్స్ వేయడం చేశారు. అలాంటి వారు ఇప్పుడు వైయస్సార్‌సీపీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉంది.



రాష్ట్రంలో ఆర్థిక వ్యవస్థ నిర్వీర్యమై పోయిందంటూ విష ప్రచారం చేస్తున్నారు. మొదట్లో వైయస్ఆర్‌సీపీ ప్రభుత్వం రూ.14 లక్షల కోట్ల అప్పు చేసిందని ప్రచారం చేశారు. ఆ తర్వాత రూ.12 లక్షల కోట్లు అని ఒకసారి, మళ్ళీ రూ.10 లక్షల కోట్లు అని మరోసారి అన్నారు. ఇప్పుడు రూ.9.74 లక్షల కోట్లు అని అంటున్నారు. గత ఓట్ ఆన్ ఎకౌంట్ బడ్జెట్‌లో అప్పటికి రాష్ట్ర అప్పును రూ.6.46 లక్షల కోట్లుగా చూపారు. అంటే ఎక్కడ రూ.14 లక్షల కోట్లు? ఎక్కడ రూ.6.46 లక్షల కోట్లు? తొమ్మిది నెలల కాలంలో చంద్రబాబు రూ.1.19 లక్షల కోట్లు అప్పు చేశారు. ఏ ఒక్క పథకం అయినా అమలు చేశారా? మరి ఆ డబ్బంతా ఏమైంది? చంద్రబాబు ఎన్నికలకు ముందు 143 హామీలు ఇచ్చారు. వాటిలో ఎన్ని అమలు చేశారు?

రామాయపట్నం పోర్టు మా హయాంలో దాదాపుగా పూర్తైంది. ఇవికాక మచిలీపట్నం, మూలపేట పోర్టులు పనులు శర వేగంగా నడిచాయి. కాకినాడలో మరో ప్రైవేటు పోర్టు నిర్మాణం పూర్తవుతోంది. వీటితో పాటు మరో 11 ఫిషింగ్ హార్బర్‌లు మా హయాంలో వచ్చాయి. వీటిని చంద్రబాబు తనఖాతాలో వేసుకుంటున్నాడు. మరోవైపు వైయస్ఆర్‌సీపీ హయాంలో నిర్మించిన పోర్ట్‌లు, ఫిషింగ్ హార్బర్లను, కొత్త మెడికల్ కాలేజీలను ప్రైవేటుపరం చేసేందుకు ప్రయత్నిస్తున్నారు. మా ప్రభుత్వ హయంలో ఒప్పందం చేసుకున్న ఎన్టీపీసీ ప్రాజెక్టు కూడా తన వల్లే అని చంద్రబాబు చెబుతున్నారు. ఈప్రాజెక్టు రావడానికి కారణం జగన్. కొత్త తరహా ఇంధన వనరులు తయారీపై ఆయనకున్న దార్శినికతకు నిదర్శనం ఇది. మా హయాంలోనే అనకాపల్లి జిల్లా నక్కపల్లి వద్ద భూములు ఇచ్చాం. దీంతోపాటు రామాయపట్నం వద్ద బీపీసీఎస్ ప్రాజెక్టుకూడా మా నాయకుడి వల్లే వచ్చింది. వారికి అవసరమైన భూములను మేం దగ్గరుండి చూపించి, రాష్ట్రానికి ఆ ప్రాజెక్టును తీసుకు వచ్చాం. అన్ని రకాలుగా క్లియర్‌చేసిన ఈ ప్రాజెక్టులు ఇప్పుడు తనవల్లే అంటున్నాడు చంద్రబాబు. ఒకరి కష్టాన్ని దోచేయడం ఆయనకు అలవాటు. హైదరాబాద్ రింగు రోడ్డు వ్యవహారంలోనైనా, శంషాబాద్ విమానాశ్రయం వ్యవహారంలోనైనా ఆయన తీరు ఇంతే. ఏకంగా నాలుగు లక్షల ఉద్యోగాలు కల్పించినట్లు చెప్పించారు. దీనిపై శాసనమండలిలో వైయస్సార్‌సీపీ సభ్యురాలు వరుదు కళ్యాణి ప్రశ్నిస్తే, మంత్రి నారా లోకేష్ స్పందిస్తూ గవర్నర్ ప్రసంగం ఇంగ్లీష్ వెర్షన్ చదవాలని బాధ్యతారహితంగా సమాధానం చెప్పారు. అంటే ఇంగ్లీష్‌లో ఒక రకంగా, తెలుగులో ఒక రకంగా ఉద్యోగాల గురించి రాస్తారా?.

మండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ రాష్ట్రంలో వైస్ ఛాన్సలర్లను బెదిరించి రాజీనామాలు చేయించారని ప్రశ్నిస్తే దీనిపై సమాధానం లేదు. రాత్రికి రాత్రి రాజీనామాలు చేయాలని బెదిరించినట్లు గవర్నర్‌కు సమర్పించిన రాజీనామా పత్రంలో ఒక వీసీ పేర్కొన్న విషయం వాస్తవం కాదా?

తాజాగా గ్రూప్-2 నిరుద్యోగులతో పాటు, పెన్షనర్లను, ఆడబిడ్డ నిధి ఇవ్వకుండా మహిళలను మోసం చేశారు. 50 ఏళ్ళకే పెన్షన్లు, అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం.. వీటిలో ఏ ఒక్క పథకం అమలు చేయడం లేదు. ఆరోగ్యశ్రీని నిర్వీర్యం చేశారు. మద్యం బాటిళ్ళపై పది రూపాయల చొప్పున పెంచారు. ఏకంగా రూ.15 వేల కోట్లు విద్యుత్ ఛార్జీల భారం మోపారు. పీ-4 పేదరిక నిర్మూలన కోసం ధనికుల నుంచి విరాళాలు సేకరిస్తామని చెబుతున్నారు. ధనవంతులైన 10 శాతం ధనికుల నుంచి విరాళాలు సేకరిస్తారు. దీనిని గొప్ప వ్యూహం అని చంద్రబాబు చెప్పుకుంటున్నారు. దీన్ని పేదలు నమ్ముతారని వారి నమ్మకం. పోలవరం ఎత్తు తగ్గిస్తున్నట్లు అసెంబ్లీలోనే చంద్రబాబు అంగీకరించారు. కొత్త ప్రాజెక్టులకు మొబిలైజేషన్ అడ్వాన్స్‌ల పేరుతో జరుగుతున్న దందాపై విచారణ జరిపించాలి.

విజయనగరంలో రామతీర్థంలో రాముడి తల తీసేశారని చంద్రబాబు పెద్ద హంగామా చేశారు. అదే కేసులో ముద్దాయికి ఇదే చంద్రబాబు సీఎం రిలీఫ్ ఫండ్ ఇచ్చి ఆదుకున్నారు. విజయవాడలో 43 ఆలయాలను ధ్వంసం చేస్తే, వైయస్ జగన్ సీఎం అయిన తరువాత ఆ గుడులన్నింటినీ తిరిగి నిర్మించారు.

## మహా శివరాత్రి రోజు "ఉపవాసం" ఉంటున్నారా?

- ఈ నియమాలు పాటిస్తేనే పూర్తి ఫలితం!

శివ భక్తులు ఎంతగానో ఎదురుచూస్తున్న మహా శివరాత్రి పర్వదినానికి ఇప్పటికే శివరాత్రి వేడుకకు పలు దేవాలయాలు అంగరంగ వైభవంగా ముస్తాబయ్యాయి. ఇక ఈ పండగ రోజున ఓం నమఃశివాయ, హరహర మహాదేవ శంభో శంకర మంత్రాలతో శివాలయాలు మార్మోగుతాయి.ఇక శివరాత్రి అంటే శివయ్యకు పూజలు, అభిషేకాలతో పాటు ఉపవాసం, జాగరణ తప్పనిసరి. అయితే మహా శివరాత్రి రోజు ఉపవాసం, జాగరణ ఉండేవారు కొన్ని నియమాలను తప్పనిసరిగా పాటించాలి.



ముఖ్యంగా ఉపవాసం ఉండేవారు ఆ రోజున తలంటు స్నానం చేయకూడదు., తలస్నానం మాత్రమే చేయాలి. చాలా మందికి తలస్నానానికి, తలంటు స్నానానికి తేడా తెలియదు. తలస్నానం అంటే- కేవలం తల మీద నీళ్లు పోసుకోవడం. తలంటు స్నానం అంటే- తలకి నూనె రాసుకుని కుంకుడుకాయ లేదా షాంపూతో స్నానం చేయడం. ఇక మహాశివరాత్రి రోజున ఉపవాసం ఉండేవారు కేవలం సాత్విక ఆహారం మాత్రమే స్వీకరించాలని, పాలు, పండ్లను ఆహారంగా తీసుకోవాలని చెబుతున్నారు.

శివరాత్రి రోజున చాలా మంది ఎటువంటి ఆహార పదార్థాలు తీసుకోకుండా కఠిన ఉపవాసం ఉంటారు. కానీ, శివరాత్రి రోజు ఎవరూ కూడా ఇలా ఉపవాసం ఉండకూడదని ధర్మశాస్త్ర గ్రంథాలు చెబుతున్నాయని అంటున్నారు. కాబట్టి కనీసం పాలు, పండ్లు అయినా తీసుకోవాలని సూచిస్తున్నారు. శివరాత్రి మరుసటి రోజున ఉపవాసం విరమించి కేవలం సాత్విక ఆహారం తినాలని చెబుతున్నారు.

చిన్నపిల్లలు, వృద్ధులు, గర్భిణులు, అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నవారు మహాశివరాత్రి రోజున ఉపవాసం చేయాల్సిన అవసరం లేదని, 'ఓం నమః శివాయ' అనే పంచాక్షరి మంత్రం జపిస్తే ఉపవాసం ఉన్న ఫలితం లభిస్తుందని అంటున్నారు.

అసౌచం ఉన్న వాళ్లు కూడా మహాశివరాత్రి రోజు ఉపవాసం ఉండకూడదని అంటున్నారు. అసౌచం అంటే జాతాసౌచం, మృతాసౌచం. అంటే బిడ్డ జన్మించినప్పుడు పురుడ ఉంటుంది, అలాగే ఇంట్లో ఎవరైనా చనిపోతే వారికీ మైలా ఉంటుంది. ఇలాంటి పరిస్థితులు ఉన్నవారు ఉపవాసం ఉండకూడదని అంటున్నారు.

ఉపవాసం అంటే శివుడికి సమీపంలో ఉండడమని అర్థం. ఉపవాసం ఉండే వారు శివనామ స్మరణ చేస్తూ పాలు, పండ్లు స్వీకరించి ఉపవాసం ఉండాలని అంటున్నారు. ఉపవాసం చేసేటప్పుడు మాత్రం 'నమః శివాయ లేదా శ్రీం శివాయ నమః' అనే మంత్రాన్ని కచ్చితంగా స్మరించుకోవాలని సూచిస్తున్నారు.

జాగరణ నియమాలు: జాగరణ అంటే ఇంద్రియ నిగ్రహం కలిగి ఉండడం. అయితే చాలా మంది శివరాత్రి రోజు జాగరణ పేరుతో సినిమాలకు వెళ్తుంటారు. కానీ ఇలా చేయడం వల్ల జాగరణ చేసిన ఫలితం ఉండదని మాచిరాజు తెలుపుతున్నారు. అయితే, శివ సంబంధమైన సినిమాలు చూడవచ్చు, కానీ వినోదాత్మకమైన కార్యక్రమాలకు వెళ్లకూడదని అంటున్నారు. శివాలయంలో లేదా ఇంట్లో శివుడి స్తోత్రాలు వింటూ జాగరణ చేయాలని చెబుతున్నారు. ఇలా కొన్ని నియమాలు పాటిస్తూ శివరాత్రి రోజున ఉపవాసం, జాగరణ ఉండడం వల్ల శివుడి సంపూర్ణ అనుగ్రహం పొందవచ్చు.

## రేవంత్ చేతకానితనం వల్లే ఏడుగురు రైతులు బలి

◆ ఇవి ముమ్మాటికీ రాష్ట్ర ప్రభుత్వం చేసిన హత్యలే
◆ 48 గంటలుగా మోగుతున్న మరణమృదంగానికి ముఖ్యమంత్రిదే పూర్తి బాధ్యత
◆ ఈ విపత్కర పరిస్థితుల నేపథ్యంలో రాష్ట్రంలో వెంటనే వ్యవసాయ ఎమర్జెన్సీ ప్రకటించాలి
◆ ఎక్స్ వేదికగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శలు



హైదరాబాద్: కేవలం రెండు రోజుల వ్యవధిలో రాష్ట్రవ్యాప్తంగా ఒకటి కాదు రెండు కాదు.. ఏకంగా ఏడుగురు రైతులు అప్పుల బాధతో ఆత్మహత్యలు చేసుకోవడం, ఎండుతున్న పంటలు కాపాడుకోలేక గుండెపోటుకు గురై అన్నదాతలు మరణించడం అత్యంత విషాదకరం.

వ్యవసాయరంగంలో మోగుతున్నఈ చావుడప్పుకు చేతకాని రేవంత్ రెడ్డి పాలనే ప్రధాన కారణం. ఇవి ముమ్మాటికీ రాష్ట్ర ప్రభుత్వం చేసిన హత్యలే. రాష్ట్ర నలుమూలలా లక్షలాది ఎకరాల్లో పంటలు ఎండుతున్నా ముఖ్యమంత్రిలో కనీసం చలనం లేదు. పీకల్లోతు సంక్షోభంలో కూరుకుపోయిన అన్నదాతను కాపాడాలన్న సోయి రాష్ట్రప్రభుత్వంలో అరశాతం కూడా కనిపించడం లేదు.

రైతులకు ధైర్యం చెప్పాల్సిందిపోయి, దద్దమ్మ కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చిన కరువును కాలం తెచ్చిన కరువుగా చిత్రీకరించే కుట్రల వల్ల అన్నదాతల మనోస్థైర్యం మరింత దెబ్బతింటోంది. వ్యవసాయ రంగాన్ని పట్టిపీడిస్తున్న ఈ విపత్కర పరిస్థితుల నేపథ్యంలో, రాష్ట్రంలో వెంటనే వ్యవసాయ ఎమర్జెన్సీని ప్రకటిం చాలి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన అసమర్థతను ఒప్పుకుని, రాష్ట్రంలో ఇప్పటిదాకా జరిగిన దాదాపు 440 మంది రైతుల మరణాలకు పూర్తి బాధ్యత వహించాలి. అప్పుల ఊబిలో పూర్తిగా కూరుకుపోయి ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబాలను కష్టాల కడలి నుంచి ఇకనైనా గట్టెక్కించేందుకు ప్రభుత్వం స్పెషల్ ప్యాకేజీ ప్రకటించాలి.

పదేళ్లు పండగలా సాగిన వ్యవసాయాన్ని 14 నెలల్లో పాతాళంలోకి నెట్టి ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో మునిగి తేలుతున్న ముఖ్యమంత్రి తన పరిపాలనా వైఫల్యానికి క్షమాపణలు చెప్పి ముక్కు నేలకు రాయాలి. పనికిరాని ప్రభుత్వాన్ని తెలంగాణ ప్రజల నెత్తిన రుద్ది, ఏడాది కాలంగా పత్తా లేకుండా పోయిన రాహుల్ గాంధీ, తెలంగాణలో ప్రమాదకరసంఖ్యలో జరుగుతున్న అన్నదాతల ఆత్మహత్యలపై వెంటనే స్పందించాలి.

రుణమాఫీ పేరిట రేవంత్ రెడ్డి చేసిన మోసం చాలదన్నట్టు, పెట్టుబడి సాయానికి కూడా పాతరేయడంతోనే తెలంగాణ వ్యాప్తంగా రైతులు దిక్కుతోచని పరిస్థితిని ఎదుర్కొంటున్నారు. కాళేశ్వరంపై కక్షగట్టి, లేని సాగునీటి సంక్షోభాన్ని సృష్టించడం వల్లే రాష్ట్రంలో భూగర్భజలాలు పాతాళంలోకి పడిపోయాయి. రాజకీయ ప్రతీకారాలకు రైతులను బలిచేస్తూ ముఖ్యమంత్రి క్షమించరాని పాపం చేస్తున్నారు. తెలంగాణ రైతుల ఆర్తనాదాలను పట్టించుకోని కాంగ్రెస్ పార్టీకి ఈ గడ్డపై ఇక నూకలు చెల్లినట్టే..

జనం గుండె చప్పుడు

# మహానాడు

06

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || బుధవారం 26, ఫిబ్రవరి 2025

## 'హెూదా' ఇస్తే వస్తాననడం జగన్ అసమర్థతకు నిదర్శనం!

◆ మాజీ మంత్రి, ఎమ్మెల్యే ప్రత్తిపాటి



**చిలకలూరిపేట, మహానాడు:** సభా నియమాలకు విరుద్ధంగా అరుపులు, కేకలు, వెర్రిమొర్రి వేషాలతో ప్రతిపక్ష హెూదా సాధించాలనుకోవడం జగన్ కుటిల మనస్తత్వానికి నిదర్శనం... గతంలో టీడీపీ సభ్యుల్ని సభ నుంచి గెంటేసి, వైసీపీ మూక మాటలు..సైగలతో చంద్రబాబుని మానసికంగా వేధించినా వెనకడుగు వేయక, వెరవక ఆయన ప్రజలపక్షాన మాట్లాడారు...

ఏ పదవులు ఉండి ప్రజాసంఘాలు, ప్రసార మాధ్యమాలు పాలకుల పనితీరును ప్రజలపక్షాన ప్రశ్నిస్తున్నాయి? వాటికున్న విజ్ఞత, చిత్తశుద్ధి జగన్ కు లేకపోవడం సిగ్గుచేటని మాజీ మంత్రి, ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. ఈ మేరకు ఆయన మంగళవారం మీడియాతో మాట్లాడారు.

పట్టుమని 10 నిమిషాలు స్థిమితంగా గవర్నర్ ప్రసంగం వినని వ్యక్తి, ప్రతిపక్ష హెూదా ఇస్తేనే అసెంబ్లీకి వస్తాననడం ఆయనలో దాగిఉన్న భయాన్ని సూచిస్తోంది. అయిదేళ్ళు ముఖ్యమంత్రిగా పనిచేసిన వ్యక్తి, ప్రజల పక్షాన గొంతెత్తడానికి హెూదాలు..గౌరవాలు అడగడం సిగ్గుచేటు ఆయన ఎద్దేవా చేశారు. హెూదాను నిర్ణయించే అధికారం స్పీకర్ కు, ముఖ్యమంత్రికి లేదని తెలిసీ కూడా జగన్ కావాలనే గౌరవ చట్టసభల్లో వీధినాటకాలు వేస్తున్నారని ప్రజలకు అర్థమైందన్నారు.

## 'ఆలపాటి' విజయంతోనే అభివృద్ధి

◆ బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి

**విజయవాడ, మహానాడు:** కృష్ణా, గుంటూరు జిల్లాల పట్టభద్రులు నియోజక వర్గం నుంచి కూటమి పార్టీ లు బలపరిచిన అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు, ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆమె మంగళవారం మీడియాతో మాట్లాడారు. పట్టభద్రులు, ఉద్యోగులు సమస్యలు పరిష్కారం కోసం మండలిలో గళం విప్పగల అనుభవజ్ఞులైన నాయకుడు రాజేంద్ర ప్రసాద్ అని తెలిపారు. గత ప్రభుత్వం నిరుద్యోగ యువతకు అనేక హామీలు ఇచ్చి నెరవేర్చని పరిస్థితి చూశాం... కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఉపాధి కల్పన కు ప్రాధాన్యం ఇస్తోంది. పట్టభద్రులు ఆలపాటి రాజేంద్రప్రసాద్ ను గెలిపించి తమ హక్కుల సాధన కు బాటలు వేసుకోవాలని ఆమె కోరారు.



## పోల్ మేనేజ్‌మెంట్ పక్కాగా ఉండాలి

◆ ఎమ్మెల్యే ఆనందబాబు

**వేమూరు, మహానాడు:** వేమూరు నియోజకవర్గంలో మాజీ మంత్రి, వేమూరు శాసన సభ్యుడు నక్కా ఆనందబాబు మంగళవారం అయిదు మండలాల వారీగా నాయకులతో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్నారు. మర్త



లూరులో ఆర్యవైశ్య కల్యాణ మండపం, చుందూరులో బాబు కల్యాణ మండపం, భట్టిప్రోలులో ఆర్యవైశ్య కల్యాణ మండపం, కొల్లూరులో ఎంప్లాయిస్ రిక్రియేషన్ క్లబ్, వేమూరులో తెలుగుదేశం పార్టీ ఆఫీస్ లో కూటమి నాయకులు, బూత్ ఏజెంట్ లతో ఎమ్మెల్యే సమావేశం అయ్యారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ నెల 27 వ తేదీన జరుగు ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి బూత్‌లో అనుసరించాల్సిన విధి విధానాలను తెలిపారు. పోల్ మేనేజ్‌మెంట్ పక్కాగా ఉండాలి. ఏ గ్రామం లో ఎన్ని ఓట్లు ఉన్నాయి, ఎంతమంది ఓటు వేయడానికి వచ్చారు. ఇంకా రావాల్సిన వాళ్ళు ఎంతమంది ఉన్నారు. అనేది గ్రామ స్థాయి నాయకులు బాధ్యత తీసుకొని పోలింగ్ బూత్ వద్దకు తీసుకొని వచ్చి ఓటు వేయించే బాధ్యతగా తీసుకోవాలి. వేమూరు నియోజకవర్గం నుండి అధిక సంఖ్యలో ఓటింగ్ పోల్ అవ్వాలి. మంచి మెజారిటీ మన నియోజకవర్గం నుండి రావాలి.

ప్రతి ఒక్కరూ మరో 48 గంటలు కష్టపడి ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ కి 1 మొదటి ప్రాధాన్యత మీద ఓట్ వేసి గెలిపించి శాసన మండలి కి అత్యధిక మెజారిటీతో పంపాలని ఆనందబాబు కోరారు.

## భక్తుల మృతిపై జగన్ దిగ్భ్రాంతి

**తాడేపల్లి, మహానాడు:** అన్నమయ్య జిల్లా ఓబులవారిపల్లె మండలం గుండాలకోన వద్ద ఏనుగుల దాడిలో భక్తులు మృతి చెందడంపై మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వైయస్ జగన్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. శివరాత్రి సందర్భంగా ఆలయానికి వెళ్తున్న భక్తులు ఏనుగుల దాడిలో మృత్యువాత పడటంపై తీవ్రవిచారం వ్యక్తం చేశారు. ఇటువంటి దుర్ఘటన చోటు చేసుకోవడం అత్యంత బాధాకరమన్నారు. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడ్డ వారికి మెరుగైన వైద్యం అందించాలని, మృతుల కుటుంబాలను ఆదుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

## ఏనుగుల దాడిలో భక్తుల మృతి విచారకరం

◆ మంత్రి లోకేష్

**అమరావతి, మహానాడు:** అన్నమయ్య జిల్లా గుండాల కోన వద్ద ఏనుగుల దాడిలో వై.కోటకు చెందిన ఐదుగురు భక్తులు మృతి చెందారన్న వార్త నన్ను తీవ్రంగా కలచి వేసిందని రాష్ట్ర విద్య, ఐటి శాఖల మంత్రి నారా లోకేష్ మంగళవారం ఒక ప్రకటనలో విచారకరం వ్యక్తం చేశారు. ఈ ఘటనలో గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాల్సిందిగా జిల్లా యంత్రాంగానికి విజ్ఞప్తి చేస్తున్నాను. మృతుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని ఆయన హామీ ఇచ్చారు.

## వ్యభిచార కేసు... వైసీపీ నేత వడిత్య శంకర్ నాయక్‌పై వేటు!

**తాడేపల్లి, మహానాడు:** వైసీపీ నేత వడిత్య శంకర్ నాయక్ పై వ్యభిచార కేసు నమోదు కావడంతో ఆయనను పార్టీ నుంచి అధినేత జగన్ బహిష్కరించారు. రెండు రోజుల కిందట విజయవాడలో స్పా సెంటర్ పేరుతో నిర్వహిస్తున్న వ్యభిచార గృహంలో మహిళలతో శంకర్ నాయక్ దొరికిపోయారు. పోలీసుల దాడులు చేయడంతో నాయక్ మంచం కింద దూరిపోయారు. ఆ వీడియో వైరల్ కావడంతో శంకర్ నాయక్ ను పార్టీ నుంచి బహిష్కరించారు. వైసీపీ హయాంలో ఎస్టీ కమిషన్ సభ్యుడుగా శంకర్ నాయక్ పనిచేశారు.

## కూటమి అభ్యర్థికే ఓటు వేయాలి

◆ టీచర్లను కోరిన ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్

**పెదకూరపాడు, మహానాడు:** స్థానిక కాకతీయ కాలేజ్, క్రోసూరు మండలం ఊటుకూరు గ్రామంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ టీచర్లను కలిసి పట్ట భద్రుల ఎమ్మెల్సీ కూటమి అభ్యర్థికి ఓటు వేయాలని నియోజకవర్గ ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్, పరిశీలకులు నల్లపాటి రాము, కేకే చౌదరి మంగళవారం అభ్యర్థించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యోగుల సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలను కూటమి ప్రభుత్వం అమలు చేస్తోందని, ఉద్యోగులు, యువత అభివృద్ధి కోసం చంద్రబాబు అహర్నిశలు కృషి చేస్తున్నారని తెలిపారు.



# డేటా అనుసంధానంతో అద్భుత ఫలితాలు

- ◆ సమగ్ర సమాచారం అందజేయాలి
- ◆ సీడీటీఓల నియామకాలు ఇంకా చాలా చోట్ల జరగలేదు
- ◆ వెంటనే ఈ ప్రక్రియ పూర్తి చేయాలి
- ◆ ఆర్టీజీ శాఖ కార్యదర్శి భాస్కర్ కాటంనేని ఆదేశం

**అమరావతి:** ప్రభుత్వంలోని అన్ని శాఖలు, విభాగాలు తమ వద్ద ఉన్న డేటాకు సంబంధించి సమగ్ర సమాచారాన్ని ఆర్టీజీఎస్‌కు అందజేయాలని రియల్ టైమ్ గవర్నెన్స్ శాఖ కార్యదర్శి భాస్కర్ కాటంనేని అధికారులను ఆదేశించారు. డేటా అనుసంధానంతో డేటా లేక్ రూపకల్పనతో అద్భుత ఫలితాలు సాధించవచ్చని ఆయన అన్నారు. కొన్ని శాఖల నుంచి అసమగ్ర డేటా, సమాచారం ఇస్తున్నారని అది సరికాదని సూచించారు.

ఆర్టీజీఎస్ ఏర్పాటు చేస్తున్న డేటా లేక్, డేటా అనుసంధాన ప్రక్రియలో భాగంగా ఆయన మంగళవారం సచివాలయంలో వివిధ శాఖలు, విభాగాల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ ప్రతి ప్రభుత్వ శాఖలో, విభాగాల్లో ఒక చీఫ్ డేటా టెక్నికల్ ఆఫీసర్ని నియమించుకోవాలని గతంలోనే అన్ని శాఖలను ఆదేశించామన్నారు.

అయితే ఇప్పటికి కేవలం 202 విభాగాల్లోనే ఈ అధికారులను నియమించుకున్నారని, ఇంకా 136 విభాగాల్లో సీడీటీఓ నియామకం జరగలేదన్నారు. వెంటనే ఈ నియామకం జరగాలన్నారు. తద్వారా డేటా అనుసంధాన ప్రక్రియకు సంబధించి ఆ శాఖతో ఆర్టీజీఎస్ సమన్వయం ఏర్పరచుకోవడంలో ఇబ్బందులుండవన్నారు. కొన్ని శాఖల నుంచి కొంత అసమగ్ర సమాచారం, అసమగ్ర డేటా పంపుతున్నారని, అలా కాకుండా వారివద్ద ఉన్న డేటాను సమగ్రంగా అందజేయాలన్నారు. ప్రభుత్వ ఆస్తులకు సంబంధించి కమ్యూనిటీ డేటాను కూడా పూర్తి స్థాయిలో అందజేయాలని సూచించారు.

ప్రభుత్వం ఒక సదాశయంతో డేటా అనుసంధాన ప్రక్రియ నిర్వహిస్తోందన్నారు. తద్వారా ప్రభుత్వ శాఖల పనితీరు ఎంతో మెరుగవుతుందని, ప్రజలకు ఎలాంటి జాప్యం లేకుండా సత్వర



సేవలందించేలా శాఖల పనితీరు మెరుగుపరచాలన్నదే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశయమన్నారు. వివిధ శాఖల మధ్య ఉన్న డేటా అనుసంధానం వల్ల పాలన మెరుగుపరచడానికి ప్రభుత్వ సేవలు సులభంగా అందించడానికి యూస్ కేసెస్ రూపొందించవచ్చున్నారు.

శాఖల మధ్య సమన్వయ లేమితో కొన్ని సార్లు పనులు జాప్యం అవుతున్నాయన్నారు. కొన్ని సార్లు ఒక పని కావాలంటే ప్రభుత్వంలో రెండు మూడు నెలల సమయం కూడా పడుతోందని, అయితే డేటా అనుసంధానం వల్ల రూపొందించే యూస్ కేసెస్‌తో ఆ పని ఎలాంటి జాప్యం లేకుండా కేవలం ఒక క్లిక్ తో పూర్తి చేయగలమని, టెక్నాలజీలో ఆ సౌలభ్యముందని, దాన్ని ప్రభుత్వ శాఖలన్నీ సద్వినియోగం చేసుకోవాలన్నారు.

### యూస్ కేసెస్‌తో సత్వర సేవలు

ప్రభుత్వ శాఖలు తమ వద్ద ఉన్న డేటాను ఆర్టీజీఎస్ డేటా లేక్‌తో అనుసంధానం చేయడంతో పాటు సేవలందించడంలో, పనితీరు మెరుగుపరచుకోవడంలో తమకు ఎదురవుతున్న సవాళ్లు, సమస్యలు ఏంటి వాటికి ఎలాంటి పరిష్కారాలు ఆశిస్తున్నారో కూడా తెలియజేస్తే ఆర్టీజీఎస్ ఆ దిశగా యూస్ కేసెస్ రూపొందించి ఆయా శాఖలకు అందజేసి సహకరిస్తుందన్నారు. రోజువారి ఆయా శాఖలు నిర్వహించే కార్యకలాపాలు సులభంగా సరళతరంగా నిర్వహించడానికి వీలుగా ఈ యూస్‌కేసెస్ ఉపయోగపడతాయన్నారు.

### ఆర్టీసీలో జీపీఎస్ ప్రక్రియ వేగవంతం చేయాలి

ఆర్టీసీబస్సుల్లో జీపీఎస్ వ్యవస్థ ఏర్పాటు చేయాలన్నది ప్రభుత్వ ఆశయమని, అందుకు అనుగుణంగా ఆర్టీసీ అధికారులు కూడా ప్రక్రియ వేగవంతం చేయాలన్నారు. గూగుల్ సంస్థతో ఆర్టీసీ అధికారులు సంప్రదించి త్వరితగతిన అవగాహన ఒప్పందం చేసుకోవాలన్నారు. ఈ నెలాఖరులోపు ఈ ప్రక్రియ పూర్తయితే వెంటనే గూగుల్ సంస్థ సహకారంతో ఆర్టీసీ బస్సుల్లో జీపీఎస్ వ్యవస్థ ఏర్పాటు ప్రక్రియ మొదలుపెట్టవచ్చని తెలిపారు. ఈ సమావేశంలో హెూంశాఖ ఐటీ సెల్ ఐజీ శ్రీకాంత్, ఆర్టీజీఎస్ డిప్యూటీ సీఈఓ ఎం. మాధురి తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలు పరిష్కరించే నేతను గెలిపించాలి

◆ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) పిలుపు

**విజయవాడ, మహానాడు:** ఏడు నెలల కిందట ప్రజలందరీ ఓటు పవర్ తో ప్రజా ప్రభుత్వం ఏర్పడింది. మరోసారి పట్టభద్రులు ఓటు పవర్ చూపించే సమయం ఆసన్నమైంది. సమస్యలపై పోరాటం చేసే నాయకుల్ని కాకుండా సమస్యల పరిష్కారం కోసం కృషి చేసే ఎన్డీయే కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజాను భారీ మెజార్టీతో గెలిపించాలని విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్(చిన్ని) ఉపాధ్యాయులకు విజ్ఞప్తి చేశారు. ఉమ్మడి కృష్ణా గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎన్డీయే కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ విజయాన్ని కాంక్షిస్తూ మంగళవారం పశ్చిమ నియోజకవర్గంలోని విద్యాధరపురం అప్పాలస్వామి క్వారీ రోడ్డులో గల కె.సి హైస్కూల్ లోని ఉపాధ్యాయులతో ఎంపీ మంగళవారం సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొదటి ప్రాధాన్యత ఓటు ఆలపాటి రాజాకి వేయాలని కోరుతూ ఓటు ఏ విధంగా వేయాలో కూడా వివరించారు.

ప్రతి పక్షంలో ఉన్నప్పుడు సమస్యలపై పోరాడామని, అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజా ప్రభుత్వం సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తోందన్నారు. ఉపాధ్యాయులు విజ్ఞతతో ఆలోచించి ఎన్ డి ఏ కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలన్నారు. ఉపాధ్యాయులకు ఏ సమస్య వచ్చినా అండగా నిలబడి పరిష్కరిస్తామన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చిన ఏడు నెలల్లోనే రాష్ట్రాభివృద్ధితో పాటు అమరావతి రాజధాని నిర్మాణాన్ని



కూడా పరుగులు పెట్టిస్తున్నాడన్నారు..

టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుద్ధా వెంకన్న, రాష్ట్ర అధికార ప్రతినిధి నాగుల్ మీరా మాట్లాడుతూ జగన్ ప్రభుత్వం లో ప్రతి ఒక్కరూ భయంతో బతికారని, నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయిన తర్వాత ప్రజా ప్రభుత్వంలో ప్రజలు గుండెల మీద చేతులు వేసుకుని హాయిగా పడుకుంటున్నారన్నారు. అలాంటి నాయకుడ్ని బలపర్చి ప్రజా ప్రభుత్వం ఏర్పాటేందుకు కృషి చేసిన విద్యావేత్త మేధావి ఆలపాటి రాజేంద్రప్రసాద్ కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ డూండీ రాకేష్, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఎంఎస్ బేగ్, కే.సి హైస్కూల్ ప్రిన్సిపల్ హర్షవర్ధన్, టిడిపి మైనార్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మొహమ్మద్ ఫతావుల్లా , టిడిపి రాష్ట్ర తెలుగు మహిళ ఉపాధ్యక్షురాలు ఆషా, ఎన్టీఆర్ జిల్లా వాణిజ్య విభాగ అధ్యక్షుడు సోలంకి రాజు, క్లస్టర్ ఇన్చార్జ్ యెదుపాటి రామయ్య, కార్పొరేటర్ ఉమ్మడి చంటి, టిడిపి కార్పొరేటర్ రత్నకుమారి, బిజెపి కార్పొరేటర్ గుడివాడ నరేంద్ర , టిడిపి సీనియర్ నాయకులు శివశర్మ , 44వ డివిజన్ అధ్యక్షుడు బొడ్డుపల్లి శ్రీనివాస్, 39వ డివిజన్ అధ్యక్షుడు రేగళ్ల లక్ష్మణరావు, డివిజన్ అధ్యక్షులు ముదిరాజ్ శివాజీ, సుబ్బయ్య, పేరం సత్యనారాయణ, పత్తి నాగేశ్వరరావు, కొనికి కొండయ్య, ప్రసన్నలక్ష్మీ, సుఖాసి సరిత, ఎస్.కె కరీముల్లా, టిడిపి నాయకులు మైలవరపు కృష్ణ, మైలవరపు దుర్గరావు, గంగవరపు మురళీ, రేగా కాంతారావు లతో పాటు ఎన్డీయే కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఏడుగురు రైతులు ఆత్మహత్య చేసుకుంటే ఎన్నికల ప్రచారం చేస్తారా?

- ◆ రేవంత్ ప్రభుత్వానికి రక్షణ కవచంలా మోడీ
- ◆ రాహుల్ గాంధీకి టకీ టకీ మని రేవంత్ రెడ్డి పైసలు పంపుతున్నారు
- ◆ రోమ్ చక్రవర్తి నీరో లెక్కనే రేవంత్ రెడ్డి
- ◆ రేవంత్ రెడ్డికి నిద్రలో కూడా కేసీఆర్ యాదికొస్తున్నారు
- ◆ రోజుకు ఒక రైతు చొప్పున ఇప్పటివరకు 450 మంది రైతులు చనిపోయారు
- ◆ కడియం శ్రీహరికి దమ్మంటే రాజీనామా చేసి ఎన్నికల్లో పోటీ చేయాలి
- ◆ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

**హైదరాబాద్:** కేవలం 48 గంటల్లోనే రాష్ట్రంలో ఏడుగురు రైతులు ఆత్మహత్య చేసుకుంటే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాత్రం ఎంఎల్సీ ఎన్నికల ప్రచారంలో బిజీగా ఉన్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి రోజుకు ఒక రైతు చొప్పున ఇప్పటివరకు 450 మంది రైతులు చనిపోతే, రేవంత్ రెడ్డిలో కనీసం చలనం కూడా రావడం లేదన్నారు.

ఎస్ ఎల్ బి సి టన్నెల్ ప్రమాదంలో 8 మంది కార్మికులు చిక్కుకొని ఉన్నా పట్టించుకోకుండా, 36 వ సారి రేవంత్ ఢిల్లీకి పోయిండని విమర్శించారు. ఒకప్పటి రోమ్ చక్రవర్తి నీరో లెక్కనే రేవంత్ రెడ్డి కూడా వ్యవహరిస్తున్నాడని అన్నారు. 15 నెలల స్వల్ప కాలంలోనే అధికార పార్టీని వదిలిపెట్టి, ప్రతిపక్ష బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారంటే ఆ పార్టీ పాలన ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. రాష్ట్రంలో వీస్తున్న గాలికి సంకేతం ఇది.

ఒక్క స్టేషన్ ఘన్పూర్ మాత్రమే కాదు. సీఎం సొంత నియోజకవర్గం కొడంగల్‌లో కూడా కాంగ్రెస్ పార్టీని వదిలి బిఆర్ఎస్ లో చేరుతున్నారు. కేవలం 48 గంటల్లోనే రాష్ట్రంలో ఏడుగురు రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. ఎస్ ఎల్ బి సి టన్నెల్ ప్రమాదంలో 8 మంది కార్మికులు చిక్కుకొని ఉన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాత్రం ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో బిజీగా ఉన్నారు. ఎం.ఎల్.సి ఎలక్షన్ గెలిచిన ఓడిన ఫరక్లేదని రేవంత్ చిద్విలాసంగా మాట్లాడుతున్నాడు. ఒకప్పటి రోమ్ చక్రవర్తి నీరో లెక్కనే రేవంత్ రెడ్డి కూడా వ్యవహరిస్తున్నాడు.

ఇప్పుడు 36 వసారి కూడా ఢిల్లీ పోయిండు. ఎన్నిసార్లు ఢిల్లీ పోయి కనీసం మంత్రివర్గ విస్తరణ కూడా చేసుకోలేకపోతున్నాడు. హెూం శాఖ ,విద్యాశాఖ, సంక్షేమ శాఖకు మంత్రులను కూడా నియమించుకోలేని అసమర్థుడు రేవంత్ రెడ్డి తెలంగాణ నుంచి కెసిఆర్ ఆనవాళ్లను చెరిపి వేస్తాడా? రేవంత్ రెడ్డికి నిద్రలో కూడా కేసీఆర్ యాదికొస్తున్నారు. నిజానికి మొన్నటి ఎన్నికల్లో కాంగ్రెస్ గెలిచి తాను ముఖ్యమంత్రి అవుతానని రేవంత్ రెడ్డి కలలో కూడా ఊహించుకోలేదు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి రోజుకు ఒక రైతు చొప్పున ఇప్పటివరకు 450 మంది రైతులు చనిపోయారు.

రైతు ఆత్మహత్యలను గణనీయంగా తగ్గించిన ఏకైక రాష్ట్రం భారతదేశంలో తెలంగాణ మాత్రమేనని, బిజెపి ప్రభుత్వం పార్లమెంట్ లోనే ప్రకటించడం కేసిఆర్ పాలన దక్షత, రైతులపై ప్రేమకు నిదర్శనం. శివుడు గంగమ్మ తల్లిని దివి నుంచి గుడికి తీసుకొస్తే, కేసీఆర్ గోదావరి నదిని 80 మీటర్ల నుంచి 618 మీటర్ల పైకి తీసుకొచ్చి కొండపోచమ్మ సాగర్‌ను నింపారు. ప్రపంచంలోనే అతి పెద్ద లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుగా కాళేశ్వరం నిర్మించారు. కాళేశ్వరం



ప్రాజెక్టులోని మూడు బ్యారేజ్లలో 340 పిల్లర్లు ఉన్నాయి. అందులోని ఒక పిల్లర్ పర్రె బాస్తే ఇదే కాంగ్రెస్ నాయకులు నానా యాగి చేశారు.

కాంగ్రెస్ నాయకులు దున్నపోతు ఈనింది అంటే బీజేపీ వాళ్లు దుడ్డే కట్టేయమన్నట్టు, కాళేశ్వరంపై దుష్ప్రచారం చేసి తెలంగాణ ప్రజల మనసుల్లో విష బీజాలు నాటారు. సుంకిశాల రిటైనింగ్ వాల్ కూలిపోయినా, ఎస్ ఎల్ బి సి టన్నెల్ కూలిపోతే, ఖమ్మం పెద్దవాగు బ్రిడ్జి కొట్టుకపోతే ఏ బిజెపి నాయకుడు మాట్లాడడం లేదు. ఇవాళ రేవంత్ ప్రభుత్వానికి రక్షణ కవచంలా ప్రధాని మోడీ పనిచేస్తున్నాడు. కాళేశ్వరం పిల్లర్ పర్రె బాయడంపై హడావుడి చేసిన ఎన్.డి.ఎస్. ఏ ఈ ప్రమాదాల విషయంలో మౌనంగా ఎందుకు ఉంది.?

సుంకిశాల ప్రమాదంపై వివరాలు ఇవ్వాలని ఆర్టీఐ కింద అప్లై చేస్తే, దేశ భద్రతకు సంబంధించిందని రేవంత్ ప్రభుత్వం చెప్తుంది. తెలంగాణలో రాహుల్ రేవంత్ టాక్స్ వసూలు చేస్తున్నారని సాక్షాత్తు ప్రధానమంత్రి మోడీ ఆరోపించినా, ఇప్పటిదాకా ఎలాంటి చర్యలు బిజెపి ప్రభుత్వం తీసుకోలేదు. రెండు కోట్ల లాభం మాత్రమే అర్జించిన రేవంత్ బామ్మర్ది కి సంబంధించిన శోధా కంపెనీకి, 1137 కోట్ల అమృత్ కాంట్రాక్టును రేవంత్ రెడ్డి అక్రమంగా కట్టబెట్టిండు. దీనిపై కేంద్ర ప్రభుత్వానికి ఫిర్యాదు చేసి ఆరు నెలలు అవుతున్న ఇప్పటిదాకా చర్యలు లేవు.

మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఇంటిపై ఈడి దాడులు జరిగిన ఇప్పటిదాకా అసలు ఏం జరిగిందో ఈడి బయట పెట్టడం లేదు. తెల్లారి లేస్తే కేసీఆర్ను విమర్శించే రేవంత్ రెడ్డి, బిజెపిని ఒక్క మాట కూడా అనడు. బిఆర్ఎస్ పార్టీ, కెసిఆర్ ఉన్నన్ని రోజులు తమ పప్పులు ఉడకవని కాంగ్రెస్, బిజెపిలు కుట్రలు చేస్తున్నాయి. లగచర్లలో తన అల్లుడి ఫ్యాక్టరీకి భూములు ఇవ్వనందుకే, అక్కడి రైతులపై రేవంత్ రెడ్డి అక్రమ కేసులు పెట్టి జైలులో పెట్టిండు. లగచర్ల లంబాడ సోదరుల కోసం ఢిల్లీ వరకు వెళ్లి కొట్లాడి వాళ్లకు బెయిల్ ఇప్పించినం.

కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బొంద పెడతామంటూ కొడంగల్ నియోజకవర్గంలోనే తిరుగుబాటు మొదలైంది. కడియం శ్రీహరికి దమ్ముంటే రాజీనామా చేసి ఎన్నికల్లో పోటీ చేయాలి. పార్టీ మారిన పదిమంది ఎమ్మెల్యేల నియోజకవర్గాల్లో కచ్చితంగా ఉప ఎన్నికలు వస్తాయి. అక్కడ బిఆర్ఎస్ పార్టీ బంపర్ మెజార్టీతో గెలుస్తుంది. తెలంగాణ ప్రజలు ఇప్పుడిప్పుడే పరిస్థితిని అర్థం చేసుకుంటున్నారు. బిఆర్ఎస్ పార్టీకి ఓటు వేయనందుకు బాధపడుతున్నారు.

రేవంత్ రెడ్డిని చూసిన తర్వాతనే ప్రజలకు కేసీఆర్ విలువ అర్థమవుతుంది. రైతుల ఖాతాల్లో టకీ టకీమని పైసలు పడతలేవు కానీ, ఢిల్లీలో ఉండే రాహుల్ గాంధీ కి మాత్రం టకీ టకీ మని రేవంత్ రెడ్డి పైసలు పంపుతున్నారు. తెలంగాణ రాష్ట్ర అప్పులపై కాంగ్రెస్ నాయకులు దుష్ప్రచారం చేశారు పది నెలల కెసిఆర్ పాలనలో మేము చేసిన అప్పు సంవత్సరానికి 41 వేల కోట్లు.

ఆ అప్పులతో సంక్షోభంలో ఉన్న విద్యుత్ రంగాన్ని సంస్కరించాము. ప్రపంచంలోనే అతిపెద్ద లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు కాళేశ్వరం ను కట్టాం. గుక్కెడు మంచినీళ్ల కోసం కిలోమీటర్లు నడిచే దురవస్థ నుంచి తెలంగాణ ఆడబిడ్డలను కాపాడేందుకు మిషన్ భగీరథను ప్రారంభించినం. ఇంటింటికి నల్లా పెట్టి మంచినీళ్లు ఇచ్చినం. రైతుబంధు రూపంలో 73 వేల కోట్ల రూపాయలను 70 లక్షల రైతుల ఖాతాలో టైం కు వేసినం. 28 వేల కోట్ల రూపాయలతో నీ రెండుసార్లు లక్ష రూపాయల వరకు రుణమాఫీ. జిల్లాకొక మెడికల్ కాలేజీ కట్టినం.వరంగల్లో తెలంగాణలోని అతిపెద్ద హాస్పిటల్ ని కట్టినం.

ఘన్పూర్లో కాళోజీ యూనివర్సిటీ ఆఫ్ హెల్త్ సైన్స్ ని కేసీఆర్ ప్రభుత్వం ఏర్పాటు చేసింది. భారతదేశంలోని అతిపెద్ద టెక్స్టైల్ పార్కును పెట్టింది కేసీఆర్ ప్రభుత్వం. 200 గురుకుల పాఠశాలలను 1000 కి పెంచింది. సంవత్సరానికి 40 వేల కోట్ల అప్పుచేసి కేసీఆర్ ప్రభుత్వం ప్రజలకు ఉపయోగపడే ఇన్ని కార్యక్రమాలను చేసింది. రేవంత్ రెడ్డి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఈ 14 నెలల కాలంలో 1,50,000 కోట్ల అప్పు చేసింది.

ఈ అప్పుతో ఒక్క ప్రాజెక్ట్ అయినా రేవంత్ రెడ్డి ప్రారంభించిండా.? కొత్తగా ఒక్క ఇటుకైనా పేర్చిండా గోడైన కట్టిండా? కాంగ్రెస్ కు ఓటేస్తే రైతుబంధుకు రామ్ రామ్ అయితదని కెసిఆర్ ముందే చెప్పిండు. ఈ లక్షన్నర కోట్ల అప్పుతో ఢిల్లీ లో కాంగ్రెస్ పార్టీని నడిపిస్తున్నారు. రాజయ్య నేతృత్వంలో స్టేషన్ ఘన్పూర్ లో బిఆర్ఎస్ పార్టీ అద్భుతంగా పనిచేస్తుంది.

సంస్థాగతంగా పార్టీని అద్భుతంగా నిర్మించుకుందాం. తెలంగాణ ప్రయోజనాల కోసం రాజీ లేకుండా కొట్లాడేది కేసీఆర్ , గులాబీ సైన్యమే. పార్టీ రజతోత్సవ సంబరాలను ఘనంగా జరుపుకుందాం.

జనం గుండె చప్పుడు

# మహానాడు

07

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || బుధవారం 26, ఫిబ్రవరి 2025 ||

## ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌పై.. సిఎస్‌లతో కేబినెట్ కార్యదర్శి సమావేశం

**అమరావతి, మహానాడు:** సులభతర వాణిజ్య విధానం(ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్)పై మంగళవారం ఢిల్లీ నుండి కేబినెట్ కార్యదర్శి డాక్టర్ టివి సోమనాథన్ సిఎస్ లతో వీడియో సమావేశం నిర్వహించారు. గత ఏడాది డిసెంబర్ 13-15 తేదీల్లో ప్రధాన మంత్రి అధ్యక్షతన జరిగిన ప్రధాన కార్యదర్శుల జాతీయ సమావేశంలో సులభతర వాణిజ్య విధానానికి సంబంధించి నిబంధనలు, విధానాలను సంస్కరించడంలో, సరళీకరించడంలో రాష్ట్రాలకు సహాయం చేయడానికి కేబినెట్ సెక్రటేరియట్లో కార్యదర్శి స్థాయి కో ఆర్డినేటింగ్ అధికారి నేతృత్వంలో డీరెగ్యులేషన్ సెల్‌ను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. అంతేగాక కంప్లైయన్స్ తగ్గింపు, డీరెగ్యులేషన్‌పై టాస్క్‌ఫోర్స్‌గా వ్యవహరించడానికి క్యాబినెట్ సెక్రటరీ అధ్యక్షతన కార్యదర్శుల కమిటీని ఏర్పాటు చేయాలని నిర్ణయించారు.



ఈప్రక్రియలో భాగంగా కేబినెట్ కార్యదర్శి సోమనాథన్ సీఎస్ లతో వీడియో సమావేశం ద్వారా మాట్లాడుతూ కంప్లయెన్స్ భారాన్ని తగ్గించేందుకు డీరెగ్యులేషన్ సెల్ కు తగిన తోడ్పాటును అందించేందుకు పలువురు కార్యదర్శులతో కూడిన ప్రత్యేక టాస్క్‌ఫోర్సు కమిటీని కూడా కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిందని తెలిపారు. ఈ కమిటీలో సభ్యులైన కార్యదర్శులు మార్చి నుండి రాష్ట్రాల్లో పర్యటిస్తారని, వారు పర్యటనకు వచ్చినపుడు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి స్థాయిలో ఒక ఇంటర్డెక్టరీ సమావేశాన్ని ఏర్పాటు చేయాలని సీఎస్ లకు సూచించారు. సులభతర వాణిజ్యానికి సంబంధించి వివిధ రాష్ట్రాలు అనుసరిస్తున్న ఉత్తమ విధానాలను కేంద్రం స్వాగతిస్తుందని కేబినెట్ కార్యదర్శి సోమనాథన్ తెలిపారు.

ఈ వీడియో సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ మాట్లాడుతూ సులభతర వాణిజ్య విధానంలో భాగంగా కంప్లైయన్స్ బర్డెన్ తగ్గించడం లేదా రెగ్యులేటరీ కంప్లైయన్స్ బర్డెన్‌ను తగ్గించడం కార్యక్రమం అమలులో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చురుగ్గా వ్యవహరిస్తోందని పేర్కొన్నారు. రాష్ట్రం ఇప్పటివరకు 60 కి పైగా నిబంధనలలో 632 సమ్మతిని తగ్గించిందని వివరించారు. ఏడాది కాలంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కంప్లైయెన్స్ బర్డెన్ తగ్గించే కార్యక్రమం కింద తిరిగి ఊపందుకోవడానికి కృషి జరుగుతోందని చెప్పారు. రాష్ట్రంలో ఈ కార్యక్రమం అమలును పర్యవేక్షించడానికి సీఎస్ నేతృత్వంలో ఒక సాధికార కమిటీ ని కూడా ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. వివిధ విభాగాలు సమర్పించిన సమ్మతి తగ్గింపు ప్రతిపాదనలను కూడా ఈసాధికార కమిటీ సమీక్షించడంతో పాటు అందుకు తగినట్టుగా తగిన ఆదేశాలను జారీ చేస్తుందని చెప్పారు.

దేశంలో అత్యంత ఆకర్షణీయమైన పెట్టుబడులకు గమ్యస్థానంగా మారాలనే లక్ష్యంతో ఆంధ్రప్రదేశ్ ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ (వ్యాపార సంస్కరణ కార్యాచరణ ప్రణాళిక) కార్యక్రమానికి ప్రాధాన్యతను ఇస్తోందని సీఎస్ విజయానంద్ కేబినెట్ కార్యదర్శికి వివరించారు. 2025 ప్రారంభం నుండి ఇప్పటి వరకూ ఏడు విభాగాలలో 60 కి పైగా భారమైన సమ్మతిని తగ్గించినట్టు తెలిపారు. అంతేకాకుండా వ్యాపార వాతావరణాన్ని మరింత క్రమబద్ధీకరించడానికి మరింత భారమైన నిబంధనలను గుర్తించడానికి, తగ్గించడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని సీఎస్ చెప్పారు. మార్చి 1వ వారంలోగా మిగిలిన సమ్మతులను హాజరయ్యేలా చూసుకోవాలని సిఎస్ ఆయా విభాగాలను ఆదేశించారు.

రాష్ట్రంలో వ్యాపారాన్ని సులభతరం చేసే స్థితిని సమీక్షించడానికి, మన రాష్ట్రం నుండి ఉత్తమ పద్ధతులను ఇతర రాష్ట్రాలకు తీసుకెళ్లడానికి భారత ప్రభుత్వం నుండి ఒక బృందం మార్చి 1వ వారంలో రాష్ట్రాన్ని సందర్శించ నుందని తెలిపారు.

అదే విధంగా ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ఉత్తమ పద్ధతుల ఆధారంగా ఈ బృందం కొన్ని సూచనలను కూడా ఇస్తుందని భావిస్తున్నట్టు సిఎస్ విజయానంద్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు అనంతరాము, బి.రాజశేఖర్, వాణి ప్రసాద్, ముఖ్య కార్యదర్శులు ముకేశ్ కుమార్ మీనా, శశి భూషణ్ కుమార్, ఎస్. సురేశ్ కుమార్, కార్యదర్శులు డాక్టర్ ఎన్.యువరాజ్, ఎంఎం నాయక్, సౌరవ్ గౌర్ తదితర అధికారులు పాల్గొన్నారు.

## సభా హక్కుల కమిటీ విచారణకు 'సాక్షి' కథనం!

- గవర్నర్ ప్రసంగం సమయంలో వైసీపీ నేతల ప్రవర్తన తీవ్ర అభ్యంతరకరం
- సీఎంగా పనిచేసిన వ్యక్తి సభ్యత విస్మరించడం బాధాకరం
- అసెంబ్లీలో స్పీకర్ అయ్యన్నపాత్రుడు వ్యాఖ్య

**అమరావతి, మహానాడు:** వైసీపీ సభ్యులు గవర్నర్ ప్రసంగిస్తున్న సమయంలో పోడియం వద్దకు వచ్చి అరుస్తూ, ఆయన ప్రసంగాన్ని అడ్డుకునే ప్రయత్నం చేయడం బాధాకరమని మంగళవారం నాటి అసెంబ్లీలో స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు అన్నారు. అసెంబ్లీలో జరిగిన ఈ సంఘటనపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. గవర్నర్ ప్రసంగిస్తున్న సమయంలో ఈ విధంగా వ్యవహరించడం సభ్య సమాజం సిగ్గుపడాల్సిన విషయం అన్నారు. శాసనసభ ప్రజాస్వామ్యంలో ఉన్నతమైన వేదికగా, అతిథిగా ఆహ్వానించిన గవర్నర్‌కి ఇవ్వాల్సిన బాధ్యత సభ్యులందరిదని గుర్తు చేశారు. ఒక ముఖ్యమంత్రిగా, పార్టీ అధ్యక్షుడిగా, పార్లమెంటు సభ్యుడిగా పనిచేసిన వ్యక్తి సభ్యత మర్చిపోయి ప్రవర్తించడం బాధాకరమని స్పీకర్ అయ్యన్నపాత్రుడు వ్యాఖ్యానించారు.

ప్లకార్డులు పట్టుకొని పోడియం వద్ద కాగితాలు చింపి విసరడం, ఉన్నత పదవిలో ఉన్న వ్యక్తిని అవమానించేలా ప్రవర్తించడం

సంప్రదాయ విరుద్ధమని స్పష్టం చేశారు. ఇది ప్రజాస్వామ్య పద్ధతి కాదని, సీనియర్ నేత బొత్స సత్యనారాయణ తప్పును తప్పు అని చెప్పకుండా, వారిని ప్రోత్సహించడం మరింత విచారకరమని అన్నారు. ఇటువంటి సంఘటనలు రాబోయే రోజుల్లో జరగకుండా చూడాల్సిన బాధ్యత సభ్యులందరిదని సూచించారు. ఆ విధంగా ప్రవర్తించిన సభ్యులు ఇప్పటికైనా విజ్ఞతగా, రాజ్యాంగం అనుగుణంగా ప్రవర్తించాలని స్పీకర్



హితవు పలికారు. ప్రజలు ఇవన్నీ గమనిస్తూనే ఉన్నారని హెచ్చరించారు.

ఇదే సందర్భంలో, అసత్య ప్రచారంపై కూడా స్పందించిన ఆయన, జరగని శిక్షణా తరగతులకు కోట్ల రూపాయలు ఖర్చు అయ్యాయని ప్రచారం చేయడం దురదృష్టకరమన్నారు. సాక్షి పత్రికలో ప్రచురించిన అసత్య వార్తపై సభా హక్కుల కమిటీ విచారణ జరిపి, తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రెండు రోజుల పాటు శాసనసభ సభ్యులకు శిక్షణా తరగతులు నిర్వహించేందుకు పార్లమెంట్ స్పీకర్ ముఖ్య అతిథిగా రావాల్సి ఉండగా, ఎమ్మెల్సీ ఎన్నికల కారణంగా ఆ కార్యక్రమాన్ని వాయిదా వేసిన విషయాన్ని ఆయన స్పష్టం చేశారు. పార్లమెంట్ స్పీకర్ తన సొంత డబ్బుతోనే విమాన టికెట్ కొనుగోలు చేసిన విషయాన్ని గుర్తుచేశారు. సభా హక్కుల కమిటీ దీనిపై తుది నిర్ణయం తీసుకుంటుందని స్పీకర్ అయ్యన్నపాత్రుడు స్పష్టం చేశారు.

## వ్యవసాయ భూమి నుంచి 'శ్రీ సిటీ'కి మట్టి అక్రమ రవాణా!

- వివిధ సమస్యలతో గ్రీవెన్స్‌కు వచ్చిన బాధితులు
- అర్జీలు స్వీకరించి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేసిన నేతలు

**మంగళగిరి, మహానాడు:** తన మామ నుండి వారసత్వంగా తన భర్తకు రావాల్సిన భూములు పశ్చిమ గోదావరి జిల్లా మొగల్తూరులో ఉన్నాయని.. వాటిని తన చిన్నమామ కుమారుడు కబ్జా చేసి విక్రయిస్తున్నాడని టి.శారదావతి అనే మహిళ గ్రీవెన్స్ లో ఫిర్యాదు చేశారు. దీనిపై అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడంలేదని... దయ చేసి తమకు రావాల్సిన ఆస్తులను అన్యాక్రాంతం కాకుండా తమకు దక్కేలా చూడాలని ఆమె కోరారు. టీడీపీ కేంద్ర కార్యాలయంలో మంగళ







వారం నిర్వహించిన ప్రజా వినతుల స్వీకరణ కార్యక్రమంలో అనంతపురం టీడీపీ పార్లమెంట్ అధ్యక్షుడు వెంకట శివుడు యాదవ్, బ్రాహ్మణ సాధికార సమితి కన్వీనర్ బుచ్చి రాంప్రసాద్‌లకు అర్జీ ఇచ్చి అభ్యర్థించారు.

- కృష్ణా జిల్లా, పెనమలూరు మండలం చోడవరం గ్రామానికి చెందిన జగదీష్ బాబు విజ్ఞప్తి చేస్తూ.. తమ భూమిని 22ఏ లో పెట్టారని.. దీన్ని తొలగించమని సబ్ రిజిస్ట్రార్ తహశీల్దార్‌ను ఆదేశించినా ఎమ్మార్వో పట్టించుకోవడం లేదని. దయ చేసి తమ భూమిని 22ఏ నుండి తొలగించి తమ సమస్యను పరిష్కరించాలని గ్రీవెన్స్‌లో నేతలకు అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేశారు.
- తిరుపతి జిల్లా, సత్యవేడు మండలం గొల్లపాలెం గ్రామానికి చెందిన ఏ. కరుణాగరన్ విజ్ఞప్తి చేస్తూ.. తమకు చెందిన వ్యవసాయ భూమిలో శ్రీ సిటీకి చెందిన వారు అక్రమంగా మట్టిని తోలుకు వెళు_న్నారని.. దయ చేసి దీనిపై విచారించి వారిపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశాడు.
- ప్రకాశం జిల్లా, కంభం మండలం తురిమెళ్ల గ్రామానికి చెందిన కె. రామ్ ప్రసాద్ విజ్ఞప్తి చేస్తూ.. తమ జేజినాయన నుండి తమకు వారసత్వంగా వచ్చిన భూమిని ఆన్ లైన్ చేయమంటే ఎమ్మార్వో కార్యాల సిబ్బంది పట్టించుకోవడం లేదని.. సబ్ కలెక్టర్ ఉత్తర్వులను కూడా పక్కన పెట్టి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని.. దయ చేసి తమ భూమిని ఆన్ లైన్ చేసేలా చూడాలని గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేశారు.
- సత్యసాయి జిల్లా, బత్తులపల్లి మండలం పోట్లమర్రి గ్రామంలోని ఎస్సీ, బీసీ కాలనీల్లో మంచినీటి సమస్య తీవ్రంగా ఉందని.. దయ చేసి సమస్య పరిష్కారాని బోరు వేయాలని అలాగే గ్రామంలో డ్రైనేజ్ సమస్య పరిష్కారానికి కాలువల నిర్మాణం చేపట్టాలని తెలుగు యువత మండల అధ్యక్షుడు మోహన్ గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేశారు.
- కడప జిల్లా, సీకే దిన్నె మండలానికి చెందిన తిరుపాల్ నాయక్ విజ్ఞప్తి చేస్తూ.. తమకు గతంలో ప్రభుత్వం ఇచ్చిన భూమిని అగ్ర కులస్తులు ఆక్రమించుకొని కంచె వేశారని దీనిపై అధికారులు విచారించి తమకు న్యాయం చేయాలని వేడుకున్నారు.

## జాబ్ క్యాలెండర్ ఇచ్చి ఉద్యోగాలు భర్తీ చేయాలి

- ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలా రెడ్డి డిమాండ్

**విజయవాడ, మహానాడు:** శాసన సభ బడ్జెట్ సమావేశాల్లో గవర్నర్ ప్రసంగం పూర్తిగా సత్యదూరం. ప్రజల అంచనాలకు భిన్నంగా 30 మోసాలు, 60 అబద్ధాలు అనే సామెతను తలపించింది. గవర్నర్ తో అబద్ధాలు చెప్పించారు. కూటమి కరపత్రాన్ని చదివించారు. అరచేతిలో వైకుంఠం చూపించడం తప్పా.. మ్యానిఫెస్టో హామీల అమలుపై స్పష్టమైన ప్రకటన ఎక్కడా లేదు. ఎనిమిది నెలలు దాటినా ఇచ్చిన హామీలు ఎప్పటి నుంచి అమలు చేస్తారో చెప్పలేదు. సూపర్ సిక్స్ పథకాలపై క్లారిటీ లేనే లేదని ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలా రెడ్డి విమర్శించారు. ఈ మేరకు ఆమె మంగళవారం మీడియాతో మాట్లాడారు.

జాబ్ క్యాలెండర్ లాంటి మిగతా హామీలపై అసలు ప్రస్తావనే లేదు. రాష్ట్ర పునర్ నిర్మాణం అంటూ కాలయాపన తప్పా.. పథకాలను అమలు చేస్తారని ఎదురుచూస్తున్న ప్రజలకు.. గవర్నర్ ప్రసంగం తీవ్ర నిరాశను మిగిల్చింది. రూ.6.5లక్షల కోట్ల పెట్టుబడులు రాష్ట్రానికి వచ్చాయని అబద్ధాలు చెప్పారు. నాలుగు లక్షల ఉద్యోగ అవకాశాలు కల్పించామని అభూత కల్పన సృష్టించారు. తొలి సంతకం పెట్టిన మెగా డీఎస్సీ భర్తీ చేయకుండా ఉద్యోగాలు ఇచ్చినట్టు గొప్పలు చెప్పుకొన్నారు. ఆరోగ్య శ్రీ, ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలు చెల్లించకుండా .. విద్యా, వైద్య రంగాలను ఉద్ధరించినట్టు అసత్యాలు పలికారు. గిట్టుబాటు ధర లేక, ప్రకృతి విపత్తులతో రైతులు తీవ్రంగా నష్టపోతే, రాష్ట్ర రైతాంగం సుభిక్షంగా ఉందని చెప్పడం శుద్ధ అబద్ధం. జలయజ్ఞం కింద చేపట్టిన దాదాపు 30 ప్రాజెక్టులు దశాబ్ద కాలంగా మూలుగుతుంటే వాటిని పూర్తి చేసే చిత్తశుద్ధి కూడా కూటమి ప్రభుత్వానికి లేదు.

రూ.3వేల నిరుద్యోగ భృతి కోసం 50 లక్షల మంది యువత 84 లక్షల మంది విద్యార్థులు తల్లికి వందనం పథకం కోసం ఎదురు చూస్తున్నారు. ఎకరానికి రూ.20 వేలు ఇచ్చే అన్నదాత సుఖీభవ పథకం



కోసం 54 లక్షల మంది రైతులు.. ఉచిత ప్రయాణం, నెలకు రూ.1500 ఇచ్చే మహాశక్తి పథకం కోసం కోటి మంది మహిళలకు ఎదురుచూపులు తప్పడం లేదు. పేదవాళ్లకు సొంత ఇంటి కోసం చేపట్టిన టిడ్కో ఇళ్లను త్వరితగతిన పూర్తి చేసి లబ్ధిదారులకు అందించడం లేదు. అందుకే ఈ నెల 28న ప్రవేశపెట్టే బడ్జెట్ ప్రజల ఆశయాలకు అద్దంపట్టేలా ఉండాలని, సూపర్ సిక్స్ హామీలను ఈ ఏడాది నుంచే అమలు చేసేలా నిధులు కేటాయించాలని, జాబ్ క్యాలెండర్ ఇచ్చి ఉద్యోగాలు భర్తీ చేయాలని కాంగ్రెస్ పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నాం.

## వీసీలను ఎవరో బెదిరించారో చెప్పండి.. ఛాలెంజ్ చేస్తున్నా..!

- బెదిరించడం, భయపెట్టడం మీకు అలవాటు
- అనవసరమైన ఆరోపణలు వద్దు
- ఎమ్మెల్సీ చంద్రశేఖర్ రెడ్డి ఆరోపణలపై మంత్రి నారా లోకేష్ కౌంటర్

**అమరావతి, మహానాడు:**
వీసీలను బెదిరించి రాజీనామాలు చేయించామని ఆధారాలు ఇవ్వండి, ఇప్పుడే విచారణకు ఆదేశిస్తా, అనవసరమైన ఆరోపణలు చేయడం కాదు, ఆరోపణలు నిరూపించాలని మంత్రి నారా లోకేష్ సవాల్ విసిరారు. 19 మంది వైస్ చాన్సలర్లలో ఒకేసారి 17మందివీసీలను బలవంతంగా రాజీనామా చేయించారని ఎమ్మెల్సీ చంద్రశేఖర్ రెడ్డి చేసిన వ్యాఖ్యలకు మంత్రి లోకేష్ తీవ్ర అభ్యంతరం వ్యక్తంచేస్తూ... వైస్ చాన్సలర్లను మేం బెదిరించడం ఏమిటి? గవర్నర్ ఆధ్వర్యంలో యూనివర్సిటీలు నడుస్తాయి. ఎవరు బెదిరించారో చెప్పమనండి.

గతంలో ఏపీపీఎస్సీ చైర్మన్‌ను రూంలోకి వెళ్లకుండా తాళం వేశారు. మీరా మాట్లాడేది? మీ వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలి. వీసీలు తప్పుచేశారు కనుకే రాజీనామా చేసి వెళ్లిపోయారు. ఎవరు బెదిరించారో చెప్పండి, నేను ఛాలెంజ్ చేస్తున్నాను. ఏపీపీఎస్సీ చైర్మన్ ఎందుకు రాజీనామా చేశారో చెప్పండి. వీసీ పదవులకు కోసం 500 మంది దరఖాస్తు చేశారు. గత ప్రభుత్వం మాదిరి వసీ పోస్టులను ఒకేవర్గానికి కట్టబెట్టలేదు. సామాజిక న్యాయం చేశాం. విద్యావేత్తలకు వీసీలుగా



నియమించాం. గతంలో ఏపీపీఎస్సీ చైర్మన్ రూమ్ కి తాళాలు వేశారు. బెదిరించడం, భయపెట్టడం, బయటకు పంపడం మీ అలవాటు. ముఖ్యమంత్రి సభలకు మీలా మేం స్కూలు పిల్లలను పంపలేదని మంత్రి లోకేష్ తీవ్రస్థాయిలో దుయ్యబట్టారు. పరదాలు కట్టుకొని తిరగడం, తీర్పులు చెప్పిన జడ్జిల భార్యలపై పోస్టులు పెట్టడం మీ వాళ్లకు అలవాటు, ఈ కేసులో ఇప్పటికే కొందరు జైలులో ఉన్నారని మంత్రి లోకేష్ చెప్పారు.

## అటవీ ప్రాంతాల్లోని ఆలయాలకు వెళ్ళేవారికి రక్షణ కల్పించండి

- ఏనుగులు సంచరించే ప్రాంతాల్లో ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయాలి
- ఏఐ, అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించండి
- ఇతర రాష్ట్రాల్లో అనుసరిస్తున్న విధానాలు పరిశీలించాలి
- గుండాల కోన దుర్ఘటన నేపథ్యంలో అటవీ శాఖ ఉన్నతాధికారులు, అన్నమయ్య కలెక్టర్, ఎస్పీ, డి.ఎఫ్.ఓ.లతో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, అటవీ పర్యావరణ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ సమీక్ష



**అమరావతి, మహానాడు:** మహా శివరాత్రి రానున్న క్రమంలో అటవీ ప్రాంతంలో ఉన్న గుండాల కోన శివాలయానికి వెళ్ళిన ముగ్గురు భక్తులు ఏనుగుల తొక్కిసలాటలో దుర్మరణం పాలవడం బాధాకరమని, ఇటువంటి దుర్ఘటనలు నివారించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, అటవీ పర్యావరణ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ అటవీ శాఖ అధికారులను ఆదేశించారు. మహా శివరాత్రి సందర్భంగా అటవీ ప్రాంతాల్లోని ఆలయాలకు వెళ్ళేవారి రక్షణకు తగిన చర్యలు చేపట్టాలని, పోలీసు, దేవాదాయ, రెవెన్యూ శాఖలతో సమన్వయం చేసుకోవాలని స్పష్టం చేశారు.

అన్నమయ్య జిల్లా కోడూరు అటవీ రేంజిలోని గుండాల కోన దగ్గర ఏనుగులు తొక్కేయడంతో ముగ్గురు మృతి చెందగా, మరో ఇద్దరు గాయపడ్డారు. ఈ నేపథ్యంలో మంగళవారం తన క్యాంపు కార్యాలయంలో అటవీ శాఖ ఉన్నతాధికారులు, అన్నమయ్య కలెక్టర్, ఎస్పీలతో సమీక్ష నిర్వహించారు. మృతుల కుటుంబాలకు, గాయపడిన వారి కుటుంబాలకు తీవ్ర సానుభూతి తెలిపారు.


ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ అటవీ, వన్యప్రాణి సంరక్షణ అధికారులతో పలు అంశాలపై చర్చించారు. ఏనుగులు సంచరించే ప్రాంతాలలోని ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ రక్షణ కల్పించాలన్నారు. కర్ణాటకలో ఏఐ పరిజ్ఞానాన్ని వినియోగిస్తున్నారనీ, అదే విధంగా ఇతర సాంకేతిక పరిజ్ఞానాలను, విధానాలను పరిశీలించి అమలు చేయాలని ఆదేశించారు. ఏనుగుల కదలికలు ఉన్న ప్రాంతాలలో రైల్వే లైన్ బారికేడింగ్ చేయాలన్నారు.

ఏనుగుల కదలికను ట్రాక్ చేయడానికి రేడియో కాలరింగ్, ఇతర అధునాతన ముందస్తు హెచ్చరిక వ్యవస్థలను ఏర్పాటు చేయాలని సూచించారు. స్థానిక నివాసితులతోపాటు, అటవీ ప్రాంతాల్లోని ఆలయాలకు వెళ్ళే యాత్రికులకు ఏనుగుల ప్రవర్తన, తీసుకోవాల్సిన జాగ్రత్తలు, భద్రత చర్యల గురించి అవగాహన కల్పించేదుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని తెలిపారు. మానవుల భద్రత-వన్యప్రాణుల సంరక్షణ.. రెండు అంశాలను పరిగణనలోకి తీసుకొని భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలను పునారావృతం కాకుండా దీర్ఘకాలిక పరిష్కారాలను కనుగొని నివేదిక ఇవ్వాలని అటవీ, వన్యప్రాణి సంరక్షణ అధికారులను ఆదేశించారు.

ఈ సమావేశంలో ప్రిన్సిపుల్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ చిరంజీవి చౌదరి, ఉన్నతాధికారులు ఎ.కె.నాయక్, డాక్టర్ శాంతిప్రియ పాండే, బి.ఎన్.ఎన్.మూర్తి పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్నమయ్య కలెక్టర్ చామకూరి శ్రీధర్, ఎస్పీ విద్యాసాగర్ నాయుడు, డిఎఫ్ఓ జగన్నాథ్ సింగ్ హాజరయ్యారు.

## క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలి

- ఏనుగుల దాడిలో భక్తుల మృతి విచారకరం
- వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్




**అమరావతి, మహానాడు:** అన్నమయ్య జిల్లా ఓబులవారిపల్లె మండలం గుండాలకోన ఆలయం వద్ద ఏనుగుల దాడిలో గాయపడిన భక్తులకు మెరుగైన వైద్యాన్ని అందించాలని వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ఉన్నతాధికారులను ఆదేశించారు. ప్రాణాలు కోల్పోయిన భక్తుల కుటుంబాలకు ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తున్నాను. ఈ దురదృష్టకర సంఘటన... తీవ్ర దిగ్భ్రాంతిని కలిగించింది.

ఇదే దాడిలో మరికొందరు గాయపడడంపై విచారాన్ని వ్యక్తం చేస్తున్నాను. క్షతగాత్రులకు మెరుగైన వైద్యాన్ని అందించాలని అధికారుల్ని ఆదేశించా, బాధిత కుటుంబాల్ని ప్రభుత్వం ఆదుకుంటుందని మంత్రి భరోసా ఇచ్చారు.

**ఆటో ప్రమాదం విచారకరం:** పల్నాడు జిల్లా, సత్తెనపల్లి మండలం, కట్టమూరు గ్రామం వద్ద జరిగిన ఆటో ప్రమాదంలో ఎనిమిది మంది గాయపడడం విచారకరం... పరిస్థితి కాస్త విషమంగా ఉన్న ఒకరిని గుంటూరు సర్వజన ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారని మంత్రి సత్యకుమార్ మీడియాకు తెలిపారు. బాధితులకు ప్రభుత్వం అండగా నిలుస్తుంది. గాయపడిన వారికి మెరుగైన వైద్యసేవల్ని అందించాలని వైద్య అధికారుల్ని ఆదేశించినట్టు ఆయన తెలిపారు.

## దళితుల్ని చంపి, డోర్ డెలివరీలు చేసిందెవరో ప్రజలకు తెలుసు!

- రాష్ట్ర ప్రయోజనాల కోసం బేషరతుగా కేంద్రానికి మద్దతు
- స్టీల్ ప్లాంట్‌ను కాపాడుకున్నాం, రైల్వే జోన్ తెచ్చుకున్నాం
- అమరావతి, పోలవరం ప్రాజెక్టులకు నిధులు సాధించాం
- శాసనమండలిలో వైసీపీ సభ్యుల వ్యాఖ్యలకు లోకేష్ సమాధానం



**అమరావతి, మహానాడు:** రాష్ట్ర ప్రయోజనాల కోసం బేషరతుగా చంద్రబాబు, పవన్ కల్యాణ్ కేంద్రానికి మద్దతు ఇస్తున్నారని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు చెప్పే తీర్మానంపై ఎమ్మెల్సీ వరుదు కల్యాణి చేసిన వ్యాఖ్యలకు మంత్రి నారా లోకేష్ తీవ్రంగా అభ్యంతరం వ్యక్తంచేస్తూ... మేం పదవులు అడగలేదు, రాష్ట్రాన్ని కాపాడాలని మాత్రమే కోరాం.

విశాఖ ఉక్కు పరిరక్షణకు రూ.13వేల కోట్లు తెచ్చాం, స్టీల్ ప్లాంట్ ను కాపాడుకున్నాం, రైల్వే జోన్ తీసుకువచ్చాం, పోలవరం, అమరావతికి నిధులు తెచ్చాం, పోలవరాన్ని గాలికివదిలేస్తే నిధులు తెచ్చాం, ఇదీ మా చిత్తశుద్ధి. ఇప్పుడు డబుల్ ఇంజన్ సర్కార్ వచ్చింది, కేంద్ర ప్రభుత్వ సహకారం ఏపీకి చాలా అవసరం. మేం అన్ కండిషనల్ గా ఎన్డిఎలో చేరాం.

అయిదేళ్లలో మీరు తీసుకురాలేని నిధులు మేం తొమ్మిది నెలల్లో తెచ్చాం. రాష్ట్ర సర్వతో ముఖాభివృద్ధికి చిత్తశుద్ధితో కృషిచేస్తున్నామని మంత్రి లోకేష్ స్పష్టంచేశారు. కూటమి ప్రభుత్వం వచ్చాక 6.5లక్షల కోట్లపెట్టుబడులు పెట్టడానికి ఒప్పందాలు కుదుర్చుకున్నాం, ప్రాజెక్టులు గ్రౌండ్ అవుతున్నాయి.

ఇప్పుడు పెట్టుబడులు పెడితే ఉద్యోగాలు వచ్చేసరికి రెండు, మూడేళ్ళు పడుతుంది. ఉద్యోగావకాశాలు కల్పించామని మాత్రమే మేం చెప్పాం, ఉద్యోగాలిచ్చామని ఇచ్చామని మేం చెప్పలేదని వివరణ ఇచ్చారు. దళితుల గొంతు నొక్కుతున్నారని వైసీపీ సభ్యులు చేసిన ఆరోపణలకు మంత్రి లోకేష్ తీవ్రంగా స్పందిస్తూ... దళితులపై దాడులు చేసింది ఎవరో, చంపి డోర్ డెలివరీలు చేసిన వారు ఎవరో ప్రజలందరికీ తెలుసునని లోకేష్ అన్నారు.

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || బుధవారం 26, ఫిబ్రవరి 2025 ||




## మంగళగిరిలో పారిశుద్ధ్య పనులు తనిఖీ

- బ్రహ్మోత్సవాల భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగనీయొద్దు
- అధికారులకు కమిషనర్ అలీంబాషా ఆదేశం

**మంగళగిరి, మహానాడు:** మంగళగిరి–తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధిలో పారిశుద్ధ్యం మెరుగుకు తీసుకుంటున్న చర్యల్లో భాగంగా నగరపాలక సంస్థ కమిషనర్ ఎస్. అలీంబాషా వేకువజామునే క్షేత్రస్థాయి పర్యటన చేస్తున్నారు. మంగళవారం తొలుత మంగళగిరిలో వైభవంగా జరగనున్న శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి బ్రహ్మోత్సవాల దృష్ట్యా రోడ్లు, పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. అనంతరం వడ్డేశ్వరంలో మోడల్ డెయిరీ వద్ద డ్రెయిన్ ఏర్పాటుకు ప్రాంతాన్ని పరిశీలన చేసి తగు చర్యలు చేపట్టి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఇంజినీరింగ్ అధికారులకు ఆదేశించారు.

మహా శివరాత్రి సందర్భంగా భక్తుల సౌకర్యార్థం సీతానగరం ఘాట్ వద్ద చేయవలసిన ఏర్పాట్లను పరిశీలించి పారిశుధ్యం, లైట్లు, తదితర అంశాల దృష్ట్యా సిబ్బందికి సూచించి, వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అనంతరం ఉండవల్లిలో గల అన్నక్యాంటీన్‌ను సందర్శించారు. పరిశుభ్రత, అల్పాహారం పంపిణీ తీరు పరిశీలించారు.



## ఏనుగుల దాడిలో భక్తుల మృతిపై సీఎం చంద్రబాబు దిగ్భ్రాంతి



**అమరావతి, మహానాడు:** అన్నమయ్య జిల్లా ఓబులవారిపల్లె మండలం గుండాలకోన ఆలయం వద్ద ఏనుగుల దాడిలో భక్తులు ప్రాణాలు కోల్పోవడంపై ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఇదే దాడిలో మరికొందరు గాయపడిన ఘటనపై సీఎం విచారం వ్యక్తం చేశారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని అధికారులకు సూచించారు. బాధిత కుటుంబాలను ఆదుకుంటామని సీఎం ప్రకటించారు.

## అధికారులతో మంత్రి బాల వీరాంజనేయస్వామి సమీక్ష

**వెలగపూడి, మహానాడు:** సాంఘిక సంక్షేమశాఖ అధికారులతో ఆ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి సమీక్ష నిర్వహించారు. మంగళవారం వెలగపూడి సచివాలయంలో అధికారులతో మంత్రి సమావేశమై శాఖాపరమైన పలు అంశాలపై



మాట్లాడారు. ప్రస్తుతం అసెంబ్లీ జరుగుతున్న నేపథ్యంలో ప్రశ్నోత్తరాలకు సంబంధించిన సమాచారాన్ని సిద్ధం చేయాలన్నారు. గురుకుల విద్య, పీఎం.ఏజే.ఏవై నిధులు, ఉచిత డీఎస్సీ కోచింగ్ వంటి అంశాలపై మంత్రి సమీక్షించారు. వీటితో పాటు విజయవాడలోని అంబేద్కర్ స్మృతి వనం పైనా ఏపీఐఐసీ అధికారులతో మంత్రి చర్చించారు. ఈ సమీక్షలో సాంఘిక సంక్షేమ శాఖ కార్యదర్శి ఎం.ఎం. నాయక్, డిప్యూటీ డైరెక్టర్ లావణ్య వేణి, ఏపీఐఐసీ ఎండీ అభిషిక్త్ కిషోర్, ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ రెహమాన్, తదితరులు పాల్గొన్నారు.

## 'ఫైబర్' బాధ్యతలు ప్రవీణ్‌కు...

- ప్రభుత్వ ఉత్తర్వులు

**అమరావతి, మహానాడు:** ఏపీ ఫైబర్‌నెట్ కొత్త ఎండీగా ప్రవీణ్ ఆదిత్య నియామకమయ్యారు. ఈ మేరకు మంగళవారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రవీణ్ ఆదిత్య ఏపీ గ్యాస్, డ్రోన్ కార్పొరేషన్ల ఎండీగా ఉన్నారు. తదుపరి ఉత్తర్వుల వెలువడే వరకు ఈ అదనపు బాధ్యతల్లో కొనసాగుతారు.



గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో వేసవి దృష్ట్యా మంచినీటి సరఫరాలో అంతరాయం లేకుండా చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే గళ్ళా మాధవి నగర కమిషనర్ పులి శ్రీనివాస్‌ను మంగళవారం కోరారు.

## పరమేశ్వరుని దయతో 'పల్నాడు' సుభిక్షంగా ఉండాలి

- టీడీపీ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కొమ్మాలపాటి శ్రీధర్



**పల్నాడు, మహానాడు:** పరమేశ్వరుని అనుగ్రహంతో జిల్లా ప్రజలు సుభిక్షంగా ఉండాలని, మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా జిల్లా ప్రజలకు టీడీపీ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కొమ్మాలపాటి శ్రీధర్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ పర్వ దినాన్ని ప్రజలంతా భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. స్వామి ఆశీస్సులతో సీఎం చంద్రబాబు నేతృత్వంలో సంక్షేమ ఫలాలు ప్రజలకు సమృద్ధిగా అందుతున్నాయన్నారు.మహా శివరాత్రి రోజున స్వామి వారి ఉపవాస దీక్ష లో ప్రజలందరూ భక్తితో కొలిచి స్వామి వారి కృపకు పాత్రులు కావాలని, కోరిన కోర్కెలు నెరవేరాలి అని ఆకాంక్షించారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో వర్ధిల్లాలని శ్రీధర్ ఆకాంక్షించారు.



మాదిగ అమరవీరుల కుటుంబ సభ్యుల కాళ్లు కడిగిన ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజ నర్సింహా

# వైసీపీ.. బూతులు, దాడులు, దౌర్జన్యాలకు పర్యాయపదం!

- గవర్నర్ సుప్రీంకోర్టు జడ్జిగా ఉన్నప్పుడూ ఆయన్ను చూడటానికి వైసీపీ భయపడేది
- గత ఐదేళ్ల వైసీపీ విధ్వంసం అసెంబ్లీ ఘటనతో మరోసారి గుర్తుకొచ్చింది
- ఎన్ని ఆర్థిక ఇబ్బందులున్నా సంక్షేమం, అభివృద్ధిని ముందుకు తీసుకువెళ్తున్నాం
- విశాఖ ఉక్కు పరిరక్షణ కన్నా... పంపకాలకే వైసీపీ ప్రాధాన్యమిచ్చింది
- పరిశ్రమను వైసీపీ గాలికి వదిలేస్తే... మేం రక్షించుకున్నాం
- రాష్ట్ర పునర్నిర్మాణానికి కేంద్రం మద్దతు భేష్
- గత అటవీ మంత్రి అడవుల రక్షణ కంటే భక్షణకే ప్రాధాన్యమిచ్చారు
- అసెంబ్లీలో గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే ప్రసంగంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్

**అమరావతి, మహానాడు:** దేవాలయంలాంటి అసెంబ్లీలో గవర్నర్ ప్రసంగం ప్రతులు చింపి అసెంబ్లీలో నానా యాగి చేసిన వైసీపీ నాయకులు– గవర్నర్ అబ్దుల్ నజీర్ సుప్రీం కోర్టు న్యాయమూర్తిగా ఉండి ఉంటే కనీసం ఆయన వంక చూడడానికి కూడా భయపడేవారని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. బూతులకు, దాడులకు, దౌర్జన్యాలకు వైసీపీ పర్యాయపదంగా మారిందని చెప్పారు. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో మంగళవారం గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలుపుతూ పవన్ మాట్లాడారు.

"శాసనసభలో గవర్నర్ ప్రసంగం సమయంలో వైసీపీ నేతల విధ్వంసం చూస్తే.. వివేకానందరెడ్డి హత్య గుర్తొచ్చింది. నిన్న సభలో గొడవ జరుగుతుంటే.. వైసీపీ విధ్వంస విధానాలు గుర్తొచ్చాయి. ప్రజావేదిక కూల్చివేసిన తీరు, 200 పైచిలుకు ఆలయాలు కూల్చివేత, డాక్టర్ సుధాకర్ చనిపోయిన విధానం, జంగారెడ్డిగూడెం కల్తీసారా మరణాలు, సుప్రీంకోర్టు జడ్జిపై లేఖ రాయడం, హైకోర్టు న్యాయమూర్తులపై సోషల్ మీడియాలో విమర్శలు చేయడం, పత్రికాధిపతులపై దాడులు, మడ అడవుల విధ్వంసం, చంద్రబాబును 53 రోజులు జైల్లో పెట్టిన విధానం, అమరావతి రైతులను రక్తం వచ్చేట్టు కొట్టి, కేసులు పెట్టిన తీరు, తిరుపతి కల్తీ లడ్డూ ఘటనలు గుర్తొచ్చాయి. వైసీపీ అసెంబ్లీలోనే ఈ స్థాయిలో ప్రవర్తిస్తే.. బయట కూడా ఇలాంటి గొడవలే జరుగుతాయి. ఇది మారాలి అని ప్రజలకు చెబితే.. మనల్ని అత్యధిక మెజార్టీతో ఇక్కడ కూర్చోబెట్టారు. అయినా ఇప్పటికి వైసీపీ వాళ్ళ బుద్ధి మాత్రం మారలేదు.

### గవర్నర్ అంటే అంత అగౌరవమా?

గవర్నర్ ప్రసంగిస్తుంటే వైసీపీ నేతలు దారుణంగా ప్రవర్తించారు. ఇలాంటి నేతలను ఇన్నేళ్ళుగా చంద్రబాబునాయుడు ఎలా తట్టుకుని నిలబడగలిగారా? అని.. నిన్నటి ఘటన తర్వాత నాకనిపించింది. ఆయనకు హ్యాట్సాఫ్.. అలాంటి వారిని ఎదుర్కోవాలంటే ఎంతో ధైర్యం, తెగువ ఉండాలి. నిన్న సభలో గొడవ చేసిన వైసీపీ నేతలు .. గవర్నర్ సుప్రీంకోర్టు జడ్జిగా ఉన్నప్పుడు ఆయన కళ్లలోకి చూడగలిగేవారా? చట్టాలు చేయాల్సిన వారే ఉల్లంఘిస్తే ఎలా? నిబంధనలు మాకు పట్టవనేలా వైసీపీ నాయకులు ప్రవర్తిస్తున్న తీరు ప్రజలంతా గమనిస్తున్నారు. గత ఐదేళ్లుగా వారు చేసిన అరాచకాలు, దౌర్జన్యాలు, గొడవలు భరించలేకే ప్రజలు మా మీద నమ్మకంతో ఇంతటి బాధ్యతనిచ్చారు. పరిపాలనలో సమూల మార్పులు తెస్తున్నాం. ప్రభుత్వానికి తన ప్రసంగం ద్వారా దిశా నిర్దేశం చేసిన గవర్నర్ కి ధన్యవాదాలు. గత వైసీపీ పాలనలో ఎన్ని ఇబ్బందులుపెట్టినా బలంగా నిలబడగలిగామంటే ప్రజలకు మంచి చేయాలన్న బలమైన ఆకాంక్షే కారణం.

2024 ఎన్నికల తర్వాత మొదటి అసెంబ్లీ సమావేశంలోనే వైసీపీ నాయకులకు తగిన గౌరవం ఇవ్వాలని సీఎం అందరికీ చెప్పారు. అదే బాధ్యతతో మేం మెలుగుతున్నాం. భవిష్యత్తులోనూ ఇదే ప్రజాస్వామ్య స్ఫూర్తిని నింపుకొని సభలో హుందాతనం ప్రదర్శిస్తాం. నిన్న సభలో వైసీపీ చేసిన రార్ధాంతానికి గవర్నర్ ఇబ్బందిపడి ఉంటే ఆయనకు ప్రభుత్వం తరపున మనస్ఫూర్తిగా క్షమాపణలు చెబుతున్నాను.

### విశాఖ స్టీల్ ప్లాంట్ విషయంలో వైసీపీది నాటకం

గత ప్రభుత్వం విశాఖ స్టీల్ ప్లాంట్‌ను కాపాడేందుకు దృష్టి పెట్టకపోగా– విశాఖ స్టీల్ ప్లాంట్ ను ప్లాట్లుగా చేసి అమ్మేసేందుకు పన్నాగం పన్నింది. గత ప్రభుత్వంలో కేంద్రానికి అన్ని బిల్లుల్లోనూ మద్దతు ఇచ్చిన వైసీపీ నాయకులు కనీసం విశాఖ స్టీల్ ప్లాంట్ కాపాడే ప్రయత్నం కూడా చేయలేదు. అడగలేదు. 32 మంది బలిదానాలతో వచ్చిన విశాఖ స్టీల్ ప్లాంటు పెట్టుబడుల ఉపసంహరణ చేయాలని కేంద్రం భావిస్తే – వైసీపీ అప్పట్లో మద్దతు తెలిపింది. అఖిలపక్షం వేయమని మేం కోరితే మా మాటను ఖాతరు చేయలేదు.



విశాఖ స్టీల్ ప్లాంట్ కార్మికులను, నాయకులను మోసం చేసేలా వైసీపీ నాయకులు కుటిల యత్నాలు చేశారు. మేమంతా ఆంధ్రులం అనే భావన రాష్ట్రంలో ఒక్క స్టీల్ ప్లాంట్ విషయంలోనే బలంగా వినిపిస్తోంది. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ వద్దు అని ఢిల్లీ వెళ్ళిన ప్రతిసారీ కేంద్ర నాయకులను కోరాము. ఉక్కు కర్మాగారాన్ని మిగిలిన పరిశ్రమల్లా చూడొద్దని, దీన్ని ఆంధ్రులందరి ఆత్మ గౌరవ సమస్యగా, భావోద్వేగ విషయంగా చూడాలని పలుమార్లు తెలిపాము.

స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ వద్దని బలంగా చెప్పాం. 2024లో కూటమి ప్రభుత్వం విజయం తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, నేను పలుమార్లు కేంద్ర పెద్దల దృష్టికి ప్రైవేటీకరణ వద్దని, ప్లాంటుని కాపాడాలని కోరడంతోనే కేంద్రం సానుకూలంగా స్పందించింది. ప్లాంటుకు సంబంధించి కేంద్రం నుంచి ఆర్థిక సాయాన్ని పొందగలిగాం. వైసీపీ ప్లాంటు సమస్యను గాలికి వదిలేస్తే మేం గాడిన పెట్టాం. విశాఖ స్టీల్ ప్లాంట్ వాసులకు భరోసా కల్పించగలిగాం.

### అభివృద్ధిలో వడివడిగా ముందుకు వెళ్తున్నాం

గత ప్రభుత్వం రాజధాని విషయంలో మూడు ముక్కలాట ఆడింది. దొరికిన చోట దొరికినట్లు రాష్ట్ర అభివృద్ధి ఫలాలను పణంగా పెట్టి అప్పులు చేసింది. రాష్ట్ర ఆర్థిక సుస్థిరత పూర్తిగా నాశనం అయ్యింది. ఇలాంటి కీలకమైన సమయంలో మళ్లీ రాష్ట్ర పురోభివృద్ధి కోసం ఒక ప్రణాళికతో పని చేస్తున్నాం. జవాబుదారీతనంతో ముందుకు వెళ్తున్నాం. పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖల్లో పల్లెపండుగ పేరుతో రూ. 4,500 కోట్లు ఖర్చు చేసి 30 వేల పనులు చేపట్టగలిగాం. వైసీపీ తన ఐదేళ్ల పాలనలో 1800 కిలోమీటర్ల సీసీ రోడ్లు వేస్తే, కూటమి ప్రభుత్వం వచ్చిన ఆరు నెలల్లోనే 4,300 కిలోమీటర్లు సీసీ రోడ్లు వేసింది.

వైసీపీ హయాంలో ఐదేళ్లలో కేవలం 267 గోకులాలు నిర్మిస్తే, కూటమి ప్రభుత్వ హయాంలో ఆరు నెలల్లోనే 22,500 గోకులాలు నిర్మించాం. జల్ జీవన్ మిషన్ నిధులను, పనులను వైసీపీ ప్రభుత్వం నిర్వీర్యం చేసింది. పనికిరాని ప్రాంతాల్లో సైతం పైపు లైన్లు వేసి ఇష్టాను సారం బిల్లులు పెట్టుకున్నారు. ఇప్పుడు జల్ జీవన్ మిషన్ పనులను ఒక విజన్‌తో పట్టాలెక్కిస్తున్నాం. మొత్తం పనుల్లో రూ. 54 వేల కోట్లు కావాలని ప్రతిపాదనలు పంపాం. దీనికి కేంద్రం సానుకూలంగా స్పందిస్తుందని భావిస్తున్నాం. పథకం గడువు తేదీని పెంచడం ఆనందకర విషయం.

### ఎన్నికల హామీలను నెరవేరుస్తున్నాం

ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నాం. రాష్ట్రంలో ఆర్థిక సమస్యలు మెండుగా ఉన్నాయి. వాటిని అధిగమించి ముందుకు వెళ్తున్నాం. యువతలో ఉన్న నైపుణ్యాలను వెలికి తీసేందుకు నైపుణ్య గణన చేస్తామని ఎన్నికల్లో చెప్పినట్టుగా కూటమి ప్రభుత్వం హామీ నెరవేరుస్తోంది. పైలెట్ ప్రాజెక్టుగా మంగళగిరి నియోజకవర్గంలో నైపుణ్య గణన జరగనుంది. పూర్తి పారదర్శకతతో తన మన తేడా లేకుండా కేవలం సమర్థత ఆధారంగా రాష్ట్రంలోని యూనివర్శిటీలకు వీసీలను నియమించడం స్వాగతించదగ్గ పరిణామం.

ఎన్నికల సమయంలో చెప్పినట్టుగా ప్రతి కుటుంబానికి రూ.25 లక్షల ఆరోగ్య బీమా అందించేందుకు కూటమి ప్రభుత్వం వేగంగా అడుగులు వేస్తోంది. గత ప్రభుత్వం పింఛన్ల పెంపును ఐదేళ్లు సాగదీస్తే కూటమి ప్రభుత్వం వచ్చిన వెంటనే ఒకేసారి రూ. వెయ్యి రూపాయిలు పెంచి ఆ హామీ నెరవేర్చాం. మహిళలకు ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకం కూడా వేగంగా అమలవుతోంది. రాష్ట్రంలో 50 శాతం పచ్చదనం పెంచేలా చర్యలు తీసుకుంటున్నాం. దీనికి ఓ పటిష్ట ప్రణాళికతో ముందుకు వెళ్తున్నాం.

మదపుటేనుగులను నియంత్రించేందుకు కుంకీ ఏనుగులు తెచ్చేందుకు కర్ణాటక ప్రభుత్వంలో మాట్లాడాం. నిన్న రాత్రి గుండాల కోన అటవీ ప్రాంతంలో జరిగిన ఏనుగుల తొక్కిసలాటలో భక్తులు మృతి చెందడం దురదృష్టకరం. అయితే కొందరు భక్తులు దగ్గర దారులు అనే భావనతో ఏనుగులు సంచరించే ప్రాంతంలోకి వెళ్లడం బాధాకరం. జనసంచారం అధికంగా ఉండే ప్రధాన దారుల్లో భక్తులు వెళ్లాలని కోరుతున్నాను.

### గత అటవీశాఖ మంత్రి 77 ఎకరాల అటవీ భూమి కబ్జా చేశారు

అటవీ శాఖ మంత్రి హోదాలో ప్రజలకు మేలు చేసి ప్రకృతి సంపద అయిన అడవులను కాపాడాలి. గత ప్రభుత్వంలోని అటవీ మంత్రి ఏకంగా 77 ఎకరాల అటవీ భూమి కబ్జా చేసి ఎస్టేట్ కట్టుకోవడం చూశాం. దీనిపై అటవీ శాఖ అధికారులు, రెవెన్యూ అధికారులు లెక్కలు తేల్చిన తర్వాత చట్టపరంగా చర్యలు తీసుకుంటాం. ఎర్రచందనం అక్రమ రవాణా నిరోధం, అమ్మకం విషయంలోనూ సరైన పద్ధతి అవలంభించలేదు. ఇటీవల కర్ణాటక నేను వెళ్లిన సమయంలో అక్కడ అధికారులు ఎర్రచందనం తమ ప్రాంతంలో పట్టుబడినప్పుడు తామే అమ్ముకుని ప్రభుత్వ ఖజానాకు జమ చేస్తున్నట్టు చెప్పారు. దీనిపై అప్పటి ప్రభుత్వం కనీసం ఎలాంటి చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు. ఈ విషయం కనీసం అప్పటి అటవీ శాఖ మంత్రికి కూడా తెలియదు. కేవలం భూముల కబ్జా గురించి మాత్రమే ఆలోచించే వారికి ఇవి ఎలా గుర్తు ఉంటాయి.

గిరిజన ప్రాంతాల్లో డోలీల ద్వారా ఆసుపత్రులకు చేర్చే మార్గాలు రహదారులుగా మారుతున్నాయి. ఏడు దశాబ్దాలుగా రోడ్డు లేని గిరిజన గ్రామాలకు రోడ్లు వస్తున్నాయి. ఇటీవల డోలీ ద్వారా తీసుకువెళ్లే ప్రాంతాల్లో రోడ్డు రావడంతో తొలిసారి అంబులెన్సు ఆ ప్రాంతానికి చేరుకుని ఓ గర్భిణిని కేవలం 8 నిమిషాల్లో ఆసుపత్రికి చేర్చడం ద్వారా ఆమె ఆరోగ్యకరమైన బిడ్డకు జన్మనిచ్చారు. ఇది కూటమి ప్రభుత్వం గర్వంగా చెప్పుకునే గొప్ప విషయం.

### కేంద్ర ప్రభుత్వానికి.. ప్రధాని శ్రీ నరేంద్ర మోదీకి ప్రత్యేక కృతజ్ఞతలు

అమరావతి రాజధాని నిర్మాణానికి, పోలవరం నిర్మాణ నిధులకు అలాగే రాష్ట్ర పురోగతికి అడుగడుగునా సహకరిస్తున్న కేంద్ర ప్రభుత్వానికి ముఖ్యంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కి నిండు మనసుతో కృతజ్ఞతలు చెబుతున్నాను. రాష్ట్రాన్ని గత ఐదేళ్లుగా చీకట్లోకి నెట్టేసిన పాలకుల పాపాల నుంచి బయటకు తీసుకువచ్చి మళ్లీ పురోభివృద్ధి దిశగా ముందుకు వెళ్తున్నాం.

రాష్ట్రానికి కొత్త కంపెనీలు, పరిశ్రమలు వస్తున్నాయి. యువతకు ఉద్యోగ అవకాశాలు పెరుగుతాయి. అభివృద్ధి, సంక్షేమం సమపాళ్లుగా వికసిత్ భారత్‌లో రాష్ట్ర ముందుకు వరసలో ఉండాలని ప్రయత్నిస్తున్నాం. ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబు నాయుడు గారి మార్గదర్శకంలో ఆయన సూచనలు సలహాలతో కూటమి ప్రభుత్వ ఎమ్మెల్యేలంతా రాష్ట్ర అభివృద్ధికి, సంక్షేమానికి కట్టుబడి పని చేస్తాం.

### ఎవరెన్ని మాటలన్నా మిత్రత్వం మాత్రం పొందికగా ఉంటుంది

సంకీర్ణ ప్రభుత్వంలో చాలా సవాళ్లు ఉంటాయి. రకరకాల మాటలు, అభిప్రాయాలు ఉంటాయి. కూటమి ప్రభుత్వంలో ఉన్న నాయకులను పార్టీలను ఎవరెవరు ఎన్నిరకాలుగా మాట్లాడినా మేమంతా కలిసి ఒకే కుటుంబంలా ఉంటామని బలంగా చెబుతున్నాం. రాష్ట్రం కోసం రాష్ట్ర ప్రజలు పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టే బాధ్యతను బలంగా తీసుకున్నాం. ఇంటికి పెద్దలాంటి గవర్నర్ నే ఇష్టానుసారం అగౌరవపరిచిన పార్టీలు ఉండకూడదు. ఇబ్బందులు వచ్చినా ప్రజల కోసం బలంగా నిలబడి ఉంటాం.

విభిన్న అంశాల పట్ల స్వీయ నియంత్రణతో ప్రభుత్వంలో బలంగా చర్చ జరగాలి అన్న సింగపూర్ మొదటి ప్రధాని లీ క్వాన్ యూ మాటలే మాకు ఆదర్శం. అసెంబ్లీలో ప్రతిపక్ష పాత్ర పోషించాల్సిన పార్టీ ముఖం చాటేసిన పరిస్థితిలో ప్రజల కోసం అధికార పక్షమే ప్రతిపక్షం పాత్ర పోషిస్తుంది. నా కంఠంలో ప్రాణం ఉన్నంతవరకు రాష్ట్ర సంక్షేమం ప్రజల మెరుగైన జీవన విధానం కోసమే నా ఆలోచనలు ఉంటాయి. మాకు ఎప్పటికప్పుడు తగు సూచనలు చేసి రాష్ట్రాభివృద్ధిలో మమ్మల్ని ముందుకు నడిపిస్తున్న గవర్నర్ కి హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను" అన్నారు.

# రిలయన్స్ సీబీజీ ప్లాంట్ల నిర్మాణ ప్రక్రియ వేగవంతం

- భూ కేటాయింపులు, మౌలిక వసతుల ఏర్పాటుపై మంత్రి సమీక్ష
- ప్లాంట్ల ఏర్పాటుకు పూర్తి సహకారం
- సీబీజీ ప్లాంట్ల నిర్మాణంతో 2.5 లక్షల మందికి ఉపాధి అవకాశాలు
- బంజర భూముల్లో సీబీజీ ప్లాంట్లు ఏర్పాటుతో రైతులకు అదనపు ఆదాయం
- స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌తో ఆంధ్రప్రదేశ్ కు మరిన్ని పెట్టుబడులు
- సీబీజీ ప్లాంట్లపై మంత్రి గొట్టిపాటి సమీక్ష

**అమరావతి, మహానాడు:** ఆంధ్రప్రదేశ్ లో రిలయన్స్ ఇండస్ట్రీస్ ఏర్పాటు చేయబోయే 500 కంప్రెస్ట్ బయో గ్యాస్ (సీబీజీ) ప్లాంట్ల నిర్మాణ ప్రక్రియను వేగవంతం చేయాలని మంత్రి గొట్టిపాటి రవికుమార్ అధికారులకు ఆదేశించారు.

సీబీజీ ప్లాంట్ల నిర్మాణానికి సంబంధించి రిలయన్స్ ప్రతినిధులు, ఇంధన శాఖ అధికారులతో సచివాలయంలో మంత్రి గొట్టిపాటి మంగళవారం సమీక్ష నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్‌లో సీబీజీ ప్లాంట్ల నిర్మాణానికి సంబంధించి రూ.65,000 కోట్లు పెట్టుబడి పెట్టడానికి రిలయన్స్ సంస్థ గతంలోనే రాష్ట్ర ప్రభు త్వంతో ఎంఓయు కుదుర్చుకుంది. ఈ నేపథ్యంలో ప్లాంట్ల నిర్మాణం ప్రారంభానికి అవసరమైన సంస్థాగత చర్యలపై సమావేశంలో చర్చించారు.

రాష్ట్రంలో తొలి దశలో ప్రకాశం, పల్నాడు జిల్లాల్లో బంజర భూముల్లో సీబీజీ ప్లాంట్లు ఏర్పాటు చేయాలని మంత్రి గొట్టిపాటి రవి కుమార్,



రిలయన్స్ ప్రతినిధులకు సూచించారు. ఈ క్రమంలో ప్రకాశం, పల్నాడు జిల్లాల కలెక్టర్లతో భూకేటాయింపుల ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. వ్యవసాయానికి అనుకూలంగా లేని బంజర భూములను గుర్తించాలని కోరారు. ప్లాంట్లను ఏర్పాటు చేయడం ద్వారా రైతులకు అదనపు ఆదాయం చేకూరుతుందని తెలిపారు.

ఈ సందర్భంగా రిలయన్స్ ప్రతినిధులతో మంత్రి మాట్లాడుతూ.. సీబీజీ ప్లాంట్ల ఏర్పాటుకు కావాల్సి భూ అనుమతులకు సంబంధించి ఇప్పటికే రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ తో కూడా చర్చించినట్టు తెలిపారు. క్లీన్ ఎనర్జీ దిశగా ఆంధ్రప్రదేశ్ ను దేశంలోనే మొదటి స్థానంలో నిలపడానికి సంబంధించి రిలయన్స్ సంస్థకు పూర్తి సహాయ, సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. దేశంలో మరే రాష్ట్రంలో లేని విధంగా వ్యాపార అనుకూలమైన ఇండస్ట్రియల్ పాలసీని తీసుకొచ్చామని చెప్పారు.

ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా క్షేత్ర స్థాయిలో ప్లాంట్ల నిర్మాణం వెంటనే ప్రారంభించాలని, దానికి అవసరమైన భూ కేటాయింపులు, మౌలిక వసతులతో పాటు అవసరమైన అన్ని ఏర్పాట్లనూ చేసి రిలయన్స్ కు పూర్తి సహాయ, సహకారాలు అందిస్తామని మంత్రి స్పష్టం చేశారు.

సీబీజీ ప్రాజెక్టుల నిర్మాణంతో రాష్ట్రంలోని 2.5 లక్షల నిరుద్యోగ యువతకు ఉపాధి లభిస్తుందని మంత్రి గొట్టిపాటి తెలిపారు. సింగిల్ డెస్క్ పోర్టల్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ డిజిటల్ ప్లాట్ ఫాం ద్వారా అన్ని అనుమతులు వేగంగా మంజూరు చేయడం, స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ద్వారా ఆంధ్రప్రదేశ్‌ను పెట్టుబడులకు స్వర్గధామంగా నిలపడమే తమ లక్ష్యమని మంత్రి గొట్టిపాటి స్పష్టం చేశారు.

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దార్శనికత, రాష్ట్రంలోని అనుకూల పరిస్థితులతో రిలయన్స్ తో పాటు జాతీయ, అంతర్జాతీయ సంస్థలు పునరుత్పాదక విద్యుత్ రంగంలో పెట్టుబడులు పెట్టడానికి సిద్ధంగా ఉన్నాయని మంత్రి వివరించారు. పారిశ్రామిక అనుకూల పాల సీలతో జాతీయ, అంతర్జాతీయ సంస్థలు వివిధ ప్రాజెక్ట్‌లను ఆంధ్ర ప్రదేశ్‌లో ఏర్పాటు చేయడానికి వస్తున్నాయని వెల్లడించారు.

పునరుత్పాదక విద్యుత్ రంగంలో దేశంలోనే ఆంధ్రప్రదేశ్ ను మొదటి స్థానంలో నిలిపే లక్ష్యంతో ముందుకు వెళ్తున్నామని స్పష్టం చేశారు. రాష్ట్రంలో వ్యాపార అనుకూల సంస్కరణలను అమలు చేస్తున్న నేపథ్యంలో రిలయన్స్ సంస్థ ఏపీలో ఏర్పాటు చేసే సీబీజీ ప్లాంట్ల నిర్మాణ ప్రక్రియను సాధ్యమైనంత వేగవంతం చేయాలని ఆ సంస్థ ప్రతినిధులకు మంత్రి గొట్టిపాటి మరోసారి సూచించారు. కార్యక్రమంలో రిలయన్స్ ప్రతినిధులతో పాటు ఇంధన శాఖ అధికారులు పాల్గొన్నారు.

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || బుధవారం 26, ఫిబ్రవరి 2025 ||





ఉమ్మడి తూర్పు మరియు పశ్చిమ గోదావరి జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరంకి మొదటి ప్రాదాన్యత ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరుచూ నిడదవోలు నియోజకవర్గం పలు మండలాల్లో కాలేజీలు స్కూల్స్ ఉపాధ్యాయులను కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించడం జరిగింది. లిఉమ్మడి ఉభయగోదావరి జిల్లా అబ్జర్వర్ మాజి డిప్యూటీ స్పీకర్ టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు బూరగగడ్డ వేదవ్యాస్ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ బూరుగుపల్లి శేషారావు.

## ప్రజల కన్నీళ్ళు తుడుస్తాం తప్ప

# మాలో కక్షల్లేవు!

- పేదరికం లేని ఆంధ్రప్రదేశ్ మా లక్ష్యం
- అభివృద్ధి, సంక్షేమాలను ప్రజలకు అందిస్తాం!
- కలిసికట్టుగా రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకుందాం
- మూడేళ్లలో కోర్ క్యాపిటల్ నిర్మాణాలను పూర్తిచేస్తాం
- విద్యాసంవత్సరం ప్రారంభం లోగా టీచర్ పోస్టుల భర్తీ
- శాసన మండలిలో రాష్ట్ర విద్య, ఐటి శాఖల మంత్రి లోకేష్

**అమరావతి, మహానాడు:**

పేదరికం లేని ఆంధ్రరాష్ట్రం ఎన్డీయే ప్రభుత్వ లక్ష్యం, అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తాం... సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో ఉన్నాం, కక్షసాధింపు మా విధానం కాదు... రాష్ట్రం ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చిద్దాం, కలిసికట్టుగా అభివృద్ధి చేసుకుందామని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. శాసన మండలిలో గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై ప్రభుత్వం తరపున మంత్రి లోకేష్ మాట్లాడారు. కర్నూలు జిల్లాలో నేను పాదయాత్ర చేసేటపుడు ఆలూరు నియోజకవర్గంలో 200 వాహనాల్లో కార్మికులు వలసలు వెళ్తున్నారు. సాగునీటి ప్రాజెక్టులు లేక ఆ జిల్లా వెనుకబడింది. సాగునీటి ప్రాజెక్టులతోపాటు అన్నిప్రాంతాల సమగ్రాభి వృద్ధి మా లక్ష్యం. 62 ఏళ్ళు కష్టపడి ఉమ్మడి ఏపీని అభివృద్ధి చేసుకుంటే, ఒకే సంతకంతో విభజించారు.

2014లో జీరో నుంచి ప్రయాణం ప్రారంభించాం. ఒకే రాష్ట్రం, ఒకే రాజధాని, అభివృద్ధి వికేంద్రీకరణ చేస్తామని అప్పట్లో సీఎం చెప్పారు, అమరావతికి సంపూర్ణ మద్దతు అని అసెంబ్లీలో నాటి ప్రతిపక్షనేత చెప్పారు. ప్రధాని మోడీ వచ్చి అమరావతి రాజధానికి శంకుస్థాపన చేశారు. ఇచ్చిన మాట ప్రకారం అభివృద్ధి వికేంద్రీకరణలో భాగంగా ప్రతిజిల్లాకు ఒక యాక్షన్ ప్లాన్ ఇచ్చాం. అనంతపురం జిల్లా కియా, రెన్యువల్ ఎనర్జీ ప్రాజెక్టులు, కడప, చిత్తూరుకు ఎలక్ట్రానిక్స్ పరిశ్రమలు తెచ్చాం. ప్రకాశం జిల్లాకు పేపర్ మిల్లు తెస్తే తర్వాత వచ్చిన వారు తరిమేశారు. ఉభయగోదవరికి ఆక్వా పరిశ్రమలు, విశాఖకు ఎంఎంటిజడ్ తెచ్చారు.

అయిదేళ్లలో రెండు సార్లు డిఎస్సీ నిర్వహించి 18వేల టీచర్ పోస్టులు భర్తీ చేశాం. కియా, హెచ్ సిఎల్, కాండ్యుయంట్, జోహో వంటి ఎన్నో పరిశ్రమలు తెచ్చారు. గత ప్రభుత్వం అప్పటి పరిశ్రమల మంత్రి గౌతమ్ రెడ్డి టీడీపీ ప్రభుత్వ హయాంలో 44 వేల పరిశ్రమలు, ఆరు లక్షల మందికి ఉద్యోగాలు వచ్చాయని శాసనసభ సాక్షిగా చెప్పారు. 2014లో టీడీపీ ప్రభుత్వం వచ్చేముందుకు 200 పెన్షన్ ఉండేది. చాలీచాలని పెన్షన్ ను అప్పట్లోనే అయిదు రెట్లు పెంచి వెయ్యి చేశాం. ఆ తర్వాత రెండు వేలు చేశాం. అన్నక్యాంటీన్లు, నిరుద్యోగ భృతి ఇచ్చాం. పసుపు, కుంకుమ కింద మహిళలకు అండగా నిలచాం, ఆదరణలో బీసీలకు పనిముట్లు ఇచ్చాం. ఆక్వాను నెం.1గా నిలిపాం. పంచాయితీరాజ్ మంత్రిగా 25వేల కి.మీ. సీసీ రోడ్లు వేశాను. 35 లక్షల వీధిదీపాలు ఏర్పాటుచేశా. భోగాపురం ఎయిర్ పోర్టు పనుల ప్రారంభంతోపాటు, విజయవాడ ఎయిర్ పోర్టు విస్తరణ పనులు చేపట్టాం.

### ఒక్క ఛాన్స్ పేరుతో రాష్ట్రానికి తీరని నష్టం

2019లో ప్రజలు ఒక్క చాన్స్ మాయలో పడి వైసీపీకి అధికారం ఇవ్వడంతో రాష్ట్రం ఎంతో రాష్ట్రం నష్టపోయింది. గత అయిదేళ్లలో చెప్పుకోదగ్గ ఒక్క కంపెనీ కూడా రాష్ట్రానికి రాలేదు. ప్రైవేటు రంగంలో పెట్టుబడులు లేవు. అయిదేళ్లలో ఒక్క డిఎస్సీ ఇవ్వలేదు, మీరు మమ్మల్ని ప్రశ్నిస్తారా? జె-ట్యాక్స్ కోసం పిపిఎలు రద్దుచేశారు. అవి కొనసాగించి ఉంటే ఇప్పుడు కరెంటు చార్జీలు పెరిగేవికావు. పిపిఎల రద్దువల్ల ప్రధాన పెట్టుబడి దారులు పారిపోయారు. రాష్ట్రంలో అత్యధిక టాక్స్ చెల్లించే అమర్ రాజాను కక్షసాధింపుతో మూసివేసేయడానికి ప్రయత్నించారు. దీంతో లిథియం అయాన్ బ్యాటరీ యూనిట్ తెలంగాణా వెళ్లిపోయింది. తమిళనాడు, కర్నాటక, తెలంగాణాతో పోరాడి ఆ సంస్థను రాష్ట్రానికి తెచ్చాం. లులూకు టీడీపీ హయాంలో భూమి విశాఖలో భూమి కేటాయించాం, ఆ ప్రాజెక్టును కొనసాగించి ఉంటే 25వేలమందికి ఉపాధి లభించేది.


రాష్ట్రంలో సరైన కన్వెన్షన్ సెంటర్ లేదు. గత ప్రభుత్వం వచ్చాక క్యాన్సిల్ చేశారు. గత పాలకుల వేధింపులతో విసిగిపోయిన లులూ ప్రతినిధులు ఎపిలో తప్ప ఎక్కడైనా పెట్టుబడి పెడతామని చెప్పారు. విధ్వంసక విధానాల వల్ల అంతిమంగా రాష్ట్రం నష్టపోయింది. మేం కష్టపడి ఒక ఫార్చ్యూన్ 500 కంపెనీని తెచ్చాం. గత పాలకులు తీవ్రమైన ఆరోపణలు చేయడంతో అది రాష్ట్రం నుంచి వెళ్లిపోయింది. ఏకపక్ష నిర్ణయాలు, అవినీతి విధానాల వల్ల అనంతపురం నుంచి జాకీ వెళ్లిపోయింది. సంక్షేమం, అభివృద్ధి జోడెద్దుల బండి లాంటివి. అభివృద్ధి చేస్తే ట్యాక్సులు పెరుగతాయి. గత ప్రభుత్వం అప్పులతో సంక్షేమం చేయడంతో 10లక్షల కోట్ల అప్పుల్లో మునిగాం. ఆ అప్పులపై ప్రస్తుతం 5 వేల కోట్లు వడ్డీ కట్టాల్సిన పరిస్థితి నెలకొంది.

ఒకటోతేదీ జీతాలు ఇవ్వడానికి కష్టపడాల్సి వస్తోంది. పెన్షన్, గ్యాస్ వంటివి అమలుచేస్తూ సకాలంలో జీతాలు, క్యాపిటల్ ఎక్స్ పెండీచర్ చేయాల్సి ఉంది. మాటతప్పం అనిచెప్పి గత పాలకులు అమరావతిపై ప్లేటు ఫిరాయించారు. రాజధాని కోసం అమరావతి రైతులు 1631 రోజులు ఆందోళనలు కొనసాగించారు. కొందరు పోలీసు అధికారులు మహిళలను బూటు కాళ్లతో తన్నారు. ధర్నాలో మేం కూడా పాల్గొన్నాం, చాలా బాధేసింది. మాజీ సిఎం రావాలంటే అడ్డంకులు సృష్టించారు. అమరావతిని సర్వనాశనం చేశారు. ఫలితంగా రాష్ట్రానికి చెందిన నిరుద్యోగ యువత తీవ్రంగా నష్టపోయారు. గత పాలకుల నిర్వాకంతో ఈరోజు గుంతలు పూడ్చడానికి వేలకోట్లు ఖర్చుచేయాల్సి వస్తోంది.

### అడుగడుగునా తప్పుడు కేసులు

అయిదేళ్ల అరాచక పాలనలో రాష్ట్ర ప్రజలు తీవ్రంగా ఇబ్బంది పడ్డారు. ప్రతిపక్ష నాయకులపై ఇష్టారాజ్యంగా కేసులు పెట్టారు. గత ఎనిమిది నెలలుగా మేం ఒక్క తప్పుడు కేసుపెట్టలేదు. ఆనాడు ముఖ్యమంత్రి అసెంబ్లీకి రావాలంటే దారిపొడవునా పరదాలు కట్టేవారు. 80 శాతం పోలీసు బందోబస్తు తగ్గించాం. ఎవరైనా దర్జాగా శాసన సభకు వచ్చేలా చేశాం. నాపై 23 కేసులు పెట్టారు, ఎటెంప్ట్ మర్డర్, ఎస్సీ, ఎస్టీ కేసులు పెట్టారు. పులివెందులలో దళిత మహిళ హత్యచేస్తే చూడటానికి వెళ్లిన అనిత, ఎంఎస్ రాజులపై కేసులు బనాయించారు. చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా ఎస్సీలపైనే ఎస్సీ, ఎస్టీ కేసులు పెట్టారు.

మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబుపై తప్పుడు కేసులు పెట్టారు. మాజీ సీఎం ఇంటిచుట్టూ అయిదేళ్లపాటు 144 సెక్షన్ అమలుచేశారు. ఈరోజు చూడండి, మేం ఎంత సింపుల్ గా ఉంటున్నామో. ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ జరిగే ప్రాంతాల్లో తప్ప ఎక్కడా 144 సెక్షన్ లేదు. కొద్దిరోజుల క్రితం సీఎం శ్రీశైలం వెళితే పోలీసులు పాతవాసనలు వీడక కమ్యూనిస్టులను గృహనిర్బంధం చేశారు. ఆ సంఘటనను నేను తీవ్రంగా ఖండించాను. హెూంమంత్రితో మాట్లాడి వామపక్ష నేతలను స్వేచ్ఛగా



వదలాలని కోరాను. గత పాలకులు గన్ పాయింటుతో ఆస్తులు లాగేసుకున్నారు. కాకినాడ పోర్టు స్వాధీనం చేసుకున్న తీరే అందుకు ఉదాహరణ. మేం వచ్చాక కేసు పెడితే పరుగెత్తికొని వచ్చి తిరిగి ఇచ్చేశారు.

అయిదేళ్లపాటు గత ప్రభుత్వం మాఫియా మాదిరిగా నడిచింది. మా సభ్యుడు కౌన్సిల్‌లో మాట్లాడినందుకు ఆయన భూములను 22ఎలో పెట్టారు. గత అయిదేళ్లలో లక్షఎకరాల భూములను దొంగచాటుగా లాగేసుకున్నారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌తో భూములు కొట్టేయాలని చూశారు. టైటిల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ గా ప్రైవేటు వ్యక్తిని పెట్టి, కోర్టు పాత్రలేకుండా చేశారు. గతంలో ఒక జడ్జి ప్రభుత్వానికి వ్యతిరేకంగా తీర్పు ఇస్తే సోషల్ మీడియాలో అవమానించారు. దీనిపై ఇప్పటికీ సిబిఐ విచారణ జరుగుతోంది. నా తల్లిని, నన్ను, శాసన మండలి చైర్మన్ ను షరీఫ్ ను అవమానించారు. నా వద్ద ఆధారాలు కూడా ఉన్నాయి. టీడీపీ కార్యకర్తలు దేవాలయంలా భావించే మా పార్టీ కేంద్ర కార్యాలయంపై దాడిచేశారు. గన్నవరంలో టీడీపీ కార్యాలయంపై దాడిచేసి కార్లను తగులబెట్టారు. అయిదేళ్లపాటు అడ్డగోలుగా దోచుకున్న లిక్కర్ పై విచారణ జరుగుతోంది. కల్తీమద్యంతో పేదల ప్రాణాలతో చెలగాట మాడారు. లివర్ సిరోసిస్‌తో గత అయిదేళ్లలో ఎంతోమంది చని పోయారు. ప్రస్తుతం ఎంక్వయిరీ కొనసాగుతోంది. పూర్తిస్థాయి విచారణ జరిపి అన్ని వివరాలు బయటపెడతాం.

### ఎస్సీ, ఎస్టీ, బీసీలపై యథేచ్ఛగా దాడులు

గత అయిదేళ్ల వైసీపీ పాలనలో ఎస్సీ, ఎస్టీ, బలహీనవర్గాలపై విచ్చలవిడిగా దాడులు జరిగాయి. ఎమ్మెల్సీ అనంతబాబు దళితుడైన తన కారుడ్రైవర్ ను చంపేసి డోర్ డెలివరీ చేశారు. మాస్క్ అడిగినందకు డాక్టర్ సుధాకర్ ను వేధించి, పిచ్చివాడ్ని చేశారు. అమర్ నాథ్ గౌడ్ అనే బాలుడి నోట్లో కాగితాలు కుక్కి పెట్రోలు పోసి తగులబెట్టారు. ఇసుక గురించి మాట్లాడినందుకు వరప్రసాద్ అనే దళిత యువకుడికి గుండుకొట్టారు. కల్తీ మద్యంపై ప్రశ్నించినందుకు పుంగనూరులో ఓంప్రతాప్ అనే దళిత యువకుడ్ని హత్యచేశారు. ఇక బాబాయిని ఎలా చంపారో రాష్ట్ర ప్రజలందరికీ తెలుసు. నంద్యాలలో దొంగముద్ర వేయడంతో అబ్దుల్ సలాం కుటుంబం మూకుమ్మడిగా ఆత్మహత్య చేసుకుంది. ఇవన్నీ చూసి పారిశ్రామికవేత్తలు ఏపీలో అడుగుపెట్టాలంటే భయపడే పరిస్థితికి తెచ్చారు.

ఎన్ఆర్ఐలు రాష్ట్రానికి రావాలంటే వణికిపోయారు. రఘురామకృష్ణం రాజుపై దాడి ఘటనను రాష్ట్ర ప్రజలందరం కళ్లారా చూశాం. విధ్వంసక పాలనతో రాష్ట్రంలోని లక్షలాది యువత ఉద్యోగాల్లేక పొరుగు రాష్ట్రాలకు వలసలు వెళ్లారు. ఆ పరిస్థితుల్లో ప్రజలకు మేమున్నామని చంద్రబాబు, పవనన్న, నరేంద్రమోడీ భరోసా ఇవ్వడంతో 94 శాతం ఓట్లు, 164 సీట్లతో ప్రజాప్రభుత్వం ఏర్పాటైంది. మాపై బాధ్యత పెరిగింది. అనునిత్యం ప్రజల్లోకి వెళ్లి సమస్యలు తెలుసుకుంటున్నాం, ఎవరిపైనా దొంగకేసులు పెట్టడంలేదు. ఏపీ బ్రాండ్ పునరుద్ధరణకు అహర్నిశలు కష్టపడుతున్నాం. 2019లో జీరోతో పాలన ప్రారంభిస్తే, 2024లో మైనస్ నుంచి రాష్ట్ర పునర్నిర్మాణం ప్రారంభించాం. తాము పెట్టుబడుల కోసం పారిశ్రామిక వేత్తల వద్దకు వెళుతుంటే మళ్లీ జగన్ రారని గ్యారంటీ అడుగుతున్నారు.

### సూపర్ - 6 హామీలను అమలుచేసి తీరుతాం

సూపర్ -6 హామీలపై నేను స్పష్టంగా చెబుతున్నా. ఇచ్చిన మాట ప్రకారం అయిదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు సాధిస్తాం, ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లో కల్పిస్తామని చెప్పాం. గత ఎనిమిది నెలల్లో 6.5లక్షల కోట్లు పెట్టుబడులు రప్పించాం. వీటిద్వారా 4.5లక్షలకు ఉద్యోగావకాశాలు లభిస్తాయి. ఇది తొలి అడుగు మాత్రమే. ఎన్ టిసిపిసి, బిపిసిఎల్, ఆర్సె లర్ మిట్టల్, టాటా రెన్యువబుల్ పవర్, నక్కపల్లి బల్క్ డ్రగ్, రైల్వే జోన్, రిలయన్స్ సిబిజి ప్లాంట్ వంటివి ముందుకొచ్చాయి. టిసిఎస్ రెండు నెలల్లో విశాఖ మిలినీయం టవర్స్‌లో కార్యకలాపాలు ప్రారంభిస్తుంది.

మెగా డిఎస్సీలో భాగంగా 16347 టీచర్ పోస్టుల భర్తీ ప్రక్రియ ప్రారంభించాం. నిరుద్యోగ టీచర్లకు టెట్ నిర్వహించాం. కొన్ని సాంకేతిక సమస్యల కారణంగా డిఎస్సీ నిర్వహణ జాప్యమైంది. ఎమ్మెల్సీ ఎలక్షన్ కోడ్ అయిన వెంటనే డిఎస్సీ నిర్వహిస్తాం. ఏప్రిల్, మేల్లో ఎంపిక ప్రక్రియ పూర్తిచేసి ఈ విద్యాసంవత్సరంలోనే కొత్త ఉపాధ్యాయులు స్కూళ్లకు వచ్చేలా చేస్తాం. ఈజ్ ఆఫ్ డూయింగ్ నుంచి స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లోకి అడుగుపెట్టాం. బ్రాండ్ ఎపి పునరుద్దరణ కోసం ముఖ్య మంత్రి నేతృత్వంలో మేం దావోస్ వెళ్లాం. అక్కడ పారిశ్రామికవేత్తలు మాజీ సిఎం జగన్ మళ్లీ రారని గ్యారంటీ ఇస్తే వస్తామని చెప్పారు.

పెన్షన్ గురించి ప్రతిపక్ష సభ్యులు మాట్లాడుతున్నారు, గత ప్రభుత్వం వెయ్యి పెన్షన్ పెంచడానికి అయిదేళ్లు తీసుకుంటే, మేం ఒకేసారి వెయ్యి పెంచాం. వికలాంగుల పెన్షన్ 6వేలు చేశాం. పెన్షన్ల కోసమే 50వేల కోట్లు ఖర్చు చేస్తున్నాం, అదీ మా చిత్త శుద్ధి. ప్రతి ఏటా 3గ్యాస్ సిలండర్ల పథకాన్ని ప్రారంభించాం, తొలివిడతలో కోటి కుటుంబాలు ఉచిత సిలండర్లు ఇచ్చాం. అర్హులైన వారందరికీ ఉచిత గ్యాస్ అమలుచేసేందుకు కట్టుబడి ఉన్నాం.

### తల్లికి వందనం అమలు చేస్తాం

ఇచ్చిన మాట ప్రకారం ఏప్రిల్, మే నెలల్లో తల్లికి వందనం అమలు చేస్తాం. ఇందులో ఎటువంటి అపోహలకు తావులేదు. గత ప్రభుత్వం 2019 మేలో అధికారంలోకి వచ్చినా ఒకట్రెండు మినహా అన్ని కార్యక్ర మాలను తర్వాత సంవత్సరం ఏప్రిల్ లోనే చేసింది. హామీల విషయంలో మేం వెనకడుగు వేయం, ఇచ్చిన ప్రతి హామీ అమలు చేసి తీరుతాం. మేం అధికారంలోకి వచ్చాక గత ప్రభుత్వం తీసుకున్న ప్రజావ్యతిరేక నిర్ణయాలు రద్దు చేశాం. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్, చెత్తపన్ను రద్దు చేశాం. జిఓ 117కి ప్రత్యామ్నాయం తెస్తున్నాం. అయిదున్నరగంటలపాటు టీచర్స్ యూనియన్లతో చర్చించాం. 99శాతం సమస్య పరిష్కరించాం. గత పాలకుల మాదిరిగా మేం ఏకపక్ష నిర్ణయాలు తీసుకోవడం లేదు. ఉపాధ్యాయులతో చర్చించాకే ఏ నిర్ణయమైనా తీసుకుంటున్నాం.

గత ప్రభుత్వం పిజి ఫీ రీఎంబర్స్ మెంట్ రద్దుచేసింది. అంతకుముందు మేం అమలుచేసిన ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకాన్ని నిలిపివేశారు. మళ్లీ మేం ఇటీవల ప్రారంభించాం. అత్యంత సున్నితమైన విద్యారంగంలో అనాలోచితమైన నిర్ణయాలు తీసుకున్నారు. ఎలాంటి వివరాలు లేకుండా ఐబికి 15కోట్లు ఇచ్చేశారు. ఇందుకు సంబంధించి షార్ట్ డిస్కషన్ పెడితే త్వరలో వివరాలు ఇస్తా. సిబిఎస్ఇ ఎగ్జామ్స్ కఠినంగా ఉంటాయి. అమలు చేయాలంటే మూడేళ్లు పడుతుంది.

ఉపాధ్యాయులకు బేసిక్ ట్రైనింగ్ లేకుండా ఒకేసారి అమలు చేయడంతో 90 శాతం మంది విద్యార్థులు ఫెయిలయ్యారు. దీనిని ఏక పక్షంగా కొనసాగిస్తే ఆడపిల్లలను బడి మాన్పిస్తారు. విద్యాశాఖలో ఆచితూచి నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంది. ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీషు మీడియం తెచ్చింది నాడు టిడిపినే. గత పాలకుల నిర్ణయాల వల్ల ఉపాధ్యాయులు ఇబ్బంది పడుతున్నారు. గత అయిదేళ్లలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య 45లక్షల నుంచి 33.4లక్షల మందికి తగ్గిపోయింది. ప్రభుత్వ విద్యకు 12లక్షల మంది విద్యార్థులు దూరమ య్యారు. దీనికి ఎవరు బాధ్యత వహిస్తారు? రాజకీయ నేతల ప్రమేయం లేకుండా టీచర్ ట్రాన్స్ ఫర్ యాక్ట్ తెస్తున్నాం.

### పారదర్శకంగా విద్యావ్యవస్థలో సంస్కరణలు

రాష్ట్రంలో ప్రజాప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పారదర్శకంగా విద్యావ్యవస్థలో సంస్కరణలు అమలుచేస్తున్నాం. 15ఏళ్ల తర్వాత ఇంటర్మీడియట్ విద్యలో సంస్కరణలు చేపట్టాం. కొన్ని నిర్ణయాలను ప్రజలు వద్దంటే వెనక్కి తీసుకున్నాం. డొక్కా సీతమ్మ పేరుతో మధ్యాహ్న భోజనం అమలుచేస్తున్నాం. సోషల్ వెల్ఫేర్, బిసి వెల్ఫేర్ హాస్టళ్లతో పాటు సన్నబియ్యంతో మధ్యాహ్న భోజన పథకం అమలుకు చర్యలు తీసుకుంటున్నాం. విద్యాశాఖను రాజకీయాలకు అతీతంగా తీర్చిదిద్దాలని నిర్ణయించాం. ఎక్కడా రాజకీయనేతలు ఫోటోలు ఉండకూడదని నిర్ణయం తీసుకున్నాం. నా ఫోటో, ముఖ్యమంత్రి ఫోటో కూడా ఉండకూడదని స్పష్టంగా ఆదేశాలిచ్చాం. గతంలో పిల్లలకు ఇచ్చే టెక్స్ట్ బుక్ లో కూడా ఫోటోలు ఉండేవి, అవన్నీ తీసేసాం. గతంలో మాదిరిగా కోడిగుడ్డు, బెల్ట్ లపై మా పేర్లు లేవు. తప్పుడు ప్రచారానికి దిగుతున్న బ్లూమీడియాపై కఠిన చర్యలు తీసుకోవాల్సి ఉంది.

ఇప్పటికే శాసనసభలో ప్రివిలేజ్ మోషన్ మూవ్ చేశాం. తప్పుడు ప్రచారాలపై సీరియస్ యాక్షన్ తీసుకోవాల్సి ఉంది. రాష్ట్రంలో ఒక్క స్కూలు కూడా మూయకూడదని నిర్ణయం తీసుకున్నాం. ప్రతిపంచా యితీలో మోడల్ ప్రైమరీ స్కూలు ఉండాలని నిర్ణయించాం. త్వరలో లీడ్ స్కూల్స్ రాబోతున్నాయి. మొదటిది మంగళగిరిలో స్టార్ట్ చేస్తాం, తర్వాత రాష్ట్రం మొత్తం అమలుచేస్తాం. ఒక క్లాస్ కు ఒక టీచర్ తప్పనిసరిగా ఉండాలన్నది మా విధానం. ఎపిలోని ప్రభుత్వ పాఠశాలలను రాబోయే అయిదేళ్లలో వరల్డ్ క్లాస్ స్కూళ్లుగా తయారుచేస్తాం. అద్భుతమైన టీచర్లు ఉన్నారు, సర్కారు విద్యను మెరుగుపర్చేందుకు ఉపాధ్యాయులు కమిట్ మెంట్ తో ఉన్నారు . గత ప్రభుత్వం టీచర్లను వేధించింది. ఇప్పుడు మాకు యూనియన్లు సహకరిస్తున్నాయి, ప్రభుత్వ విద్యావ్యవస్థకు పూర్వవైభవం తెస్తాం.

### యూనివర్సిటీలను రాజకీయవేదికగా మార్చారు

గత పాలకులు యూనివర్సిటీలను రాజకీయ పునరావాస కేంద్రాలుగా మార్చారు. ఆంధ్రావర్సిటీ మాజీ వీసీ ప్రసాదరెడ్డి, ఎఎన్ యు విసి రాజశేఖర్ వైకాపా కార్యకర్తల్లా పనిచేశారు. విక్రమ సింహపురి వర్సిటీ విసి సుందరవల్లి రాజారెడ్డి బంధువు. శ్రీ వెంకటేశ్వర వర్సిటీలో పెద్దిరెడ్డి బంధువు శ్రీకాంత్ రెడ్డిని విసిగా నియమించారు. ఈరోజు గర్వంగా చెబుతున్నా. యూనివర్సిటీ విసి పదవులకు దేశవ్యాప్తంగా 500 మంది దరఖాస్తు చేశారు. ఆంధ్రా యూనివర్సిటీకి విసిగా నియమితులైన రాజశేఖర్ ఐఐటి ఖరగ్ పూర్ నుంచి వచ్చారు. జెఎన్ టియు కాకినాడ విసిగా ఎన్ఐటి వరంగల్ లో పనిచేసిన ప్రసాద్ విసిగా వచ్చారు. యోగా వేమన యూనివర్సిటీకి హైదరాబాద్ వర్సిటీనుంచి ప్రకాష్ బాబు వచ్చారు.

సింహపురి యూనివర్సిటీకి డిల్లీ టెక్నాలజికల్ యూనివర్సిటీ నుంచి శ్రీనివాసరావు విసిగా వచ్చారు. రాయలసీమ వర్సిటీకి సీనియర్ కెమికల్ ఇంజనీర్ బసవరాజ్ ని విసిగా నియమించాం. చరిత్రలో తొలిసారిగా నన్నయ వర్సిటీకి ఎస్టీ సామాజిక వర్గానికి చెందిన ప్రసన్నశ్రీని విసిగా నియమించాం. ఆమెను కేవలం సామాజికవర్గ పరంగా మేం నియమించలేదు. ఆమె ప్రెసిడెంట్ అవార్డు గ్రహీత. సర్దార్ పటేల్ వర్సిటీలో పిహెచ్ డి చేశారు. 38 ఏళ్లు సేవలు అందించిన ఆమెను విసిగా తీసుకున్నాం. జల్లెడబట్టి ప్రతిభకలవారిని ఎంపికచేశాం. ఇందులో ఎవరూ మా బంధువులు లేరు.

ప్రభుత్వ వర్సిటీలకు పూర్వవైభవం తేవాలని, ప్రస్తుతం తొమ్మిదో స్థానంలో ఉన్న ఎన్ఐఆర్ఎఫ్ 9 ర్యాంకును 3వ స్థానానికి తేవాలని, క్యూఎస్ గ్లోబల్ ర్యాంకులో టాప్ 100లో స్థానం సంపాదించాలని ముఖ్యమంత్రి చెప్పారు. ఆ దిశగా మేం ప్రణాళికాబద్ధంగా కృషిచేస్తున్నాం. ఫీజు రీ యింబర్స్ మెంట్, స్కూల్ కిట్స్ తదితరాలకు సంబంధించి గత పాలకు రూ.4,300 కోట్ల బకాయిలు పెట్టి వెళ్లారు. ఆ బకాయిలు ఇవ్వమని మేం చెప్పడం లేదు. తొలివిడత ఫీజు రీ యింబర్స్ మెంట్ ఇటీవల విడుదల చేశాం. త్వరలో పీజీ ఫీజు రీ యింబర్స్ మెంట్ అమలుచేస్తాం. విదేశీ విద్య కార్యక్రమాన్ని అమలుచేస్తానని యువగళంలో హామీ ఇచ్చా. ఆ హామీకి నేను కట్టుబడి ఉన్నా. ప్రభుత్వ స్కూళ్లలో పిల్లలు బాగా చదవాలి, జిఆర్ రేషియో పెరగాలి, వారికి మంచి ఉద్యోగాలు రావాలన్నదే తమ లక్ష్యం. వారికి రాష్ట్రంలోనే ఉద్యోగావకాశాలు కల్పించే బాధ్యత మేం తీసుకుంటాం.

### విశాఖ స్టీల్ ప్లాంట్‌ను కాపాడుకున్నాం

ఒక సభ్యురాలు కేంద్రాన్ని కించపర్చేవిధంగా సభలో మాట్లాడారు, ఆమె మాట్లాడింది తప్పు. కేంద్ర సహకారం చాలా అవసరం. దారితప్పిన రాష్ట్రాన్ని గాడిలో పెట్టే లక్ష్యంతో చంద్రబాబు, పవన్ అన్ కండీషనల్ గా ఎన్ డిఎ ప్రభుత్వానికి మద్దతు ఇచ్చారు. విశాఖ స్టీల్ ప్లాంట్ గురించి ఈరోజు చర్చ జరగాలి. గతంలో వాజ్ పేయి ప్రధానిగా, చంద్రబాబు సిఎంగా ఉన్నపుడు స్టీల్ ప్లాంట్ ను కాపాడింది ఎన్ డిఎ ప్రభుత్వం. 1300 కోట్లు ఇచ్చి రక్షించారు. విశాఖ ఉక్కు, ఆంధ్రుల హక్కు నినాదంతో ఏర్పడింది. కేంద్రప్రభుత్వం 11 వేల కోట్లు, రాష్ట్రప్రభుత్వం 2,800 కోట్లు కలిసి సుమారుగా 14వేలకోట్లు ఇచ్చి రీ క్యాపిటలైజ్ చేసి కాపాడుకున్నాం.

అయిదేళ్లపాటు అధికారంలో ఉన్నవారు ఏనాడు పట్టించుకోలేదు. నా శాఖ కాకపోయినప్పటికీ నేను కుమారస్వామితో ఆరేడు సార్లు చర్చలు జరిపాను. అందరం కలిసి సాధించుకున్నాం. అది ఎన్ డిఎ ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి. గత ప్రభుత్వ హయాంలో వరద వచ్చి దయాఫ్రం వాల్ కొట్టుకుపోయింది. మేం వచ్చాక ఆర్ అండ్ ఆర్ కింద పోలవరం నిర్వాసితులకు వెయ్యికోట్లు రాబట్టాం. గతంలో మా ప్రభుత్వ హయాంలో 72 శాతం ప్రాజెక్టు పనులు పూర్తిచేస్తే, గత ప్రభుత్వం కేవలం 5శాతం పనులు మాత్రమే చేసింది. అమరావతిలో ఆగిపోయిన పనులు తిరిగి ప్రారంభించేందుకు కేంద్రం నిధులు ఇచ్చింది.

మూడేళ్లలో కోర్ క్యాపిటల్ ఏరియా నిర్మాణం పూర్తిచేస్తాం. కొత్త అసెంబ్లీ, కౌన్సిల్ కు వెళ్లాలని అందరికీ ఉంది. రైల్వే జోన్ కు కనీసం వారు భూమి కేటాయించలేదు. ప్రజాప్రభుత్వం వచ్చాక భూములు కేటాయించాం. రైల్వేజోన్ పనులు ప్రారంభించాం. పవనన్న నేతృత్వంలో ఎప్పుడూ లేనివిధంగా గ్రామసభలు జరిగాయి. రికార్డు సృష్టించాం. వైసిపి సర్పంచులకు నిధులు ఇచ్చింది పవనన్న. అది మా ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి.

జలజీవన్ మిషన్ కు మ్యాచింగ్ ఇవ్వకుండా ఆపేస్తే పవనన్న వెళ్లి కేంద్రంతో మాట్లాడి మళ్లీ దారిలో పెట్టే బాధ్యత తీసుకున్నారు. నేను ఇండియా, పాక్ మ్యాచ్ కి దుబాయ్ వెళ్లా. దానిని కూడా ఎగతాళి చేశారు. ఐసిసి చైర్మన్ ను కలిశా. అహమ్మదాబాద్ తరహా అమరావతిలో అతిపెద్ద స్టేడియం కడతాం. అమరావతిలో స్పోర్ట్స్ సిటీ వస్తుంది. గ్రామస్థాయి నుంచి క్రికెట్, ఇతర క్రీడలను ప్రోత్సహిస్తాం. గ్రూప్ -2 విషయంలో మేం పోరాడాం, సిఎం లేఖ రాసినా ఎపిపిఎస్సీ ఎగ్జామ్స్ నిర్వహించింది.

### వాట్సాప్ ద్వారా పౌరసేవలకు శ్రీకారం

పాదయాత్రలో ఇచ్చిన హామీ మేరకు వివిధ సర్టిఫికెట్ల కోసం ప్రజలు ఇబ్బంది పడకుండా 161 ప్రభుత్వ సేవలను వాట్సాప్ ద్వారా అందించేలా విప్లవాత్మక చర్యకు శ్రీకారం చుట్టాం. రాబోయే రోజుల్లో ఆఫీసుల చుట్టూ తిరిగే పనిలేకుండా 500 రకాల సేవలను ఫోన్ ద్వారా అందించేందుకు చర్యలు తీసుకుంటాం. అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందుపుచ్చుకొని నెక్స్ జన్ సంస్కరణలను అమల్లోకి తెస్తాం. మంగళగిరిలో ఎంపిటిసి ఎన్నికల్లో ఏకైక దూదేకుల మహిళ గెలిస్తే కాస్ట్ సర్టిఫికేట్ ఇవ్వకుండా వేధించారు. ఎంపిటిసిల్లో మెజారిటీ లేకపోయినా ఎంపిపి పదవి కైవసం చేసుకునేందుకు క్యాస్ట్ సర్టిఫికేట్ ఇవ్వకుండా ఇబ్బంది పెట్టారు. ఇకపై ఇటువంటి ఇబ్బందులు ఉండకూడదని నేను ఆనాడే నిర్ణయం తీసుకున్నా.

మున్ముందు ఒక యాప్ తో ప్రజల సమస్యలు నేరుగా పరిష్కరించేలా చర్యలు తీసుకుంటాం. ఇటీవల ఇంటర్ హాల్ టిక్కెట్లు వాట్సాప్ ద్వారా డెలివరీ చేశాం.

విజనరీకి, ప్రిజనరీకి మధ్య తేడా సభ్యులకు తెలియాలి. విజన్ 2020 అంటే ఆరోజుల్లో కొందరు ఎగతాళి చేశారు. ఇప్పుడు హైదరాబాద్ వెళ్లి చూడమనండి. శంషాబాద్ ఎయిర్ పోర్టు, మెట్రో రైలు, ఐఎస్ బి, హైటెక్ సిటీ, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ వంటివన్నీ విజన్ %-% 2020లో భాగంగా వచ్చినవే. నాయకుడికి విజన్ ఉంటేనే ఇలాంటివన్నీ సాధ్యం. ఎన్ని ఇబ్బందులు ఉన్నా మొదటి సంవత్సరంలో 12.5 గ్రోత్ రేట్ చూపించాం.

### డబుల్ ఇంజన్ సర్కారు వల్లే అభివృద్ధి!

విజన్ 2047 ఎందుకు సాధ్యం కాదు, 15 శాతం వృద్ధిరేటు సాధించి చూపిస్తాం. ప్రపంచంలో భారత్ ఒకటి లేదా రెండు స్థానాల్లో ఉండాలని ప్రధాని మోడీ వికసిత్ భారత్ లక్ష్యాన్ని నిర్ణయించారు. సింగపూర్ అనేది ఒకప్పుడు చిన్న మత్స్యకార గ్రామం, ఈరోజు ప్రపం చంలో నెం.1 అయింది. విజన్ - 2020 ఆలోచనే సింగపూర్ నుంచి వచ్చినదే. సిఎంగా పనిచేసిన వ్యక్తి విజన్ ను ఎగతాళి చేస్తున్నారు. విజన్ 2020 ఫలితాలు ఆయనకు కన్పించడం లేదా? చంద్రబాబు ఆనాడు వేసిన పునాదే నేటి అభివృద్ధికి కారణం. తర్వాత వచ్చిన ప్రభుత్వాలు హైదరాబాద్ అభివృద్ధి కోసం పనిచేశాయి.

అమరావతి విషయంలో గతపాలకుల చర్యలవల్ల రాష్ట్రం తీవ్రంగా నష్టపోయింది. కర్నూలులో హైకోర్టు బెంచి కోసం మేం పనిచేస్తున్నాం. యువగళంలో ఇచ్చిన హామీ మేరకు కర్నూలుకు హైకోర్టు బెంచి తెచ్చి తీరుతాం, అది మా కమిట్మెంట్. అది మాకున్న చిత్తశుద్ధి. నేను గర్వంగా చెబుతున్నా. ఎపిలో డబుల్ ఇంజన్ సర్కారు నడుస్తోంది. కేంద్రంలో మోడీ, ఇక్కడ చంద్రబాబు గారి నేతృత్వంలో రాష్ట్రం అభివృద్ధి దిశగా పయనిస్తోంది. ఎన్ టిసిపి గ్రీన్, 90వేల కోట్ల బిపిసిఎల్ రిఫైనరీ డబుల్ ఇంజన్ సర్కారు వల్లే వచ్చాయి. ఎన్ డిఎలో భాగస్వాములు కావడం వల్లే పెద్దఎత్తున అభివృద్ధి చేసుకోగలుగుతున్నాం.

### ప్రతిపక్ష హెూదా ఎలా ఇవ్వమంటారు?

ప్రతిపక్ష హెూదా గురించి సభ్యులు చర్చకు తెచ్చారు. పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలో పార్లమెంటు గైడ్ లైన్స్ ను మనం అనుసరించాల్సి ఉంది. ఇందులో లోక్ సభ స్పీకర్ డైరక్షన్స్ లో కండీషన్స్ ఫర్ రికగ్నిషన్ పేజి నెం.62లో 121సి పాయింట్లో టోటల్ నెంబర్ ఆఫ్ హౌస్ లో పదో వంతు ఉంటేనే ప్రతిపక్షహెూదా ఇవ్వాలని స్పష్టంగా ఉంది. మాజీ ముఖ్యమంత్రికి పార్లమెంటు గురించి తెలియదేమో. 2009లో అసెంబ్లీకి సంబంధించి కూడా అటువంటి నిబంధనలే ఉన్నాయి. పేజి నెం.19లో 56వ అంశంలో అదేతరహా నిబంధనలు పొందపర్చబడి ఉన్నాయి. మాజీ ముఖ్యమంత్రి 2019 జూన్ 13న అసెంబ్లీలో చంద్రబాబు కి 23 మంది శాసన సభ్యులు ఉన్నారు, అయిదుగురిని లాగేస్తే 17లేదా 18మంది ఉంటారు, అప్పుడు ఆయనకు ప్రతిపక్ష నాయకుడి హెూదా ఉండదని మాజీ సిఎం సభ సాక్షిగా చెప్పారు. ఈరోజు ఏవిధంగా మీరు ప్రతిపక్ష హెూదా అడుగుతారు? ప్రభుత్వ విధానాలతో విభేదించి గతంలో పలు సందర్భాల్లో మేం కూడా నిరసన తెలిపాం. గవర్నర్ పై మేం కాగితాలు విసరలేదు. ఏపీ చరిత్రలో ఇలా చేయడం చరిత్రలో రెండోసారి. గతంలో ఏపీ విభజన సమయంలో అలా జరిగింది. గవర్నర్ ను గౌరవంగా మనం పిలుచుకున్నాం, మన విజ్ఞప్తి మేరకు ఆయన ప్రసంగించారు. సమస్యలపై డిబేట్ చేయండి. ఈరోజు వారు సభలో లేరు, పారిపోవడం కరెక్టుకాదు. విసిల విషయంలో వారు కోరిన విధంగా ఫైళ్లు తెప్పించి పరిశీలిస్తా, ఆరోపణలు నిజమైతే విచారణ చేపడతాం. స్వప్రయోజనం కోసం తప్ప ప్రజాసమస్యలపై వారికి చిత్తశుద్ధి లేదు. చిన్న తప్పులు జరిగితే సరిదిద్దుకోవడానికి మేం సిద్ధంగా ఉన్నాం. అసెంబ్లీ, కౌన్సిల్‌లో సమస్యలపై చర్చ జరగాలి. గవర్నర్ ప్రసంగంలో సూపర్ - 6 అంశాన్ని ప్రస్తావించారు. పేజి నెం.2లో ప్రజాసంక్షేమం కోసం సూపర్ - 6 అమలుచేస్తామని స్పష్టంగా చెప్పారు. పాదయాత్రలో విద్యాపరంగా ఇచ్చిన హామీల అమలుకు కట్టుబడి ఉన్నాం. రాబోయే రోజుల్లో స్వర్ణాంధ్ర సాధనకు ప్రణాళికా బద్ధంగా ముందుకు సాగుతామని మంత్రి లోకేష్ స్పష్టంచేశారు.

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ ‖ బుధవారం 26, ఫిబ్రవరి 2025









మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా కోటప్పకొండ తిరునాళ్ళ (జాతర)కు ముస్తాబయిన నరసరావుపేట రూరల్ కమ్మవారి పాలెం ప్రభ


# కాకులు వాలని కోటప్పకొండ

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎన్నో ఆశ్చర్యకరమైన ప్రదేశాలు ఉన్నాయి. వాటిలో ప్రముఖంగా చెప్పుకోదగ్గ ప్రదేశాల్లో కోటప్పకొండ ఒకటి. శివుడు దక్షిణామూర్తిగా కొలువైన ఈ కొండపై కాకులు వాలకపోవడం విశేషం.

కాకులు దూరని కారడవి అనే పదం మీరు వినే ఉంటారు. కానీ కాకులు వాలని కొండ గురించి ఎప్పుడూ విని ఉండరు. అవును.. ఈ కొండపై కాకులు వాలవు. సాధారణంగా కొండ ప్రాంతాలపై ప్రతి చెట్టుపై కాకులు కనిపిస్తాయి. కానీ పల్నాడు జిల్లా నరసరావుపేటకు సమీపంలో ఉన్న కోటప్పకొండపై మాత్రం కాకులు వాలవు. కొండ ఎక్కుతున్నప్పుడు దారిలో అనేక కాకులు కనిపించినా కొండపై మాత్రం ఒక్క కాకి కూడా మనకు కనిపించదు. ఇప్పటి వరకూ ఈ కొండపై కాకులు వాలిన దాఖలాలు లేవు.

దక్షయజ్ఞాన్ని భగ్నం చేసిన తరువాత మహాశివుడు చిన్న బాలుడిగా మారి కైలాసంలో దక్షిణామూర్తిగా తపస్సు చేస్తాడు. ఆ సమయంలో బ్రహ్మదేవుడు దక్షిణామూర్తిని దర్శించి తనకు జ్ఞాన బోధ చేయమని కోరుతాడు. అందుకు పరమశివుడు బదులిస్తూ త్రికుటాచలంకు వస్తే జ్ఞానాన్ని ప్రసాదిస్తానని చెప్పడంతో బ్రహ్మ ఇతర దేవతలతో కలిసి వెళ్లి అక్కడ జ్ఞానం పొందుతాడు. ఆ ప్రదేశమే పాత కోటప్పకొండగా పిలవబడుతుంది.





కోటప్పకొండను ఎటువైపు నుంచి చూసినా మూడు శిఖరాలు కనిపిస్తాయి. ఈ మూడు శిఖరాలను బ్రహ్మ, విష్ణు, మహేశ్వరులుగా భావిస్తారు. అందుకే ఈ కొండను త్రికుటేశ్వరంగా, ఇక్కడ కొలువైన స్వామి వారిని త్రికుటాచలేశ్వరునిగా, త్రికోటేశ్వరుడిగా కొలుస్తారు. త్రికుటేశ్వర పర్వతాలకు సమీపంలో కొండకావూరులో సుందుడు అనే యాదవుడు తన భార్య కుందిరితో కలిసి జీవించేవాడు. ఓ రోజు సుందుడు పశువులను కాచుకుంటూ రుద్రకొండపై ఉన్న త్రికుటేశ్వరున్ని దర్శించి సేవిస్తాడు. ఆ తరువాత సుందుడు భార్యకు కుమార్తె జన్మిస్తుంది. ఆమెకు గొల్లభామ అని పేరు పెడతారు. ఆమె జన్మించిన తరువాత ఆ కుటుంబం సిరి సంపదలతో జీవిస్తుంది. అయితే గొల్లభామ మాత్రం చిన్నతనం నుంచి పరమశివుడి పట్ల అత్యంత భక్తిని కలిగి ఉండేది. ఆమె రోజూ రుద్రకొండపై ఉన్న పాత కోటేశ్వర ఆలయంలో ప్రార్ధనలు చేసేది. ఆమె భక్తిని పరీక్షించదలచిన శివుడు కన్య అయిన గొల్లభామకు గర్భాన్ని ప్రసాదిస్తాడు. ఆమె గర్భంతో ఉన్నా పరమేశ్వరున్ని కొలిచేందుకు పాత కోటప్పకొండకు రావడం మానేది కాదు. ఎప్పటిలానే ఓ రోజు ఆమె శివునికి నైవేద్యంగా ఒక చల్ల కుండలో పెరుగును తీసుకుని వస్తూ ఆయాసంతో కొండ మెట్లపై కూర్చుంటుంది. ఈలోగా ఓ కాకి ఆ కుండపై వాలి పెరుగును నేలపాలు చేస్తుంది.

తీవ్ర విచారంలో ఉన్న గొల్లభామ వద్దకు ఓ వృద్ధ బ్రాహ్మణుడి రూపంలో పరమేశ్వరుడు వచ్చి ఆమె విచారానికి కారణమైన కాకులు ఇకపై ఈ కొండపై వాలవని వరమిస్తాడు. అప్పటి నుంచి కోటప్ప కొండపై కాకులు వాలడం లేదని పురాణ కధనం. ఇప్పటికీ ప్రజలు అక్కడ కాకులు వాలకపోవడాన్ని గమనించవచ్చు.

గర్భంతో కొండ ఎక్కుతూ దిగుతూ ఆయాసపడే గొల్లభామ ఓ రోజు పరమేశ్వరున్ని ఓ కోరిక కోరుతుంది. తానుకొండ ఎక్కలేకపోతున్నాని, నీవే కిందికి రావాలని కోరడంతో పరమ శివుడు సరే అంటాడు. కానీ నీవు వెళ్లే దారిలో వెనక్కి తిరిగి చూడకూడదని షరతు విధిస్తాడు. కొంత దూరం వెళ్లిన తరువాత భీకరమైన శబ్దాలు వినిపించడంతో గొల్లభామ వెనక్కి తిరిగి చూడడంతో శివుడు అక్కడే జంగందేవరకొండపై ఉన్న గుహలో శివలింగంగా మారిపోతాడు.ఆ ఆలయమే నేటి కొత్త కోటేశ్వర ఆలయంగా ప్రసిద్ధి చెందింది. పరమేశ్వరుని లీలా మహత్యం తెలుసుకున్న గొల్లభామ కూడా దేవునిలో ఐక్యమవుతుంది. గొల్లభామ ఆలయం కొండ కింది భాగంలో చూడవచ్చు.

## స్థలం పురాణం

పురాణ కథనాలను అనుసరించి దక్షాయజ్ఞం భగ్నం చేసిన తరువాత పరమశివుడు తనకు తాను చిన్న బాలుడిగా రూపాంతరం చెంది దక్షిణామూర్తిగా కైలాసంలో కఠిన తపస్సు ఆచరించిన సమయంలో బ్రహ్మదేవుడు దేవతలతో దక్షిణామూర్తిని సందర్శించి, ప్రార్ధించి తమకు జ్ఞానభోధ చెయ్యమని కోరాడు.పరమశివుడు బ్రహ్మాదులను త్రికూటాచలానికి వస్తే జ్ఞానం ఇస్తానని చెప్పగా, బ్రహ్మదేవుడు త్రికూటాచలానికి వచ్చి పరమశివుని నుండి జ్ఞానోపదేశం పొందాడు. ఈ చోటనున్న గుడికే పాత కోటప్పగుడి అను పేరు.లోపలి లింగం ఒక అడుగు ఎత్తు కలది.ఈ గుడి ఉన్న శిఖరాన్ని రుద్ర శిఖరంఅనబడుచుంది.విష్ణువు శివుడి కోసం తపస్సు చేశాడని నమ్ముతారు. ఇక్కడ పాపనాశేశ్వర ఆలయం, పాపనాశ తీర్ధ అనే పవిత్ర చెరువు ఉన్నాయి. రుద్ర శిఖరంనకు నైఋతి భాగంనున్న శిఖరంనకు బ్రహ్మశిఖరమని పేరు. రుద్రవిష్ణు శిఖరంలపై స్వయంభువులగు జ్యోతిర్లింగంలు వెలయుటయు, ఈ శిఖరంపై ఏమియు లేకపోవుటయుకని చింతిల్లి, బ్రహ్మ శివుని గూర్చి తపము చేసి శివుడిని లింగాన్ని ఆవిర్భవింపజేసెను. ఇదియే బ్రహ్మశిఖరం. త్రికోటేశ్వర స్వామి ఆలయం ఇక్కడ ఉంది.ఇచ్చట తూర్పున గల చిన్నపల్లె మునిమంద, ఎల్లమంద అనిపేరు గలవి. తొలుత బ్రహ్మాది దేవతలు, సకల మునిగణములు శివుని ఇచ్చట పరివేష్టించియుండిరట. కావుననే దీనికాపేరులు వచ్చినవని చెపుతారు.

## దేవాలయ చరిత్ర...

ఈ కొండను ఏ కోణం నుండి చూసినా (త్రికూటాలు) మూడు శిఖరాలు కనపడతాయి. కనుక త్రికూటాచలమని పేరు వచ్చింది. అందువలన ఇక్కడి స్వామి త్రికూటాచలేశ్వరుడు అయ్యాడు. ఈ మూడు శిఖరాలు ఇంద్ర, విష్ణు, శివ ఈ మూడు రూపాలను రుద్ర రూపాలుగా భావిస్తారు. చారిత్రక త్రికోటేశ్వర ఆలయం సా.శ. 1172 లో నాటికే ప్రసిద్ధి చెందినట్లు వెలనాటి చోళ రాజైన కుళొత్తుంగా చోళరాజు, సామంతుడు మురంగినాయుడు వేయించిన శాసనాల ద్వారా తెలుస్తోంది.ఈ ప్రదేశాన్ని పాలించిన పలువురి రాజులలో ఒకరైన శ్రీకృష్ణదేవరాయలు దేవాలయ నిర్వహణ నిమిత్తం పెద్ద ఎత్తున భూములను దానంగా ఇచ్చాడు. నరసరావుపేట, చిలకలూరిపేట, అమరావతి జమీందారులు, ఇతరులు దేవాలయాభివృద్ధికి అనేక విధాలుగా దానాలు చేసారు. కోటప్పకొండ ఎత్తు 1587 అడుగులు. త్రికోటేశ్వర స్వామి ఆలయం 600 అడుగుల ఎత్తులో ఉంది. ఈ ఆలయాన్ని భక్తులు కొండపైకి ఎక్కడానికి 703 మెట్లతో మెట్లమార్గాన్ని సా.శ.1761లో నరసరావుపేట జమీందారు శ్రీ రాజా మల్రాజు నరసింహరాయణి నిర్మించాడు. ఈ ఆలయానికి నరసరావుపేట సంస్థానాధీశులు రాజా మల్రాజు వంశీకులు శాశ్వత ధర్మకర్తలుగా ఉంటూ భక్తుల కోసం ఎన్నో సదుపాయాలు చేసారు. త్రికోటేశ్వరుని దేవస్థానంలో స్వామికి సమర్పించే అరిసె ప్రసాదం కూడా విశేషమైనది. తెలుగు రాష్ట్రాల్లో ఎక్కడా అరిసెను స్వామికి నివేదన చేసే సంప్రదాయం లేదు.










## కోటప్పకొండ విశేషాలు...

మహాశివరాత్రి, కార్తీక మాస సమయాల్లో కోటప్పకొండ క్షేత్రం భక్తులతో కిటకిటలాడుతుంది. శివుడు దక్షిణామూర్తిగా, బ్రహ్మచారిగా వెలిసిన ఈ శిఖరంలో అమ్మవారి దేవాలయాలు ఉండవు. కాబట్టి ఇక్కడ పెళ్లిళ్లు కూడా జరగవు. పరమ శివుడు దక్షిణామూర్తి స్వరూపంతో ఉన్న ఏకైక క్షేత్రం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఇదొక్కటే. ఇక్కడ మహాశివుణ్ణి పూజిస్తే జాతకంలో గురుబలం పెరుగుతుందని చెబుతారు. గురుబలం కారణంగా ఇతర గ్రహాల ప్రభావం ఆ మనిషిపై పడకుండా రక్షణ పొందుతాడని ప్రతీతి. అందుకే గురుగ్రహం అనుగ్రహం పొందాలంటే కోటప్పకొండ వెళ్లి త్రికుటేశ్వరున్ని సేవించాలని అంటారు. ఇక్కడ వాతావరణం ఎంతో ప్రశాంతంగా, ప్రకృతి అందాలు టూరిస్టులకు ఎంతో రమణీయంగా అనిపిస్తాయి



జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || బుధవారం 26, ఫిబ్రవరి 2025 ||






## మా నాన్నలా నేనూ...

**- మిమో చక్రవర్తి**

ప్రముఖ బాలీవుడ్ నటుడు, సీనియర్ హీరో మిథున్ చక్రవర్తి కుమారుడు మిమో చక్రవర్తి, ఎయిర్ టెల్ ఫేం సాషా చెత్రి ప్రధాన పాత్రల్లో నటించిన సినిమా 'నేనెక్కడున్నా'. కేబీఆర్ సమర్పణలో మారుతి శ్యాం ప్రసాద్ రెడ్డి నిర్మించారు. ఈ సినిమాతో మాధవ్ కోదాడ దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. ఫిబ్రవరి 28న విడుదల కానుంది. ఈ చిత్ర ప్రీ రిలీజ్ వేడుక హైదరాబాద్‌లో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి రిటైర్డ్ ఐపీఎస్, ఐఏఎస్ అధికారులు గంగాధర్, గోపీనాథ్ రెడ్డితో పాటు టాలీవుడ్ నుంచి పలువురు ప్రముఖులు అతిథులుగా హాజరయ్యారు. వీవీ వినాయక్, బ్రహ్మాజీ, ప్రేమ్ రక్షిత్ వీడియో బైట్స్ ద్వారా శుభాకాంక్షలు తెలిపారు. మాజీ సివిల్ సర్వెంట్ గోపీనాథ్ రెడ్డి ఐఏఎస్ మాట్లాడుతూ.. 'నేనెక్కడున్నా' చిత్ర ప్రీ రిలీజ్ వేడుకకు వచ్చినందుకు హ్యాపీగా ఉంది. దర్శకుడు మాధవ్ ఈ సినిమా కోసం చాలా కష్టపడ్డాడు. ఇది చిన్న సినిమా కదా, మన సపోర్ట్ ఇస్తే బాగుంటుందని వచ్చాను. ఇక్కడికి వచ్చిన తర్వాత తెలిసింది ఇది చిన్న సినిమా కాదని. ఇది చిన్న అనబడే పెద్ద సినిమా. అందుకుగానూ, దర్శకుడు మాధవ్‌ని, ఆయనకు సపోర్ట్ చేసిన ప్రతి ఒక్కరినీ అభినందిస్తున్నాను. నిర్మాత మారుతి శ్యాం ప్రసాద్ రెడ్డి ఎంతగా కష్టపడి ఉంటారో అని అనిపిస్తుంది. పత్రికా రంగంలో ఉన్న వ్యక్తికి ఎలాంటి సమస్యలు వస్తాయి? ఆ సమస్య లను వారు ఎదుర్కోవడం అవసరమా? అనే ప్రశ్నకు జవాబు ఈ సినిమా. ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధి పత్రికా రంగం. అలాంటి రంగంలోని వ్యక్తికి సమస్య వస్తే? అనే దానికి జవాబు చూపిస్తూ... మరోవైపు స్త్రీ శక్తికి మనం అవకాశం ఇస్తే, ఎలా ఆకాశం అంత ఎత్తు ఎదుగుతుందో? అనే విషయాన్ని కూడా మాధవ్ ఇందులో చూపించారని తెలిసింది. అందుకు మాధవ్‌ని అభినందనలు తెలుపుతున్నాను. ప్రతి ఒక్కరూ, ముఖ్యంగా హీరోయిన్ అద్భుతంగా నటించిందని ట్రైలర్ చూస్తే అర్థమైంది. ప్రపంచవ్యాప్తంగా విడుదలవుతున్న ఈ సినిమా అందరికీ లాభసాటిగా ఉండాలని కోరుకుంటున్నాను.



## 'శివా శివా శంకరా' అంటూ 'కన్నప్ప'

విష్ణు మంచు డ్రీమ్ ప్రాజెక్ట్ 'కన్నప్ప' నుంచి రీసెంట్‌గా వచ్చిన 'శివా శివా శంకరా' అనే పాట సోషల్ మీడియాలో చార్ట్ బస్టర్‌గా నిలిచింది. ఈ శివరాత్రికి అన్ని చోట్లా ఈ పాటే మార్మోగిపోయేలా ఉంది. ఇప్పటికే ఈ పాట సోషల్ మీడియాలో ఎన్నో రికార్డులు క్రియేట్ చేస్తోంది. ఇప్పటికే ఈ పాటను 80 మిలియన్ల (8 కోట్ల) మంది వీక్షించారు. ఇక ఇన్ స్టాగ్రాంలో రెండు లక్షలకు పైగా రీల్స్ చేశారు. అన్ని వర్గాల ప్రేక్షకుల్ని ఈ పాట ఆకట్టుకుంది. పిల్లల నుండి పెద్దల వరకు అందరూ ఈ ట్రెండ్‌లో చేరి రీల్స్‌తో తమ భక్తిని చాటుకుంటున్నారు. ఇక సోషల్ మీడియా మొత్తం శివ నామస్మరణే కనిపిస్తోంది. అంతటా శివా శివా శంకరా' అనే పాటే వినిపిస్తోంది.

మహా శివరాత్రి సందర్భంగా ఈ పాట మరింతగా ట్రెండ్ అవుతోంది. ఈ పాట అద్భుతమైన విజయం సాధించడం గురించి నటుడు-నిర్మాత విష్ణు మంచు మాట్లాడుతూ.. 'శివా శివా శంకరా' పాటకు వచ్చిన అద్భుతమైన స్పందన చూసి మేం చాలా సంతోషిస్తున్నాం. ప్రజలు దానిని స్వీకరించిన విధానం, రీల్స్ చేస్తూ తమ తమ భక్తిని ప్రదర్శిస్తుండటం ఆనందంగా ఉంది. ఇంతలా ఈ పాట ట్రెండ్ అవుతుందని మేం ఊహించలేదు. శివరాత్రి వస్తున్నందున ఈ పాట మరింత ఉన్నత స్థాయికి చేరుకుంటుందని అర్థం అవుతోంది' అని అన్నారు. శివభక్తుడైన కన్నప్ప పురాణ కథను అందరి ముందుకు తీసుకు రాబోతున్నారు.

## తెలుగు తెరకు పరిచయం అవుతున్న భైరవి

టాలీవుడ్ స్క్రీన్ కు ఓ కొత్త గ్లామర్ యాడ్ కాబోతుంది. అందం, అభినయం కలగలిసిన భైరవి తెలుగు ప్రేక్షకులకు పరిచయం అవుతోంది. 'సర్కార్ నౌకరి' ఫేమ్, ప్రముఖ సింగర్ సునీత తనయుడు ఆకాష్ హీరోగా తథాస్తు క్రియేషన్స్ బ్యానర్‌పై చేస్తున్న ప్రొడక్షన్ నెంబర్ 1 మూవీలో హీరోయిన్‌గా భైరవి నటించింది. ఇది ఆమెకు డెబ్యూ మూవీ అయినప్పటికీ తన ప్రతిభతో ఎంతో పరిణితితో నటించింది. సెంటిమెంట్, ఎమోషనల్ వంటి సీన్లలో భైరవి యాక్టింగ్ నెక్స్ట్‌లెవల్ లో ఉండబోతున్నట్టు చిత్ర యూనిట్ చెబుతోంది. సినిమా విడుదల తర్వాత భైరవిని తెలుగు ప్రేక్షకుల హృదయాల్లో నిలిచిపోవడం ఖాయమని చెబుతున్నారు. శివ దర్శకత్వంలో, తాటి బాలకృష్ణ నిర్మాణంలో సీనియర్ నటీనటులు రఘుబాబు, పృధ్వి, ప్రభావతి తదితరులు నటించారు. ఈ సందర్భంగా నిర్మాత తాటి బాలకృష్ణ మాట్లాడుతూ... ''ఈ మూవీ విలేజ్ బ్యాక్ గ్రౌండ్‌లో రూపొందిస్తున్నాం. రొమాంటిక్ లవ్ సస్పెన్స్ కామెడీ చిత్రం. సర్కార్ నౌకరి ఫేమ్ ఆకాష్ హీరోగా నటించే ఈ సినిమా కోసం హీరోయిన్ గా భైరవి తెలుగు తెరకు తొలి పరిచయం చేస్తున్నాం. అచ్చమైన పల్లెటూరి అమ్మాయి పాత్రలో భైరవి సరిగ్గా సరిపోతుంది. హీరోకి మరదలు పాత్ర చేస్తుంది. ఆమె పాత్ర సినిమాలో హైలైట్ గా ఉండబోతోంది.






## డిఫరెంట్ కాన్సెప్ట్‌తో 'రా రాజా'

శ్రీమతి పద్మ సమర్పణలో శ్రీ పద్మిణి సినిమాస్ బ్యానర్ మీద బి.శివ ప్రసాద్ తెరకెక్కించిన చిత్రం 'రా రాజా'. ఆర్టిస్టుల్ని చూపించకుండా కేవలం కథ, కథనాల మీదే నడిచే సినిమా ఇది. అసలు మొహాలు చూపించకుండా సినిమాను తీయడం అనేది మామూలు సాహసం కాదు. ఇలాంటి అద్భుతమైన ప్రయోగం చేసి మెప్పించేందుకు రెడీ అయింది 'రా రాజా' టీం. ఈ చిత్రానికి బూర్లే హరి ప్రసాద్ ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్‌గా, కిట్టు లైన్ ప్రొడ్యూసర్‌గా వ్యవహరిస్తున్నారు. ఈ చిత్రాన్ని మార్చి 7న భారీ ఎత్తున రిలీజ్ చేయబోతోన్నారు.

ఈ క్రమంలో రా రాజా చిత్రానికి సంబంధించిన పోస్టర్‌ను విడుదల చేసిన విలక్షణ నటుడు జేడీ చక్రవర్తి మాట్లాడుతూ..'రా రాజా చిత్రానికి సంబంధించిన టైటిల్, పోస్టర్ చూస్తుంటేనే ఎంతో ఇంట్రెస్టింగ్‌గా ఉంది. మాములూగా అమ్మాయి హగ్ చేసుకుని, ముద్దు పెడితే హ్యాపీగా ఉంటుంది. కానీ ఈ పోస్టర్‌లో అమ్మాయి అలా హగ్ చేసుకుంటున్నా కూడా భయమేస్తోంది. పోస్టర్‌లో ఉన్న కలరింగ్, ఫాంట్, ట్యాగ్ లైన్ ఇవన్నీ చూస్తుంటే ఇందులో చాలా చాలా ట్విస్టులు ఉన్నాయని అర్థం అవుతోంది. ఇదొక సూపర్ నేచురల్ థ్రిల్లర్ అని తెలుస్తోంది. అసలు హీరో హీరోయిన్ల మొహాల్ని కూడా చూపించడం లేదు. ఒక్క మొహాన్ని కూడా చూపించకుండా భయపెట్టడం మామూలు విషయం కాదు. ప్రపంచంలో ఏ హారర్ దర్శకుడు కూడా మొహం చూపించకుండా సినిమా తీయలేదు. ఇలాంటి ఓ డిఫరెంట్ కాన్సెప్ట్‌తో సినిమా చేయడం గ్రేట్. ఈ సినిమా పెద్ద హిట్ అవ్వాలి. దర్శక, నిర్మాతలకు ఆల్ ది బెస్ట్' అని అన్నారు.



## 'మ్యాడ్' గ్యాంగ్ రెడీ

### పొట్టచెక్కలు అయ్యేలా నవ్వించడానికి

బ్లాక్ బస్టర్ చిత్రం 'మ్యాడ్'కి సీక్వెల్ గా 'మ్యాడ్ స్క్వేర్'ను ప్రకటించినప్పటి నుండి, సినీ ప్రియులంతా ఈ సినిమా కోసం ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఇప్పటికే విడుదలైన 'లడ్డు గానీ పెళ్లి', 'స్వాతి రెడ్డి' పాటలు ఆకట్టుకోవడంతో సినిమాపై అంచనాలు రెట్టింపు అయ్యాయి. ఇప్పుడు ఆ అంచనాలను మరో స్థాయికి తీసుకెళ్లేలా 'మ్యాడ్ స్క్వేర్' నుంచి టీజర్ విడుదలైంది. అందరూ ఎంతగానో ఎదురుచూస్తున్న 'మ్యాడ్ స్క్వేర్' టీజర్ ఈరోజు విడుదలైంది. విడుదలైన నిమిషాల్లోనే ఈ టీజర్ సామాజిక మాధ్యమాల్లో వైరల్ గా మారింది. ఈ వేసవికి 'మ్యాడ్ స్క్వేర్', ప్రేక్షకులకు మరిచిపోలేని వినోదాన్ని పంచనుందని టీజర్ తో స్పష్టమైంది.

మ్యాడ్ సినిమాలో తనదైన ప్రత్యేక శైలి హాస్య సన్నివేశాలు, ఆకర్షణీయమైన కథనంతో ఎంతో పేరు తెచ్చుకున్న దర్శకుడు కళ్యాణ్ శంకర్, ఈ సీక్వెల్ తో మరోసారి నవ్వుల విందుని అందించబోతున్నారు. మొదటి భాగంలో తమ అల్లరితో నవ్వులు పూయించిన నార్నే నితిన్, సంగీత్ శోభన్, రామ్ నితిన్ మరియు విష్ణు ఓఐ (లడ్డు).. 'మ్యాడ్ స్క్వేర్'లో అంతకుమించిన అల్లరి చేయబోతున్నారు. టీజర్ లో వారి అల్లరి, పంచ్ డైలాగ్ లు కడుపుబ్బా నవ్విస్తున్నాయి.

## 'రాజాసాబ్' షూట్‌లో ఆయనను చూసి ఆశ్చర్యపోయా

**-మాళవిక మోహన్**

మాళవిక మోహనన్ ఈ కేరళకుట్టి గురించి అందరికీ తెలిసిందే. ప్రస్తుతం ఈ భామ 'ది రాజాసాబ్'లో ప్రభాస్‌తో కలిసి నటిస్తుంది. ప్రభాస్ గురించి చేసిన కొన్ని ఆసక్తికర్ వ్యాఖ్యలు ఇప్పుడు సోషల్ మీడియాలో హల్‌చల్ చేస్తున్నాయి. తాజాగా ఓ ఇంటర్వ్యూలో ఆమె ప్రభాస్‌పై ప్రశంసల జల్లు కురిపించారు. బాహుబలి నుంచి తాను ప్రభాస్‌కు పెద్ద అభిమానినని, అప్పటి నుంచి ఆయనతో కలిసి పని చేయాలని కలలు కన్నానని మాళవిక చెప్పారు. 'ది రాజాసాబ్' షూటింగ్‌లో ప్రభాస్‌ను చూసి తాను ఆశ్చర్యపోయానని పేర్కొన్నారు. అంత పెద్ద స్టార్ చాలా నార్మల్‌గా, సపోర్టివ్‌గా ఉండటం, సెట్‌లో ఉన్న అందరితో సరదాగా గడపడం, టీమ్ మొత్తానికి మంచి ఫుడ్ పంపించడం, దగ్గర ఉండి బిర్యానీ తినిపించడం వంటివి చూసి తాను ఆశ్చర్యపోయానని తెలిపారు. 'నిజంగా ప్రభాస్ చాలా స్వీట్' అంటూ మాళవిక మోహనన్ ప్రభాస్‌ను ప్రశంసించారు. ప్రభాస్ ఎక్కడున్నా ఎవరికన్నా నచ్చుతాడు అందుకే కదా రాజు ఎక్కడున్నా రాజే అని అంటారు అని సోషల్ మీడియాలో వరుస కామెంట్లు పడుతున్నాయి.




Published by **Bodepudi Venkata Subbarao Managing Director** on behalf of Mahanadu Media pvt ltd. **Editor: Marthi Subrahmanyam** Phone: 9705311144